అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 07-07-2024

సంపుటి : 10 సంచిక : 188

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు + (వెబ్‌లో సోపతి) వెల : 8.00



22 నుంచి పార్లమెంట్

23న బడ్జెట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ఈ వివరాలను వెల్లడించారు. అలాగే లోక్‌సభ సెక్రెటేరియట్ కూడా ప్రకటన విడుదల చేసింది. జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పేర్కొంది. 2024-25 సంవత్సరానికి గానూ పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల ...13లో

కాంగ్రెస్‌లోకి మరికొందరు ?

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
అభివృద్ధి పేర వినతిపత్రాలు



మంత్రి శ్రీధర్‌బాబుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో రాజకీయం మరింత రసకందాయంలో పడనుంది. మరికొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో ఎక్కువగా సీనియర్ ఎమ్మెల్యేలే ఉండటం గమనార్హం. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబును ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ వినతిపత్రాలు సమర్పించారు. ఈ మేరకు ప్రతిపాదనలు అందజేశారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)కు సైతం నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్త సర్కారులో గ్రేటర్ హైదరాబాద్‌కు నిధులు కేటాయించలేదని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తెచ్చారు. వీరంతా ...13లో

హస్తం గూటికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా ...13లో



కండువా కప్పుతున్న సీఎం

చర్చలే మార్గం...

విభజన సమస్యలే ఎజెండా

మూడు స్థాయిల్లో పరిష్కరించాలని నిర్ణయం
ప్రజాభవన్‌లో రెండు గంటలపాటు సీఎంల సుదీర్ఘ భేటీ



ప్రజాభవన్‌లో భేటీకి వస్తున్న సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ, ఏపీ విభజన వివాదాల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబుల కీలక భేటీ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సుహృద్భావ వాతావరణంలో జరిగింది. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో ఇరు రాష్ట్రప్రభుత్వాల వినతులు, విజ్ఞప్తులపై అధికారికంగా చర్చించారు. జూబ్లీహిల్స్ నుంచి ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రి వర్గ సహచరులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇరువురు ముఖ్యమంత్రులు ఆప్యాయంగా పలకరించుకుని ఒకరికొకరు అభివాదం చేసుకున్నారు. కాళోజి రాసిన 'నాగొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు రేవంత్ బహూకరించారు. ఏపీ ప్రభుత్వం తరుపున వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఉన్న జ్ఞాపికను సీఎం రేవత్, డిప్యూటీ సీఎం భట్టిలకు బాబు అందజేశారు. అనంతరం వారిరువురిని శాలువాతో సత్కరించారు.

రెండు గంటల పాటు సాగిన సమావేశం

తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ప్రజా భవన్ వేదికగా శనివారం ...5లో

చర్చించిన అంశాలివే..

- రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు
- విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు
- ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు
- పెండింగ్ విద్యుత్తు బిల్లులు
- విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మాణం. వాటి అప్పుల పంపకాలు
- ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు
- హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం
- లేబర్ సెస్ పంపకాలు
- ఉద్యోగుల విభజన అంశాలు



భేటీ వివరాలు వెల్లడిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

మూడు కమిటీలు

రాష్ట్ర విభజన సమస్యలపై సీఎంల నిర్ణయం
అధికారులతో త్రీమెన్ కమిటీ
తెగని పక్షంలో మంత్రులు కమిటీ
ఆ తర్వాతనే ముఖ్యమంత్రుల ఆమోదం
మూడు దశల్లో పరిష్కార మార్గాలు
సైబర్ క్రైమ్‌పై సమన్వయంతో పని చేయాలి
ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం : డిప్యూటీ సీఎం భట్టి, ఏపీ మంత్రి సత్యప్రసాద్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో చర్చించి, పరిష్కరించుకోవాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు నిర్ణయించారు. మూడు కమిటీలను ఏర్పాటు చేసినా దశలవారీగా పరిష్కారం చూపాలని నిర్ణయించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై పలు విభజన అంశాలపై చర్చించారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ మంత్రులు సత్యప్రసాద్, జనార్ధన్‌రెడ్డి, దుర్గేష్ తదితరులు ఉమ్మడిగా విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించిన ఎన్నో సమస్యలను పదేండ్లుగా గత ప్రభుత్వాలు పెండింగ్‌లో పెట్టాయనీ, వాటిపై ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించామని తెలిపారు. విభజన చట్టంలోని సమస్యలన్నింటికీ మొదటి సమావేశంలోనే పరిష్కారం దొరుకుతుందని తాము భావించలేదని వివరించారు. ఆ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించామన్నారు. రెండు రాష్ట్రాల ప్రతినిధులు చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. అందుకు మూడు ...5లో



రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-బోనకల్ (చింతకాని)

తన భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మం ...13లో

ప్రభుత్వ సలహాదారుగా కేకే

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాజ్యసభ మాజీ సభ్యులు కే కేశవరావును ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు క్యాబినెట్ ర్యాంక్ హోదాలో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా నియమించినట్టు శనివారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతగా ఉండి, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన కే కేశవరావు, ఇటీవల మళ్లీ కాంగ్రెస్‌పార్టీలో చేరిన విషయం తెలిసిందే. రాజ్యసభలో ఆయన బీఆర్ఎస్ పార్టీ తరపున రాజ్యసభ పక్షనేతగా పనిచేశారు. కాంగ్రెస్‌లో చేరగానే ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం ఆయన రాజీనామాను రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆమోదించిన విషయం తెలిసిందే.

జీహెచ్ఎంసీ కౌన్సిల్ రసాభాస

పోడియంను చుట్టుముట్టిన బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు

- మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్
- కేసీఆర్, అసదుద్దీన్ ఓవైసీ, రేవంత్ రెడ్డి ఫొటోలతో ప్లకార్డుల ప్రదర్శన
- అడ్డుకున్న ఎంఐఎం కార్పొరేటర్లు..తోపులాట
- మూడున్నర గంటల్లోపే ముగిసిన సమావేశం
- చర్చకు రాని ప్రజా సమస్యలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. ఆరు నెలల తరువాత జరిగిన ఈ సమావేశం నిరసనలు, తోపులాటల వరకు వెళ్లింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళనలు, నిరసన మధ్య దద్దరిల్లింది. దాంతో అత్యంత ముఖ్యమైన ప్రజాసమస్యలు చర్చకు రాకుండానే సమావేశాన్ని ముగించారు. ముందస్తు ఎజెండా ప్రకారం ఎవరికీవారు రాజకీయ ఆధిపత్యం కోసం ...2లో

నీట్ యూజీ 2024 కౌన్సెలింగ్ వాయిదా

సుప్రీంకోర్టు నిరాకరించినా ఎన్టీఏ నిర్ణయం
త్వరలో కొత్త తేదీలను ఖరారు చేయనున్న కేంద్ర విద్యాశాఖ

న్యూఢిల్లీ: నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినా ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్ణయం తీసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ ...13లో



హథ్రాస్ ఘటన వెనుక

రాజకీయ కోణం ?

- దీనిపై 90 స్టేట్‌మెంట్లు నమోదు
- భోలేబాబాపై తొలికేసు
- వారికి శిక్ష తప్పదు : భోలే బాబా
- ఘటనపై విచారం...సంతాపం

లక్నో : హథ్రాస్‌లోని సత్సంగ్ కార్యక్రమంలో తొక్కిసలాటలో 121 మంది మృతి చెందడం తీరని విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన వెనుక రాజకీయ పార్టీల హస్తం ఉందా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన దేవ్ ప్రకాష్ మధుకర్ ఈ ఘటన జరగబోయే కొద్దిరోజుల ...13లో



భోలేబాబాపై తొలికేసు

భోలేబాబాపై తొలికేసు నమోదైంది. పాట్నా కోర్టులో ఈ కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హథ్రాస్‌లో నిర్వహించిన సత్సంగ్ ...13లో

ఇరాన్ అధ్యక్షుడిగా

పెజెష్కియాన్ విజయం

ముందున్నది క్లిష్టమైన మార్గమంటూ వ్యాఖ్య

టెహరాన్ : ఇరాన్ అధ్యక్షుడిగా మధ్యేమార్గవాది, సంస్కరణాభిలాషి మసూద్ పెజెష్కియాన్ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజేతగా ప్రకటించిన అనంతరం ఆయన వ్యాఖ్యానిస్తూ మన ముందున్నది క్లిష్టతరమైన బాట అని, కానీ ప్రజల ఆదరాభిమానాలతో ఆ ప్రయాణం సాఫీగా, సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ ప్రయాణంలో మిమ్మల్ని ఒంటరిగా వదిలేసి వెళ్ళేది లేదని ఆయన ప్రజలకు హామీనిచ్చారు. 3కోట్లకు పైగా ఓట్లు పోలవగా, పెజెష్కియాన్‌కు కోటీ 64లక్షల ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి జలిలికి కోటీ 35లక్షల ఓట్లు లభించాయని అధికార



గణాంకాలు తెలిపాయి. 'మెజారిటీ ఓట్లు గెలుచుకుని పెజెష్కియాన్ ఇరాన్ తదుపరి అధ్యక్షుడయ్యారు.' అని హోం శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జలిలి కూడా తన ఓటమిని అంగీకరించారు. ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి ఎవరైనా వారిని గౌరవించాలని వ్యాఖ్యానించారు. కేవలం గౌరవించడమే కాదు, మన ...13లో

ఈ వృద్ధి ఉద్యోగాలకు సరిపోదు

ఉపాధిని పెంచడానికి సమగ్ర చర్యలు అవసరం

భారత ఆర్థిక వ్యవస్థ ఏడు శాతం వృద్ధి చెందినప్పటికీ.. ఆ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగడం లేదని స్పష్టమవుతోంది. వచ్చే దశాబ్దంలో ఆ స్థాయిలో దేశం వృద్ధి చెందాలన్నప్పటికీ.. శ్రామికశక్తికి తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి దేశం చాలా కష్టపడాల్సి వస్తుందని సిటీ గ్రూపు ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశానికి ఉపాధిని పెంచడానికి మరింత సమగ్ర చర్యలు అవసరమని సూచించింది.

ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలి
ఏడాదికి 1.2 కోట్ల కొత్త జాబ్‌లు సృష్టించాలి : సిటీ గ్రూపు రిపోర్టు

న్యూఢిల్లీ : శ్రామిక మార్కెట్‌లోకి కొత్తగా ప్రవేశించిన వారి సంఖ్యను స్వీకరించడానికి భారతదేశం వచ్చే దశాబ్దంలో సంవత్సరానికి సుమారు 1.2 కోట్ల ఉద్యోగాలను సృష్టించాల్సిన అవసరం ఉందని అంచనా వేసింది. ప్రస్తుత 7 శాతం వృద్ధి రేటు



ఆధారంగా భారత్ సంవత్సరానికి 80-90 లక్షల ఉద్యోగాలను మాత్రమే సృష్టించగలదని సిటీ బ్యాంక్ ఆర్థికవేత్తలు సమీరన్ చక్రవర్తి, బకర్ జైదీ ఓ రిపోర్ట్‌లో పేర్కొన్నారు.

భారతదేశంలో సృష్టిస్తున్న ఉద్యోగాల నాణ్యత మరొక సవాలుగా ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం 20 శాతం కంటే తక్కువ వాటాను కలిగి ఉన్నప్పటికీ.. ఇప్పటికీ 46 శాతం మంది శ్రామికశక్తి ఉపాధి పొందుతున్నట్టు అధికారిక గణంకాలు చెబుతున్నాయి. 2023లో మొత్తం ఉద్యోగాలలో తయారీ రంగం 11.4 శాతం వాటాను కలిగి ఉంది. ఇది 2018 కంటే తక్కువ వాటా అని గణాంకాలు చెబుతున్నాయి. దీంతో కరోనా నాటి సంక్షోభం నుంచి ఈ రంగం తిరిగి పుంజుకోలేదని స్పష్టం చేస్తున్నాయి.

ప్రభుత్వ, బ్యాంకింగ్, విద్యా, వైద్యం, తయారీ తదితర సంఘటిత రంగంలో 25.7 శాతం మంది పని చేస్తున్నారు. కాగా.. ఇందులో కోవిడ్‌కు ముందు కంటే ఇప్పుడు తక్కువ ...13లో





మద్యం తాగొచ్చి రి దురుసుగా ప్రవర్తిస్తున్నారు

- ప్రిన్సిపల్‌పై చర్యలకు విద్యార్థినుల డిమాండ్
- కళాశాల ఎదుట ధర్నా
- బాలెంల డిగ్రీ గురుకుల కళాశాలలో ఘటన

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రిన్సిపల్ మద్యం తాగి వచ్చి తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు.. బూతులు తిడుతున్నారు.. ఆమెపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థినులు కళాశాల ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ ఘటన సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామ శివారులో గల సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మీడియాతో మాట్లాడుతూ.. కళాశాల ప్రిన్సిపల్ శైలజను తక్షణమే విధుల నుంచి తొలగించి కొత్త ప్రిన్సిపల్‌ను నియమించాలని కోరారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ తమకు వద్దని శాశ్వత ప్రిన్సిపల్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ కుమారుడు కాలేజీకి వచ్చినప్పుడు క్యాంపస్‌లో వారం రోజులపాటు వుంటాడని, తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ గదిలోని బీరువాలో బీరు సీసాలను విద్యార్థినులు బయటకు తీశారు. దీనిపై ఆర్‌సీఓ అరుణ మాట్లాడుతూ.. కళాశాలలో జరుగుతున్న సంఘటనలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, త్వరలోనే ముగ్గురు సభ్యుల కమిటీ కళాశాలకు వచ్చి విచారణ చేపడతారని తెలిపారు. ప్రస్తుత ప్రిన్సిపల్‌ను బాధ్యతల నుంచి తప్పించామని, కొత్త ప్రిన్సిపల్ నియామకం జరిగే వరకు వైస్ ప్రిన్సిపల్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఈ క్రమంలో కళాశాలను సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, డీఎస్పీ రవి సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మిగిలిన ఖాళీలకూ
పదోన్నతులు కల్పించండి

- విద్యాశాఖ సంచాలకులకు బీసీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదోన్నతుల తర్వాత మిగిలిపోయిన ఖాళీ పోస్టులకూ వెంటనే పదోన్నతులు కల్పించాలని బీసీటీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. బదిలీ అయిన ఎస్జీటీలను వెంటనే రిలీవ్ చేయాలనీ, విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. బదిలీల ప్రక్రియలో జరిగిన సాంకేతిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని రివర్షన్‌కు అవకాశం కల్పించాలని సూచించారు. పరస్పర బదిలీల ఉపాధ్యాయులు రెండేండ్లు పూర్తయినందున వారికి బదిలీ అవకాశం కల్పించాలని తెలిపారు. పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులకు అర్హత గల ఎస్జీటీలు, పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని కోరారు.



నిరుద్యోగులతో సీఎం చర్చించాలి

- యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగులతో సీఎం చర్చించాలని యువజన, విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం హైదరాబాద్‌లోని విలేకర్ల సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పీడీఎస్‌యూ జాతీయ నేత ఎస్. నాగేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనకంటి వెంకటేష్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, ధర్మేంద్ర, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్, పీవైఎల్ నాయకులు హరీష్ మాట్లాడారు. డీఎస్సీ, గ్రూప్స్ అభ్యర్థులు మూడు వారాలుగా రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే, వాళ్ళతో చర్చించకుండా కాంగ్రెస్ విద్యార్థి, యువజన నాయకులతోనే మాట్లాడటమేంటని వారు ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ పరీక్ష రాసిన కొద్ది రోజులకే డీఎస్సీ ఉందనీ, తక్కువ వ్యవధితో ప్రిపేరయ్యే అవకాశం లేనందున అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కనీసం 45 రోజుల సమయమైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, గ్రూప్ 2 మధ్య సమయ వ్యవధి లేదనీ, పరీక్షలు ఎలా రాయాలని గ్రూప్ 2 అభ్యర్థులు రోడ్డెక్కుతున్నారని తెలిపారు. పోస్టులు పెంచిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని గ్రూప్స్ అభ్యర్థులు కోరుతున్నారని చెప్పారు.

పేపర్ లీక్ దందా



- రూ. కోట్లు దండుకుంటున్న ముఠాలు
- చట్టంలోని లొసుగులే ఆయుధం
- పదే పదే చేస్తున్న నేరస్థులతో పని కానిస్తున్న వైనం

న్యూఢిల్లీ : భారత్‌లో 'పేపర్ లీక్' ఒక తీవ్రమైన సమస్యగా పరిణమించింది. ఎన్ని చర్యలు తీసుకున్నా.. పేపర్ లీక్‌లు మాత్రం ఆగటం లేదు. దీంతో పోటీ పరీక్షలకు, ప్రవేశ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇది పెద్ద ఆటంకంగా మారింది. అయితే, ఈ పేపర్ లీక్‌లు అనేవి ప్రభుత్వాల నిర్లక్ష్యపూరిత వైఖరికి నిదర్శనమని మేధావులు, నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని పేపర్ లీక్ పరిశ్రమ నడుస్తున్నదనీ, ఇది కోట్లాది రూపాయల వ్యాపారాన్ని జరుపుతున్నదని చెప్తున్నారు. పేపర్ లీక్‌లు వంటి నేరాల్లో ఆరితేరిన 'పునరావృతి నేరస్థుల'ను వాడుకొని పేపర్ లీక్ పరిశ్రమ తాను అనుకున్న పనిని సులువుగా కానిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

ఉదాహరణకు.. జగదీష్ బిష్ణోయ్ అలియాస్ 'గురు' మార్చి 2008లో రాజస్థాన్‌లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు. ఆయన ఆ సంవత్సరం జులైలో.. 'డమ్మీ అభ్యర్థి'గా కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు హాజరయ్యాడు. దీంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. రెండు సంవత్సరాల తర్వాత ఆయన ప్రశ్నాపత్రాలను 'లీక్' చేసినందుకు అరెస్టయ్యాడు. ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న బిష్ణోయ్‌కు అటువంటి 12 కేసుల్లో ప్రమేయం ఉన్నందున 2020లో ప్రభుత్వ ఉద్యోగం నుంచి ఉద్వాసనకు గురయ్యాడు.

రాజస్థాన్ పోలీస్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్(ఎస్ఓజీ) వర్గాల సమాచారం ప్రకారం.."2010లో ఆయన (బిష్ణోయ్) సస్పెన్షన్ నుంచి.. ప్రొఫెషనల్ పేపర్ లీక్ మాఫియాగా మారాడు. ఆయన ఇతర సారూప్య అంశాల సహాయంతో వేగంగా అభివృద్ధి చెందాడు" అని రాజస్థాన్ పోలీసు అధికారి ఒకరు చెప్పారు. బిష్ణోయ్‌కి వ్యతిరేకంగా ఉన్న ఏ కేసులోనూ ఇంకా దోషిగా నిర్ధారించబడనప్పటికీ, పేపర్ లీకేజీకి సంబంధించిన అనేక కేసుల్లో బుక్ చేయబడినప్పటికీ, కొన్నేండ్ల పాటు వ్యవస్థ నుంచి ఎలా తప్పించుకోవచ్చో అతనిలాంటి వారు చూపించారు. ఇలాంటివి పలు ముఠాలు దేశంలో నడుస్తున్నాయి. అయితే, తప్పులు చేశామన్న పశ్చాత్తాపం వారిలో ఉండదనీ, వారికి పరీక్ష పేపర్‌ల లీక్‌ల ఘటనల తర్వాత కూడా బెయిల్‌లు లభిస్తుండటం గమనార్హం. యూపీకి చెందిన ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. "వారు ప్రతిసారీ.. ఎక్కువ శిక్షార్హతతో బయటకు వచ్చినప్పుడు బెయిల్ పొందగలుగుతారు. విచారణ పూర్తయిన కేసుల్లో కూడా కఠిన సెక్షన్లు విధించి విచారణ దశకు చేరినా.. కేసు నత్తనడకన సాగుతున్నది" అని చెప్పారు. పోలీసుల జరిపే గాలి దర్యాప్తులతో ఇలాంటి కేసుల్లో శిక్షలు పడటం కూడా కష్టమేనని నిపుణులు అంటున్నారు.

> బిష్ణోయ్ 13 సంవత్సరాల కాలంలో తన సామ్రాజ్యాన్ని విస్తరించాడనీ, రాజస్థాన్‌లో 2021లో సబ్-ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్ కోసం, 2022లో జూనియర్ ఇంజనీర్‌ల కోసం జరిగిన మరొక నియామక పరీక్ష సహా అనేక ఉన్నత స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాల లీక్‌లకు పాల్పడ్డాడని ఆరోపణలున్నాయి. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం.. బిష్ణోయ్ నేతృత్వంలోని ముఠాలు ప్రశ్నా పత్రాలను సెట్ చేసే అధికారులతో కలిసి పనిచేస్తాయి. పరీక్షా కేంద్రాల వద్ద సూపర్‌వైజర్లు, సూపరింటెండెంట్‌లను నియమించటంలో కీలకంగా వ్యవహరిస్తాయి. ప్రింటింగ్ ప్రెస్‌లు, కొరియర్ కంపెనీలతో పాటు పేపర్‌లను రవాణా చేయటానికి ఒప్పందం కుదుర్చుకుంటారు. కోచింగ్ సెంటర్లు కూడా ఇందులో కీలకంగా వ్యవహరిస్తాయి.

రష్యన్ హ్యాకర్లతో కలిసి ఐఐటీ-జేఈఈ, జీమ్యాట్ పేపర్ లీక్ రాకెట్‌ను నడుపుతున్నారనే ఆరోపణలపై 2022లో ఢిల్లీ పోలీసు సైబర్ సెల్ రాజ్ టియోటియాను అరెస్టు చేసింది. ఈ ముఠా ప్రశ్నాపత్రాలను విక్రయించటం ద్వారా దాదాపు రూ. 60 కోట్లను ఆర్జించిందని సమాచారం. అంతేకాకుండా, 2021 జేఈఈ మెయిన్స్ లీక్ కేసుపై విచారణలో నిందితుడికి 820 మంది అభ్యర్థులు సుమారు రూ. 15 లక్షలు చెల్లించినట్లు తేలింది.

డిసెంబరు 2022లో సీనియర్ ఉపాధ్యాయుల కోసం రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఆర్‌పీఎస్‌సీ) నిర్వహించిన పోటీ పరీక్షలో పేపర్ లీక్ జరిగింది. ఈ కేసులో కీలక నిందితులకు కమీషన్లు కాకుండా ఒక్కో విద్యార్థికి రూ.10 లక్షలకు ప్రశ్నాపత్రాలను విక్రయించినట్టు గుర్తించారు. పేపర్ లీక్ చేసేందుకు ఆర్‌పీఎస్‌సీ సభ్యుడు బాబు లాల్ కటారా రూ.60 లక్షలు చెల్లించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఏడాది మేలో వెలుగులోకి వచ్చిన నీట్-యూజీ 2024 'పేపర్ లీక్' కేసులో, పరీక్షకు ముందు రోజు రాత్రి ప్రశ్నపత్రం కోసం కొందరు ఆశావహులు రూ. 30 లక్షలు చెల్లించినట్టు సమాచారం. "కొన్ని పేపర్ లీక్‌లు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయి. పరీక్షలు రద్దు చేయబడ్డాయి కానీ అన్ని స్థాయిలలో లీక్‌లు జరుగుతున్నాయి. అన్నీ వార్తల్లోకి రావు" అని పేరు చెప్పడానికి ఇష్టపడని రాజస్థాన్‌కు చెందిన ఒక పోలీసు అధికారి చెప్పారు.

సంజీవ్ కుమార్ అలియాస్ 'ముఖియా'పై 12 క్రిమినల్ కేసులు ఉన్నాయి, వాటిలో నీట్-యూజీ 2024 'పేపర్ లీక్' కేసుతో సహా ఐదు పేపర్ లీకేజీ కేసులున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్‌సీ) పేపర్ లీక్ కేసుతో పాటు బీహార్‌లోని మరో రెండు కేసులకు సంబంధించి కూడా ఆయనపై కేసులున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీపీఎస్‌సీ) కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్‌పై విచారణ సందర్భంగా సంజీవ్ కుమార్ సహాయకులలో ఒకరైన శుభం మండల్ పేరు కూడా బయటపడింది. ఉత్తరప్రదేశ్ పోలీస్‌లో 60,000 ఖాళీలను భర్తీ చేయడానికి 47 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. 2021 ఐఐటీ-జేఈఈ పేపర్ లీక్ కేసు వెనుక 'మాస్టర్ మైండ్'గా సీబీఐ పేర్కొన్న వినయ్ దహియా ఢిల్లీలో కన్సల్టెన్సీ సంస్థను నడుపుతున్నాడు. ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ)కి హాజరయ్యే అభ్యర్థులకు నకిలీ ప్రశ్నపత్రాలు ఇచ్చి దోచుకోవడానికి ప్రయత్నించినందుకు ఆయన, ఆయన సహచరుడిని ఈ ఏడాది జనవరిలో పోలీసులు అరెస్టు చేశారు. ఫామ్‌హౌస్‌లో జరిగిన గొడవతో దాహియా దాదాపు 40 మంది విద్యార్థులను పిలిచి ఒక్కో పేపర్‌ను రూ.20 లక్షలకు విక్రయించేందుకు ప్రయత్నించటంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులు అడ్వాన్స్‌గా రూ.4-6 లక్షలు కూడా తీసుకున్నారు. దాహియాపై యూపీలో మరో రెండు పేపర్ లీక్ కేసులు కూడా నమోదయ్యాయి.

రాజస్థాన్‌లోని అదనపు అడ్వకేట్ జనరల్ భువనేష్ శర్మ మాట్లాడుతూ.. ఐపీసీలోని సెక్షన్ 420 ప్రకారం శిక్ష ఏడేండ్లు కాబట్టి, బెయిల్ షరతులు సులువుగా ఉన్నాయనీ, నిందితుడు పోలీస్ స్టేషన్ నుంచి బెయిల్ పొందగలడని తెలిపారు. పేపర్ లీక్‌లో దోషిగా తేలిన వ్యక్తికి గరిష్టంగా యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా రాజస్థాన్‌లో ఉన్నటువంటి చట్టాలే పరిష్కారమని శర్మ చెప్పారు. చట్టం పరిధిలో, ఈ సిండికేట్లను వ్యవస్థీకృత ముఠాలుగా పరిగణించాలని పోలీసు అధికారులు అంటున్నారు. "ఒక నిర్దిష్ట నిందితుడు ముఠాతో సంబంధం కలిగి ఉన్నాడని నిర్ధారించగలిగిన వెంటనే.. అతని నేరం మరియు పూర్వాపరాల పరిధిలోకి వెళ్లవలసిన అవసరం లేదు. ఈ అంశాలను వ్యవస్థీకృత ముఠాలలో భాగమని రుజువు చేయడం ద్వారా వాటిని అరికట్టడానికి ఈ చట్టం ఉపయోగపడాలి" అని బీహార్‌కు చెందిన ఒక పోలీసు అధికారి అన్నారు.

జీవో 10ని వెంటనే రద్దు చేయాలి



- సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి : అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి
- నల్లగొండ కలెక్టరేట్ ఎదుట దీక్షలు ప్రారంభం
- రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల ధర్నాలు, రిలే దీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్/ విలేకరులు

అంగన్వాడీ ఉద్యోగులకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపేందుకు ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట దీక్షలు, ధర్నాలు చేశారు. అందులో భాగంగా నలగొండ కలెక్టరేట్ ముందు దీక్ష, మహాధర్నాను జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరవధిక సమ్మె చేశామని గుర్తు చేశారు. ఆ సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని, పెన్షనర్లకు వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అప్పటి సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసీడీఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్టు తెలిపారు. అయినా.. జీవో 10ని అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి జీవో 10ని రద్దు చేసి అంగన్‌వాడీ టీచర్‌కు రెండు లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి నెలకు ఎనిమిది వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్ఓ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.నాగమణి, ప్రధాన కార్యదర్శి బి.పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య చింతపల్లి బయన్న పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిద్దిపేట దుబ్బాకలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా.. అనంతరం సీడీపీఓ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. మెదక్‌లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. నిజామాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మేడ్చల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు ఆందోళన చేపట్టారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, జిల్లా అధ్యక్షులు డి.వెంకటమ్మ పాల్గొన్నారు. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ల ఎదుట రిలే నిరహార దీక్షలను ప్రారంభించారు.

జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ రసాభాస

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ప్రయత్నించారు. కనీసం ఒక్కటంటే ఒక్క అంశంపై కూడా చర్చించకుండానే తూతూ మంత్రంగా కౌన్సిల్‌ను ముగించారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్పొరేషన్ 9వ సాధారణ సమావేశంలో ముందుగా ఇటీవల మరణించిన ప్రజా ప్రతినిధులకు సంతాపం తెలిపారు. అనంతరం సభ ప్రారంభం నుంచి ముగిసే వరకు కార్పొరేటర్ల ఆందోళనలు, నినాదాలతో హోరెత్తింది. మేయర్ సభ ప్రారంభ ఉపన్యాసం మొదలు పెట్టగానే పలువురు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ప్లకార్డ్స్ పట్టుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ పోడియం వద్దకు దూసుకొచ్చారు. పోడియంను బీఆర్ఎస్ కార్పొరేటర్లు చుట్టుముట్టారు. బీజేపీ ప్రదర్శించిన ప్లకార్డులతో ఘర్షణ, తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ ఆ పార్టీలోకి వెళ్లడంతో.. జరిగిన ఈ సమావేశం నిరసనలు, ఆందోళనలు, తోపులాటల మధ్య కేవలం మూడున్నర గంటల్లోపే ముగిసింది.

బీఆర్ఎస్సే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది..

సభ మొదలైనప్పటి నుంచి మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీ మార్పుపై కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో హోదాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ హాజరు కావాలని బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశించడంతో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తప్ప మిగతా అందరూ హాజరయ్యారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేల నిరసన వల్ల సభను మేయర్ మూడుసార్లు వాయిదా వేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ రాజీనామా చేయాలని పలుమార్లు బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోడియం వద్దకు దూసుకొచ్చారు. ఈ క్రమంలో సభ్యులు స్థానాల్లో కూర్చోవాలని మేయర్ వారించినా వినకపోవడంతో.. బీఆర్ఎస్ ప్రభుత్వమే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందని అన్నారు. పార్టీ మార్పులు, ఫిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని మేయర్ చెప్పారు.

ప్లకార్డులతో సభలోకి.. తోపులాట

ఆరు నెలల నుంచి కార్పొరేటర్లకు నిధులు లేవని, జీహెచ్ఎంసీ శానిటేషన్ వ్యవస్థ నిద్రపోతోందని, చెరువుల్లో గుర్రపు డెక్కలను క్లీన్ చేసే పరిస్థితి కూడా లేదని బీజేపీ కార్పొరేటర్లు నిరసనకు దిగారు. కౌన్సిల్ సమావేశానికి గుర్రపు డెక్కలు, డ్రెయినేజీ పైపులతో వచ్చారు. సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కయ్యాయని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. కేసీఆర్, అసదుద్దీన్ ఓవైసీ, రేవంత్ రెడ్డి ఫొటోలతోవున్న ప్లకార్డులను బీజేపీ కార్పొరేటర్లు సభలో ప్రదర్శించారు. దీంతో ఇరు పార్టీల మధ్య వివాదం చెలరేగి ఘర్షణ వాతావరణం ఏర్పడింది. వారి ప్లకార్డుల్లో తమ నాయకుల ఫొటోలున్నాయని, వాటిని ప్రదర్శించొద్దంటూ ఎంఐఎం కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరుపార్టీల కార్పొరేటర్ల మధ్య తోపులాట, వాగ్వాదాలు జరిగాయి. ఆ సమయంలో బీజేపీ మహిళా కార్పొరేటర్‌కు ఎంఐఎం కార్పొరేటర్‌కు చెయ్యి తగలడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. రెండు పార్టీల కార్పొరేటర్లు బాహాబాహీకి దిగారు. బీజేపీ ప్లకార్డులను ఎంఐఎం కార్పొరేటర్లు బలవంతంగా లాక్కొని చించేశారు. ఈ గందరగోళ పరిస్థితుల్లో మేయర్ రెండు పార్టీల నేతలకు సర్ది చెప్పినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశాన్ని పది నిమిషాలపాటు వాయిదా వేశారు.

వాటర్‌బోర్డు ఎండీ రావాలంటూ పట్టుబట్టిన కార్పొరేటర్లు

సభలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఈవీడీఎం కమిషనర్ ఏవీ రంగనాథ్‌తోపాటు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు పరిచయం చేసుకున్నారు.

కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అధికార వర్గంలో కమిషనర్ నుంచి అన్ని జోనల్ కమిషనర్ల వరకు కొత్తగా వచ్చిన వారమేనని సమస్యలకు సంబంధించిన అంశంపై ఒక క్లారిటీ ఉందని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. వాటర్ లాగిన్ పాయింట్లకు సంబంధించిన విషయంలో అవగాహన ఉందని, సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతామని చెప్పారు. కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులకు సంబంధించిన విషయంపై రెవెన్యూ జనరేషన్ దిశగా ఆలోచన చేస్తున్నామని వివరించారు. జలమండలి నుంచి డీఓపీ విజయరావు, డైరెక్టర్లు రవికుమార్, స్వామి మాట్లాడుతున్న సమయంలో.. తాగునీటిలో మురుగు వస్తోందంటూ బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డినే రావాలంటూ పట్టుబట్టారు. వాటర్ బోర్డు అధికారుల తీరుపై కార్పొరేటర్లతో పాటు మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటర్ బోర్డు ఎండీ సభకు రాకపోవడంపై కార్పొరేటర్లు నిరసన తెలిపారు. దీంతో కమిషనర్ కార్పొరేటర్లకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

సమస్యలు ఇప్పుడే గుర్తుకు వచ్చాయా? గద్వాల్ విజయలక్ష్మి, మేయర్

పదేండ్లలో గుర్తుకు రాని సమస్యలు ఇప్పుడే గుర్తుకు వచ్చాయా? పార్టీలకతీతంగా పనులు జరుగుతున్నాయి. ఒక ఎజెండాతో వచ్చిన సభ్యులు నా ప్రసంగాన్ని, కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకున్నారు. సభ్యుల ఆందోళన వల్ల ప్రజా ధనదుర్వినియోగం అవుతుంది. ప్రజా సమస్యలు చర్చించాల్సిన సమయంలో ఆందోళన చేయడంతో విలువైన సమయం వృథా అయింది. ఇది మంచిది కాదు. వర్షాకాలం సమయంలో ఎన్నో సమస్యలపై చర్చ జరగాలి. ప్రజాప్రతినిధులు కార్పొరేటర్లు సభను సజావుగా నడవనిస్తే.. మంచి అంశాలపై చర్చ జరిగి ప్రజలకు న్యాయం జరిగేది.



7 రాష్ట్రాలు.. 13 అసెంబ్లీ స్థానాలకు

ఉప ఎన్నికలు

జులై 10న పోలింగ్

- ఎన్డీయే, ఇండియా బ్లాక్‌ల మధ్య పోటీ

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జులై 10న ఉప ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో గెలవడంతో పలువురు ఎమ్మెల్యేలు శాసనసభను విడిచిపెట్టారు. దీంతో ఆ అసెంబ్లీ స్థానాలు ఖాళీ అయ్యాయి. అదే సమయంలో కొందరు ఎమ్మెల్యేల మరణంతో మరికొన్ని అసెంబ్లీ స్థానాలు ఖాళీ కావడంతో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. జులై 10న బీహార్‌లో 1, బెంగాల్‌లో 4, తమిళనాడులో 1, మధ్యప్రదేశ్‌లో 1, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్‌లో 1, హిమాచల్ ప్రదేశ్‌లో 3 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ జూన్ 14న విడుదలైంది. అన్ని ప్రక్రియల తర్వాత జులై 10న పోలింగ్ నిర్వహించనుండగా 13న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

సభాపతుల పక్షపాతం

ప్రతిపక్షాలకు అడుగడుగునా అడ్డంకులు

- మాట్లాడితే చాలు... రికార్డుల నుంచి తొలగింపు
- మైకులు కట్... ప్రసంగాలకు అంతరాయం
- పాత్రికేయులకూ తప్పని ఇబ్బందులు



న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ అయినా, రాజ్యసభ చైర్మెన్ అయినా సభాపతులు ఇక ఎంతోకాలం అంపైర్ పాత్రను పోషించలేరు. వారిలో పక్షపాత వైఖరి స్పష్టంగా కన్పిస్తోంది. సభాపతి అంపైర్ వంటి వాడు. అటు పాలక పక్షానికి, ఇటు ప్రతిపక్షానికి మధ్య సంధానకర్తగా వ్యవహరించాల్సిన వాడు. కానీ నేడు ఆ వాతావరణం భూతద్దం పెట్టి గాలించినా కన్పించడం లేదు. సభ్యుల హక్కులను పరిరక్షించాల్సిన సభాపతి ఆ బాధ్యతను పూర్తిగా విస్మరిస్తున్నారు. పాలక పక్షానికి కొమ్ముకాస్తూ తాను చేపట్టిన పదవికే మచ్చ తెస్తున్నారు.

పాలక పక్షానికి ఇబ్బందికరంగా ఉంటే...

ద్రవ్య బిల్లుల విషయంలో కానీ, సభను హుందాగా నడిపే విషయంలో కానీ, సభ్యులను అనర్హులుగా ప్రకటించే సందర్భంలో కానీ సభాపతులు నిర్వహించాల్సిన పాత్రను స్పష్టంగా లిఖించారు. అయితే దానిని విస్మరిస్తున్న సభాపతులు పార్లమెంట్ లోపల, వెలుపల ప్రతిపక్షాలను తమ చర్యల ద్వారా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. సభా కార్యక్రమాలకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో తుది నిర్ణయం సభాపతిదే. సభ్యుల ప్రసంగాలలో ఏవైనా అభ్యంతరకరమైన మాటలు కన్పిస్తే దానిని ఆయన రికార్డుల నుంచి తొలగించవచ్చు. అయితే పాలక పక్షానికి ఇబ్బంది కలిగించేలా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడితే ఆయా వ్యాఖ్యలను సభాపతులు రికార్డుల నుంచి తొలగించడం ఇటీవలి కాలంలో సర్వసాధారణమై పోయింది.

ఏం మాట్లాడినా అభ్యంతరకరమా ?

ఉదాహరణకు ఈ నెల 1న 'ముజ్రా'పై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తప్పుపట్టాయి. ప్రతిపక్షాల విమర్శలను రికార్డుల నుంచి తొలగించాలని రాజ్యసభ చైర్మన్ ఆదేశించారు. పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్న సాకు చూపి వాటిని రికార్డుల నుంచి తొలగించడం పరిపాటిగా మారింది. అయితే అదే పార్లమెంటులో దినేష్ ఆలీని మతం పేరుతో రమేష్ భిదురి దూషిస్తే ఆయనపై ఎలాంటి చర్య తీసుకోలేదు. ప్రతిపక్ష సభ్యుల వ్యాఖ్యలు, మాటలను రికార్డుల నుంచి తొలగించడంతోనే సభాపతులు సంతృప్తి చెందడం లేదు. ప్రతిపక్ష నేతలు సభలో మాట్లాడుతున్న సమయంలో వారి మైకులను కట్ చేస్తున్నారు. లేదా వారు ప్రసంగిస్తున్నంతసేపూ అంతరాయం సృష్టిస్తున్నారు. కానీ అధికార పక్ష సభ్యులు ఏం మాట్లాడినా సభాపతులు పట్టించుకోవడం లేదు.

కొనసాగుతున్న కోవిడ్ ఆంక్షలు

పాలకపక్ష సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్న సభాపతులు ప్రతిపక్ష సభ్యుల విషయంలో మాత్రం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి కనుమరుగై చాలా కాలం అయినప్పటికీ అప్పటి ఆంక్షలనే కొనసాగిస్తూ వార్తా పత్రికలు, డిజిటల్ మీడియా విలేకరులను స్పీకర్ ఆదేశాల మేరకు పార్లమెంటులోకి అనుమతించడం లేదు. సభాపతులు అవధులు లేని పక్షపాత పూరితమైన అధికారాలు చెలాయిస్తున్నారు. వాటిపై సమీక్ష లేదా అప్పీలుకు అవకాశమే లేదు.

రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారు

సభ ఆవరణకు స్పీకరే రక్షకుడు. అయితే స్పీకర్ ఓం బిర్లా గతంలో రెండు సందర్భాలలో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారు. మొదటిది... లోక్‌సభ ఛాంబర్‌లో రాచరికానికి చిహ్నమైన రాజదండాన్ని ప్రతిష్ఠించేందుకు అనుమతించారు. రెండోది...బీఆర్ అంబేద్కర్, గాంధీజీ, శివాజీల విగ్రహాలను తొలగించి వేరే చోటికి మార్చారు. దీనిపై ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసినప్పటికీ ఆయన పట్టించుకోలేదు. రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత ఆయన లోక్‌సభ సభ్యులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కాంగ్రెస్, ఎమర్జెన్సీలపై చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.

అయోధ్యలో మాదిరిగానే గుజరాత్‌లోనూ

బీజేపీని ఓడిస్తాం



రాహుల్ గాంధీ

అహ్మదాబాద్ : అయోధ్యలో మాదిరిగానే గుజరాత్‌లో కూడా బీజేపీని ఓడిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. తనకు దేవుడితో ప్రత్యక్ష సంబంధం ఉందని మోడీ అన్నారని, అలాంటప్పుడు అయోధ్యలో బీజేపీ ఎందుకు ఓడి పోయిందని ఆయన ప్రశ్నించారు. రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు రాహుల్ గాంధీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యలో మాదిరిగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, రాహుల్ గాంధీ లోక్‌సభలో హిందూత్వంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ యువజన విభాగం సభ్యులు ఇటీవల అహ్మదాబాద్‌లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్ద విధ్వంసం సృష్టించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. 'మమ్మల్ని బెదిరించి, మా కార్యాలయాన్ని ధ్వంసం చేయడం ద్వారా వాళ్లు (బీజేపీ) సవాల్ విసిరారు. మా కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్లుగా మేమంతా కలిసి వారి ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయబోతున్నాం. రాత పూర్వకంగా తీసుకోండి. అయోధ్యలో చేసినట్లే గుజరాత్‌లోనూ నరేంద్ర మోడీని, బీజేపీని ఓడిస్తాం' అన్నారు. గుజరాత్ నుంచే కొత్త ప్రారంభాన్ని కాంగ్రెస్ ప్రారంభిస్తుందని తెలిపారు.

మోడీకి అంత ఈజీ కాదు


రాహుల్ నుంచి గట్టి పోటీ తప్పదు

- ఇటీవలి పార్లమెంటు సమావేశాల్లో పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసిన ప్రతిపక్ష నేత

న్యూఢిల్లీ : మోడీ గత పదేండ్ల పాలనలో ప్రధాన ప్రతిపక్షం గట్టిగా లేకపోవటంతో పార్లమెంటులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఏకపక్షంగా వ్యవహరించింది. పార్లమెంటు నియమ, నిబంధనలు, సాంప్రదాయాలను పక్కకుబెట్టిమరీ.. బిల్లులను చట్టాలుగా మార్చుకున్నది. అనేక సవరణలను ఆమోదించుకున్నది. అయితే, గత పదేండ్లతో పోలిస్తే.. ఈ సారి పార్లమెంటు సమావేశాలు ప్రధాని స్థాయిలో మోడీకి, ఎన్డీఏ సర్కారుకు అంత సులువేమీ కావని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా, లోక్‌సభలో కావాల్సినన్ని ఎంపీ స్థానాలతో ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్, ఇతర విపక్షాలు ఉన్నాయని వారు గుర్తు చేస్తున్నారు. ఒక దశాబ్దం పాటు మోడీ తన పాలనలో అమెరికా తరహా దేశాధినేతలా ప్రవర్తించారని అంటున్నారు. ప్రతిపక్షాలకే కాదు.. మంత్రి వర్గానికి కూడా ఆయన విలువ ఇవ్వకపోయేవారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ఎన్డీఏ పాలన కంటే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనలో పార్లమెంటు సమావేశాలు భేష్ అనీ, ఆ సమయంలో ప్రతిపక్షాలకు గౌరవం దక్కిందని రాజకీయ పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. యూపీఏ పాలనకు తీరని మచ్చ తెచ్చి, ఓడిపోవటానికి ప్రధాన కారణమైన 2జీ స్కాం నుంచి అనేక అంశాలపై సభలలో ప్రధాన ప్రతిపక్షం బీజేపీ సహా పలు విపక్షాలు ఆందోళనలు తెలిపేవి. సభను అడ్డుకునేవి. గత పదేండ్ల కాలంలో ఇలాంటి పరిస్థితులు అంతగా కనిపించకపోయినా.. ప్రస్తుతం ప్రతిపక్షం చాలా బలంగా తయారవటంతో ప్రస్తుతం అది సాధ్యమవుతున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. రాష్ట్రపతికి ధన్యవాద తీర్మానం సందర్భంగా మోడీ, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ చేసిన ప్రసంగాలను యావత్ దేశం ఆసక్తిగా గమనించిందని అంటున్నారు. ముఖ్యంగా, రాహుల్ గత పదేండ్లలో ఎన్నడూ లేనంతగా, తొలిసారి ప్రతిపక్ష నేత హోదాలో మోడీ సర్కారును పలు అంశాలపై తీవ్రంగా ప్రశ్నించారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. 543 సభ్యుల లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీల సంఖ్య 230కి పైగా ఉండగా, బీజేపీకి సొంతంగా 240 మంది మాత్రమే ఉన్నారు. ఈ సంఖ్యా బలం ప్రతిపక్ష నాయకుల్లో ఆత్మ విశ్వాసాన్ని కలిగించిందని అంటున్నారు.

నీట్ మెడికల్ ప్రవేశ పరీక్షలో అవకతవకలు, మణిపూర్‌లో సంక్షోభం, ఉద్యోగాలు, రైతుల కష్టాలు వంటి అత్యవసర సమస్యలను రాహుల్ లేవనెత్తటం విశేషం. ఆయన అగ్నివీర్ పథకం కింద అమరవీరులైన సైనికులకు నష్టపరిహారం విషయంలోనూ కేంద్రాన్ని ప్రశ్నించారు. మతం పేరుతో బీజేపీ చేస్తున్న రాజకీయాలను సభలో లేవనెత్తటం కోట్లాది మంది భారతీయులను ఆలోచింపజేసిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఆయన చేసిన ప్రసంగానికి మంత్రులతో పాటు ప్రధాని మోడీ స్వయంగా జోక్యం చేసుకోవలసి వచ్చిందనీ, రాహుల్ ప్రసంగం అధికార పార్టీపై ఎంత ప్రభావం చూపిందో దీనిని బట్టి తెలుసుకోవచ్చని అంటున్నారు. రాహుల్ ప్రసంగం సోషల్ మీడియాలో మద్దతును కూడగట్టింది. నెటిజన్లు ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. ఇది.. గత పదేండ్లుగా నిద్రాణమైన పార్లమెంటరీ సంస్కృతిని పునరుద్ధరించే తపనలో ఒక చిన్న విజయమని సూచిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





కొత్త లోక్‌సభలో మొదటి సమావేశం తుది అంకానికి చేరుకుంటున్న సమయంలోనే యూపీలోని హత్రాస్‌లో జరిగిన ఒక మతపరమైన సభలో జరిగిన తొక్కిసలాటలో 120 మందికి పైగా మరణించడం, మూడు నగరాల్లో ఎయిర్‌పోర్టు పైకప్పులు కూలిపోవటం వంటివి జరిగాయి. ఇలాంటి ఘటనలు రానున్న పార్లమెంటు సమావేశాలలో బీజేపీ మెడకు చుట్టుకుంటాయనీ, ప్రతిపక్షం.. అధికార పార్టీని ఈ సారి అంత సులువుగా వదిలే పరిస్థితులు కనబడటం లేదని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి, రాహుల్ నుంచి మోడీకి రానున్న రోజుల్లో గట్టి పోటీ తప్పదని వారు అంటున్నారు.

శిరోభారం తప్పదా?



అవి పాత చట్టాలకు ప్రతిరూపాలే

- కేసుల విచారణలో మరింత జాప్యం
- చిక్కుముడులతో వివాదాలు
- నూతన క్రిమినల్ చట్టాలపై న్యాయ నిపుణుల పెదవి విరుపు

న్యూఢిల్లీ : భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్ఏ) పేరిట నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నూతన క్రిమినల్ చట్టాలు శిరోభారాలుగా మారబోతున్నాయా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రముఖ న్యాయవాదులు, సీనియర్ పోలీస్ అధికారులు...వీరిలో ఎవరిని కదిలించినా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వలస పాలకుల కాలం నాటి పాత చట్టాలలోని దాదాపు తొంభై ఐదు శాతం నిబంధనలనే కొత్త చట్టాలలో ఉంచారు. ఒక్క మాటలో చెప్పాలంటే కొత్త చట్టాలు పాత చట్టాలకు ప్రతిరూపాలేనని నిపుణులు తేల్చేశారు.

వాటిపై పాత చట్టాల ప్రకారమే విచారణ

నూతన చట్టాలు ఈ నెల 1వ తేదీన అమలులోకి వచ్చాయి. నేషనల్ జ్యుడీషియల్ గ్రిడ్ అంచనాల ప్రకారం ఆ రోజుకు దేశంలోని వివిధ న్యాయస్థానాలలో 3.6 కోట్ల క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయి. వీటిలో 3.4 కోట్ల కేసులు జిల్లా, తాలూకా కోర్టులలో అపరిష్కృతంగా ఉన్నవే. హైకోర్టులలో 17 లక్షలు, సుప్రీంకోర్టులో 18,122 కేసులు పెండింగులో ఉన్నాయి. ఈ కేసులన్నీ పాత చట్టాల ప్రకారం నమోదైనవేనని, 10 నుంచి 12 ఏండ్లుగా విచారణలో ఉన్నాయని, కాబట్టి పాత చట్టాల ప్రకారమే వీటిపై విచారణ జరిపి తీర్పులు ఇవ్వాల్సి ఉంటుందని సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయవాది అయిన ఇందిరా జైసింగ్ తెలిపారు. అయితే కథ అక్కడితోనే ముగిసిపోలేదు. 'పాత చట్టాల ప్రకారం విచారణ జరిపినప్పుడు సమస్య మరింత పెరుగుతుంది. ఎందుకంటే వీటిపై పునరాలోచన జరపాలన్న డిమాండ్ ముందుకు రావచ్చు. ఈ నెల 1వ తేదీకి ముందు విచారణలో ఉన్న ప్రతి కేసులోనూ పాత చట్టాలే తమకు మేలు చేస్తాయని నిందితులు భావిస్తే వారు వాటి ప్రకారమే తమ కేసులను విచారించాలని కోరతారు. అయితే అదే సమయంలో పోలీసులు నూతన చట్టాల ప్రకారం విచారణ జరపాలని కోరవచ్చు. ఈ చిక్కుముడిని ఎవరు విప్పుతారు? అందుకు ఎంతకాలం పడుతుంది?' అని ఇందిరా జైసింగ్ ప్రశ్నించారు.

అన్నీ చిక్కుముడులే

నూతన చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన నిపున్ సక్సేనా కూడా ఇందిరా జైసింగ్ అభిప్రాయాలతో ఏకీభవించారు. ఆయన మరికొన్ని సమస్యలను కూడా ముందుకు తెచ్చారు. 'కొత్త చట్టాలతో విచారణ జరిపితే అది మరింత జాప్యానికి కారణమవుతుంది. ఎందుకంటే అవి స్వభావపరంగా అస్పష్టంగా ఉన్నాయి. ఈ నెల 1వ తేదీతో నిందితుడి పోలీస్ రిమాండ్ పూర్తయిందని అనుకుందాం. అప్పుడు పోలీసులు ఏమంటారు? బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 187 లేదా రిమాండ్ చట్టం ప్రకారం నిందితుడిని మరికొంత కాలం రిమాండులో ఉంచాలని వారు కోరతారు. నిందితుడు మాత్రం దీనికి అంగీకరించడు. జూలై 1వ తేదీకి ముందు విచారణలో ఉన్న కేసులను సీఆర్‌పీసీ కిందనే పరిష్కరించాలని బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 531 చెబుతోంది. అయితే ఇది కూడా పెద్దగా ఉపయోగపడదు. ఎందుకంటే రిమాండ్ గడువు ఆ తేదీకి ముగిసే కేసులకు మాత్రమే అది వర్తిస్తుంది. ఏదో ఒక నిర్ణయం తీసుకునేందుకు కాల పరిమితి పెండింగులో ఉంటే అప్పుడు ఏ చట్టాన్ని వర్తింపచేస్తారు? చట్టపరమైన మార్గదర్శకం లేనప్పుడు ఏ చట్టాన్ని వర్తింపచేయాలో న్యాయమూర్తే నిర్ణయించాల్సి ఉంటుంది' అని ఆయన చెప్పారు.

పోలీసులకూ తలనొప్పే

కొత్త చట్టాలు పోలీసులకు సైతం తలనొప్పులు తెచ్చిపెడతాయి. వాటిలోని నిబంధనలను పాటించేందుకు ప్రభుత్వాలు సంసిద్ధంగా లేవని కేరళ మాజీ డీజీపీ ఆసిఫ్ ఆలీ చెప్పారు. 'రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన చట్టం ప్రకారం...అని అనేక నిబంధనల్లో రాశారు. ఇది మరింత గందరగోళానికి దారితీస్తుంది. ఎందుకంటే ప్రత్యేక పరిస్థితులకు సంబంధించిన కేసుల విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చట్టాలను రూపొందించలేదు. ఓ క్రమాన్ని కూడా నిర్దేశించలేదు' అని ఆయన వివరించారు. కొత్త చట్టాలు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గురించి చెబుతున్నాయని, అయితే అనేక పోలీస్ స్టేషన్లలో దాని అమలుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని గుర్తు చేశారు. 'జీరో ఎఫ్ఐఆర్‌లు అమలులోకి వస్తే అన్నీ ఆన్‌లైన్ ద్వారానే జరుగుతాయి. అయితే ఈ దేశంలో ఎన్ని పోలీస్ స్టేషన్లకు ఆ సౌకర్యం ఉంది? అలాంటి సౌకర్యాలను ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలకు తెలుసా?' అని ప్రశ్నించారు. ఏదైనా కేసులో స్వాధీనం చేసుకున్న పత్రాలను డిజిటలీకరించడం గ్రామాలు, పట్టణాలలో పనిచేస్తున్న పోలీసులకు తెలియదు. వారికి ఆ సాంకేతిక పరిజ్ఞానం ఉండదు.

సంప్రదింపులేవి?

నూతన క్రిమినల్ చట్టాలను రూపొందించడానికి ముందు వాటిపై ప్రభుత్వం విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరపలేదు. కనీసం పార్లమెంటులో అయినా సభ్యులందరి అభిప్రాయాలు తీసుకోలేదు. హడావిడిగా బిల్లును ఆమోదింపజేసుకున్నారు. చట్టాలు చేసేటప్పుడు వాటి కారణంగా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ఇబ్బందులు తలెత్తవు.

సీఆర్‌పీసీ కొనసాగాల్సిందే

న్యాయ వ్యవస్థలో భాగంగా పాత చట్టాలను ఎలా కొనసాగిస్తారని నిపున్ సక్సేనా ప్రశ్నించారు. 'ట్రయల్ కోర్టులో క్రిమినల్ కేసు విచారణకు సగటున ఐదు నుంచి ఏడేండ్లు పడుతుంది. నిందితులు, సాక్షులు, స్వాధీనం చేసుకున్న పత్రాలు, వస్తువుల సంఖ్య ఎక్కువగా ఉంటే విచారణకు మరింత సమయం పడుతుంది. సీఆర్‌పీసీ కింద నమోదైన కేసులో అప్పీలు కానీ, రివిజన్ పిటిషన్ కానీ వస్తే దాని ప్రకారమే విచారణ కొనసాగించాలి తప్ప బీఎన్ఎస్ఎస్ కింద కాదని బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 531 చెబుతోంది. అంటే దిగువ కోర్టు నుంచి అత్యున్నత న్యాయస్థానం వరకూ వచ్చే అప్పీళ్లు, రివిజన్లపై సీఆర్‌పీసీ కిందే విచారణ జరుగుతుంది. ఈ విచారణలు పూర్తి కావాలంటే మరో 20 ఏండ్లు పడుతుంది. కాబట్టి మ్యాజిక్ మంత్రదండంతో సీఆర్‌పీసీని చెరిపివేయలేము. అది చివరి కేసు పరిష్కారమయ్యేంత వరకూ... అంటే మరో 20-30 ఏండ్లు మనుగడలోనే ఉంటుంది' అని ఆయన వివరించారు.

ఆయనది ఆర్ఎస్ఎస్ ఎజెండా

ఉత్తరాఖండ్‌లో 'గుజరాత్ మోడల్' పాలన

- ముస్లింలపై కక్షసాధింపు చర్యలు
- మూడేండ్ల పాలన పూర్తి చేసుకున్న ధామీ



డెహ్రాడూన్ : ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ నేతృత్వంలో ఉత్తరాఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు పూర్తయ్యాయి. ఒకప్పుడు ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోషియారీకి విధేయుడుగా ఉన్న ధామీ మోడీ-షా నేతృత్వంలో అంచెలంచెలుగా ఎదిగారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఐదు స్థానాలనూ బీజేపీ గెలుచుకోవడంతో ఆయన హవా కొనసాగుతోంది.

ప్రధాని మోడీకి సన్నిహితుడిగా వ్యవహరిస్తున్న ధామీ ఎప్పుడు, ఎక్కడ ప్రసంగించినా ఆయన పేరును ప్రస్తావించడం మాత్రం మరచిపోరు. ఉత్తరాఖండ్‌లో ధామీ అనుసరిస్తున్న రాజకీయ వ్యూహం ఒకప్పటి మోడీ గుజరాత్ తరహా పాలనను గుర్తుకు తెస్తుంది. ఆయన కరడుకట్టిన హిందూత్వవాది. ముస్లిం వ్యతిరేకి. కనీసం మంత్రిగా పనిచేయక పోయినప్పటికీ ధామీని బీజేపీ నాయకత్వం ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేసింది. ఆ పదవిని చేపట్టగానే ధామీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ముందుకు తీసికెళ్లడం మొదలెట్టారు. ముస్లిం వ్యతిరేక ఎజెండాను అనుసరించారు. 'ల్యాండ్ జిహాద్'ను అడ్డుకునేందుకు భూసర్వేకు ఆదేశించారు. ముఖ్యమంత్రి పదివిని చేపట్టగానే ఆయన ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలుకు శ్రీకారం చుట్టారు. 2022లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సొంత నియోజకవర్గమైన ఖటిమాలో పరాజయం చవిచూసినప్పటికీ బీజేపీ కేంద్ర నాయకత్వం ధామీకే ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది.

ధామీ గత మూడేండ్ల కాలంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేశారు. తొలి క్యాబినెట్ సమావేశంలోనే యూసీసీ రూపకల్పన కోసం ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 15 శాతంగా ఉన్న ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ధామీ పాలన సాగింది. అక్రమంగా నిర్మించారన్న కారణంతో ముస్లింల ప్రార్థనా మందిరాలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మదర్సాలపై కూడా కన్నెర్ర చేశారు. ల్యాండ్ జిహాద్, మజార్ జిహాద్ తర్వాత లవ్ జిహాద్ అంశాన్ని ముందుకు తీసికెళ్లి హిందూత్వ శక్తులకు సంతోషాన్ని కలిగించారు.

గత సంవత్సరం మే-జూన్‌లో పురోలాలో మతపరమైన ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బన్‌ఫూల్‌పురాలో హింసాకాండ జరిగింది. మసీదు కూల్చివేతను నిరసిస్తూ జరిగిన ఆందోళనను అణచివేసేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కఠిన చట్టాలను ప్రయోగించి మహిళలు సహా వంద మందిని అరెస్ట్ చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా దేశవ్యాప్తంగా 60 సభల్లో ప్రసంగించిన ధామీ స్వరాష్ట్రంలో అడవులు తగలబడిపోతుంటే పట్టించుకోలేదు.



ఎందెందు వెదికినా...

'స్వచ్ఛమైనది ఏమున్నది లోకంలో, మనసుకూ మలినమంటెను, అణువణువులో..కన్నీళ్లనూ పరీక్షించు, కనబడుతుంది ప్లాస్టిక్ నవ్వు, ముఖం తిప్పుకున్నా నువ్వు, వదలదు సర్వాంతర్యామి అయిన కాలుష్యపు ధాతువు' అని కవి కాలుష్యాల గురించి ఆందోళన చెందుతాడు. మరి మనం కవి హృదయాన్ని వింటున్నామా? కవిత్వమేగా అని వొదిలేస్తున్నామా! మనం వొదిలేసినా మన చుట్టూనే కాదు, మనలోకీ ప్రవేశించింది మహాకాలుష్యం. ఇందుకల దందు లేదను సందేహము వలదు, ఎందెందు వెదికినా అందందు కలదు అన్నట్టుగా మనం మన ఆవరణాన్ని కాలుష్య మయం చేసుకుంటున్నాము. నిరంతరంగా, నిరభ్యంతరంగా. వాతావరణ కాలుష్యంతో పాటే ఆధ్యాత్మిక, రాజకీయ, ఆర్థిక సామాజిక కాలుష్యాలూ దిన దినమూ పెరిగి మరింత మానవ హననానికి దారి తీస్తున్నది.

మనకేమీ కనపడదు, వినపడదు, కానీ మహాప్రమాదమై మనల్ని ముంచెత్తుతోంది. దైనందిన పనుల్లో పడి, బతుకుదెరువుల్లోపడి

> **ఆధ్యాత్మిక కాలుష్య ఫలితాన్ని మనం ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో చూశాము. బాబా పాదధూళి కాలుష్యం 121 మంది ప్రాణాలను బలితీసుకుంది. ఇది మొదటిదేమీ కాదు. ఈ ప్రవచన కాలుష్యాలు రాజకీయ కాలుష్యాలతో కలిసి జమిలిగా సామాన్యులను చుట్టు ముడుతున్నాయి. అంతేకాదు వీటికి కార్పోరేటు వ్యాపారమూ జత కలిసి ఆధ్యా త్మిక వాణిజ్య రాందేవ్ బాబాగా దర్శనమిచ్చాడు. వ్యాపార కళనూ ప్రదర్శించాడు. వీటన్నింటికీ వెన్నుదన్నుగా నిలుస్తున్న రాజకీయ కాలుష్యం అసలైన కారకురాలు. ఒక విలువ, సిద్ధాంతము, మానవీయ ఆలోచనా, నిబద్ధత లేని రాజ కీయాలు మనం చూస్తున్నాము. సేవ, త్యాగము, నిజాయితీ మొదలైన లక్షణాలన్నీ మరుగునపడి, స్వార్థము, వైయక్తిక ప్రయోజనాలే రాజకీయాంశాలుగా ముందుకొచ్చాయి. పార్టీలు మారుతున్న వాళ్లకు, మారిన వాళ్లకూ వారి ప్రయోజనాలే ముఖ్యమైపోయి కాలుష్యం పెరిగింది.**

భవిష్యత్తును చూడ నిరాకరిస్తున్నామా! మనపిల్లల రేపటి జీవనాన్ని గురించిన చింతన చేయలేక పోతున్నామా? ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. కాస్త ఓపిగ్గా పునరాలోచన చేయాలి. వ్యవస్థ నింపేస్తున్న విషతుల్య ఆవరణాన్ని తిలకించాలి. వ్యాపారమయ మార్కెట్ ప్రపంచంలో లాభాలు తప్ప మరోకోణమే పట్టని ప్రయాణంలో ఎవరేమయితే నాకేమి అని సూత్రమే ఆధిపత్యం వహిస్తుంది. అందుకే సమూహాల గురించిన చింతగానీ, సమాజాల పట్ల బాధ్యతగానీ ఎవరూ వహించరు. ప్రభుత్వాలూ వారి వెంటే పరుగులు పెడతాయి. ఇట్లాంటి సమయంలోనే ప్రజలు పౌరసమాజం అప్రమత్తమవ్వాలి. సమూహంగానే ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది. సాధారణ పరిస్థితిలో కంటే అనేక రెట్లు పెరిగిన వాయు కాలుష్యం మన దేశ ముఖ్య నగరాల్లో వెల్లువెత్తుతోందని పరిశోధకులు, శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. రోజువారీ మరణాల్లో 7.2. శాతానికి వాయు కాలుష్యమే కారణమని వెల్లడించారు. ప్లాస్టిక్ మహమ్మారి మన శరీరంలోకి, రక్తంలోకి కూడా వచ్చి చేరింది. ఆఖరికి వాయువులోకి చొరబడింది. ఈ వాతావరణ కాలుష్యం మనుషులకే కాదు. జీవకోటి నంతటినీ చుట్టుముట్టింది. ఆవరణ వ్యవస్థే జబ్బుల పాలయ్యింది.

ఇదిలా వుంటే, ఆహారమూ కాలుష్యం కాకుండా ఎలా వుంటుంది? మనం తింటున్న పదార్థాల్లో విపరీతమైన హానికారక రసాయనాలు కలుస్తున్నాయి. ఎరువులు, పురుగు మందులు, రంగులు ఇతర విషాలన్నీ ఆహారంగా సేవిస్తున్నాము. రాబోయే రోజుల్లో ప్రపంచం మొత్తంలో క్యాన్సర్ రోగులు విపరీతంగా పెరిగే అవకాశముందని సర్వేలు చెబుతున్నాయి. బెంగళూరు, తమిళనాడుల్లో ఇటీవల పానీపూరీల్లో ఎంతటి విష పదార్థాలు ఉన్నాయో పరిశీలించారు. హైదరాబాద్ నగరంలోనూ చెడిపోయిన ఆహార పదార్థాలతో హోటళ్లు నడుస్తున్నాయని కనుగొంటున్నారు. మొన్న మన మహబూబాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇద్దరు యువకులూ మరణించారు. అంతకు ముందు తమిళనాడులో కల్తీ మద్యంతో 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. లాభం ముందు ఏ నైతికతా, విలువా నిలబడజాలదు అనేదానికి ఇవన్నీ మచ్చుతునకలు. ఎంతకైనా తెగించకలిగే సాహసం లాభం చేస్తుంది. అందుకు బలయ్యేది సమాజమే.సామాన్యులే.

ఆధ్యాత్మిక కాలుష్య ఫలితాన్ని మనం ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో చూశాము. బాబా పాదధూళి కాలుష్యం 121 మంది ప్రాణాలను బలితీసుకుంది. ఇది మొదటిదేమీ కాదు. ఈ ప్రవచన కాలుష్యాలు రాజకీయ కాలుష్యాలతో కలిసి జమిలిగా సామాన్యులను చుట్టు ముడుతున్నాయి. అంతేకాదు వీటికి కార్పోరేటు వ్యాపారమూ జత కలిసి ఆధ్యా త్మిక వాణిజ్య రాందేవ్ బాబాగా దర్శనమిచ్చాడు. వ్యాపార కళనూ ప్రదర్శించాడు. వీటన్నింటికీ వెన్నుదన్నుగా నిలుస్తున్న రాజకీయ కాలుష్యం అసలైన కారకురాలు. ఒక విలువ, సిద్ధాంతము, మానవీయ ఆలోచనా, నిబద్ధత లేని రాజకీయాలు మనం చూస్తున్నాము. సేవ, త్యాగము, నిజాయితీ మొదలైన లక్షణాలన్నీ మరుగునపడి, స్వార్థము, వైయక్తిక ప్రయోజనాలే రాజకీయాంశాలుగా ముందుకొచ్చాయి. పార్టీలు మారుతున్న వాళ్లకు, మారిన వాళ్లకు కూడా వారి ప్రయోజనాలే ముఖ్యమైపోయి కాలుష్యం పెరిగింది. ఇందులోనూ ఆర్థిక అంశమే కీలకము. ఎందుకంటే రాజకీ యమూ వ్యాపారమయమై పోయింది. ఏది ఏమైనా వాతావరణ కాలుష్యం ఎంతహాని చేస్తుందో ఆధ్యాత్మిక రాజకీయ కాలుష్యాలూ అంతే హాని చేస్తున్నవని అవి మన ఆరోగ్యానికీ, ఆలోచనకు ప్రమాదకరంగా మారాయని గుర్తెరగాలి. అందుకే, 'మీ ఆరోగ్యం మెరుగు పడాలంటే, చక్కెర, మతం... ఈ రెండింటినీ బాగా తగ్గించండి. రెండూ ఎక్కువగా ప్రాసెస్ చేసినవి. పైగా వ్యసనాలు' అని నటి తారాదేశ్‌పాండే హెచ్చరించింది. అందుకని ప్రజలంతా ఈ కాలుష్యాల పట్ల అప్రమత్తమవ్వాలి.

సంపాదకీయం

పార్లమెంటులో కుంభస్థలం కొట్టిన 'ఇండియా'



తెలకపల్లి రవి

నరేంద్రమోడీ మూడోసారి ప్రధాని అయ్యారనీ, ఏది ఏమైనా చివరకు బీజేపీ మాటకు తిరుగులేదనీ వాదించేవారికి పార్లమెంటు తొలి సమావేశాలే పెద్ద సమాధాన మిచ్చాయి.మారిన బలాబలాల పొందికతో లౌకిక ప్రజాస్వామిక శక్తులు నిలదొక్కుకుంటున్న తీరుకు అద్దం పట్టాయి.ఇప్పటికీ మతతత్వ నిరంకుశ రాజకీయాల సవాలు తొలగిపోయిం దని కాదు గాని ప్రతిఘటించే ప్రతిపక్షశక్తులు కూడా ప్రభావశీలంగా అవతరించాయనే వాస్తవం అందరూ అంగీకరించక తప్పలేదు. గతంలో కేవలం అవహేళనలకు గురవుతూ వచ్చిన కాంగ్రెస్ నాయకుడు ప్రస్తుత ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తనదైన శైలిలో చేసిన ప్రసంగంపై చర్చ ఇందుకు సంకేతమైంది.ఆ ప్రసంగంలో ఇతరాంశాలు అలా వుంచి హిందూత్వకు మోడీత్వను జోడు చేసి బీజేపీ సాగిస్తున్న మాయ నాటకం బదాబదలైంది. మొదటి సమావేశాల్లో, మొదటి ప్రసంగంలోనే నేరుగా ఈ మత రాజకీయాలపై చర్చ మొదలవుతుందని రాజకీయ పరిశీలకులు కూడా ఊహించలేదని చెప్పాలి. ప్రజల తీర్పులోనే అంతర్లీనంగా మత రాజకీయాలు అసహనాలపై విముఖత స్పష్టమైంది గనక రాహుల్ వాటిని ప్రస్తావించడంపై రభస చేయాలనుకున్న బీజేపీ ఎత్తుగడలు కూడా ఫలించలేదు. కొన్ని పార్టీలు తమ అస్తిత్వం కోసం బీజేపీతో చేతులు కలిపినా, రకరకాల కారణాలతో బడా మీడియా మోడీకే జై కొట్టినా ఈ రాజకీయాల వల్ల ముప్పును ప్రజలు అర్థం చేసుకున్నారు గనకే ఎన్నికల్లో మెజార్టీ నిరాకరించారు. ఆ కారణంగానే సభలో వచ్చిన విమర్శలను మతకోణంలోకి మళ్లించే దుస్సాహసం బీజేపీ చేయలేకపోయింది. కొంతమంది నాయకులు వరుసగా ట్వీట్లు పెట్టి ఆ ప్రయత్నం చేసినా ఫలితం రాలేదు. దాంతో బడా మీడియా కూడా వెనక్కు తగ్గింది. లేకపోతే ఈ దేశంలో మరో విధమైన చర్చ జరిగివుండేదనడంలో సందేహం లేదు. కీలక రాజకీయ కథనం(నారేటివ్) మారిందనడానికి ఇదే నిదర్శనం. అయితే అదే సమయంలో మతభావాలను రెచ్చగొట్టే శక్తులను తక్కువ అంచనా వేయడం కూడా పొరబాట వుతుంది. ఎందుకంటే తర్కంతో, సత్యంతో నిమిత్తం లేని మోసపూరిత రాజకీయం వారిది. ఇలా అన్నారట, అలా చేశారట, ఇదే జరిగిందట ఇలాంటి ప్రచారాలను తప్పుడు పద్ధతిలో ముందుకు తెచ్చి దావానలంలా వ్యాప్తి చేసే ముప్పు ఎప్పుడూ పొంచి వుంటుంది. పార్లమెంటు సాక్షిగా ప్రధాని మోడీ చేసిన విఫలయత్నం అదే. రాజ్యసభ చైర్మన్ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ మరింత బాహాటంగా ఆ పని చేయడం కూడా గమనించవచ్చు. దక్షిణ భారతంలో బీజేపీకి అంత బలం లేదు గనక మతతత్వ రాజకీయాలను ఎదుర్కోవడం పెద్ద సవాలు కాదన్నట్టు కొందరు మాట్లాడుతుంటారు. కాని ఒకప్పుడు ఉత్తరాదిలో కాంగ్రెస్ బలహీనపడినప్పుడు దక్షిణాది సీట్లు ఆదుకున్నట్టే ఇప్పుడు బీజేపీ కూడా ఈ సీట్లతోనే అధికారం నిలబెట్టుకోగలిగిందని గుర్తు చేసుకుంటే ఇక్కడా ఆ సవాలు తీవ్రంగానే వుందని తెలుస్తుంది.కనుకనే సభలోపలా, వెలుపలా ఉత్తర దక్షిణాలతో నిమిత్తంలేకుండా మత రాజకీయాలను అందులోనూ హిందూత్వ పేరుతో దేశంలోని పెద్ద మతానుయాయులను పక్కదోవపట్టించే కుటిల రాజకీయా లను నిశితంగా ఎదుర్కోవడం నిరంతర కర్తవ్యంగానే వుంటుంది. పార్లమెంటులో జరిగిందదే. హిందూత్వ, హిందూ మతం ఒకటి కాదనేది ఈ చర్చలో కీలక సారాంశం.



> **రాజ్యాంగ సైద్ధాంతిక కోణాల్లో చూస్తే రాజ్యసభలో సంఘర్షణ తీవ్రత మీడియాలో అంతగా ప్రతిబింబించలేదంటే చైర్మన్ వైఖరి ఒక కారణం. అసలే స్వంత బలంలేని ఆ సభలో పరిస్థితిని ప్రచారంలోకి రానివ్వకూడదనే బీజేపీ వ్యూహం రెండవ కారణం. మతతత్వం, నిరంకుశత్వం కార్పొరేట్ ప్రయోజనాలను కలబోసిన బీజేపీపై విమర్శలకు రాజకీయ సమాధానం ఇవ్వకుండా కాంగ్రెస్‌పైనా, గాంధీ కుటుంబంపైనా దాడితో సరిపెట్టడం ఆ వ్యూహంలో భాగమే. రాహుల్‌వి పిల్లచేష్టలంటూ తీసిపారేసేందుకు మోడీ చేసిన ప్రయత్నం అలాంటిదే. గతంలోవలె అది పనిచేయక పోవడమే ఈసారి ప్రత్యేకత.అసలు రాహుల్‌గాంధీ మాట్లాడుతుంటే అడ్డుకోవడానికి మోడీ లేవాల్సిరావడమే వింత.**

రెండూ ఒకటి కాదు

మతాల పుట్టుక, పరిణామం చర్చ సుదీర్ఘమైంది. ఇక్కడ రాజకీయ కోణం మాత్రం చూద్దాం. హిందూమతం ప్రాథమికంగా అహింసకూ, సత్యానికి ప్రతీక అనేది రాహుల్‌గాంధీ లేవనెత్తిన వాదన. మీరు ప్రచారం చేసే ద్వేషం, అసహనం హిందూ మత స్వభావానికే విరుద్ధమని చెప్పడానికి ప్రయత్నించారు. తమను తాము హిందువులుగా చెప్పుకునేవారు ద్వేషం పెంచుతున్నారని ఆయన అన్నది బీజేపీ,ఆరెస్సెస్ గురించి అని అందరికీ తెలుసు. అన్ని మతాలు కూడా అహింస వద్దనే చెబుతాయంటూ ఆయన సిక్కు,ఇస్లాం,క్రైస్తవ మతాలను ప్రస్తావించారు. ఈశ్వరుడు త్రిశూలం ధరించడంగాక వెనక భాగంలో వుంటుందని చెప్పారు. ఇందుకోసం ఒక చిత్రాన్ని ప్రదర్శించారు.ఈ విధంగా చిత్రాలు, ప్లకార్డులు సభలో చూపడం నిబంధనలకు విరుద్ధమని స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం పెట్టారు. దాంతో రాహుల్‌గాంధీ శివ్‌జీ చిత్రం చూపకూడదా? అని ఎదురు ప్రశ్నవేయడంతో స్పీకర్ ఇరకాటంలో పడిపోయారు. చూపకూడదని చెబితే బీజేపీ రాజకీయాలకు కష్టం. అదొక్కటి చూపి ఇతర మతాలవి చూపకూడదని చెప్పడం కుదరదు.ఈ చిక్కుముడి నుంచి బయట పడటానికే మోడీ దేశంలో వున్న కోట్లాది మంది హిందువులను ఆవమానించారనే పల్లవితో సభను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో బీజేపీ సభ్యులు తప్ప ఇతరులు గొంతు కలిపే అవకాశం లేనట్టే కనిపించింది.

సభలో ఎన్డీయేతో ఇంచుమించు ఢీ కొట్టగల బలం సంపాదించుకున్న ఇండియా వేదిక సభ్యులు కూడా వెనక్కు తగ్గ కుండా తలపడ్డారు. ప్రతిపక్షం పీకనొక్కేసి ఇష్టానుసారం సభలో విద్వేష ప్రసంగాలు సాగించిన గత పరిస్థితికి ఇది పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపించింది. బీజేపీ-అరెస్సెస్‌లను రాజకీయంగా విమర్శిస్తే మొత్తం హిందూ సమాజాన్ని అన్నట్టు కాదనేది మొదటి రోజునే గట్టిగా చర్చ జరగడం విశేషం. ఆ తప్పు వాదనే ఆరెస్సెస్,సంఘ్ పరివార్ ఆయువు పట్టు. ఇతర మతాల్లా హిందూమతం మిలిటెంటు మతం కాదనేది వారి ఫిర్యాదు. ఆ విధంగానే గోల్వాల్కర్, సావర్కార్ వంటివారు హిందూత్వ సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. సావర్కార్ ప్రయోగించిన హిందూత్వనూ ఆలస్యంగానైనా నేరుగా బీజేపీనెత్తిన ఎత్తుకుంది. వివేకానందుడు, అరవిందుడు వంటివారెవరూ ఈ పదాన్ని గానీ, ఈ వాదనలను గానీ సమర్థించిన దాఖలాలు లేవు. మోడీ నాయకత్వంలో మొదట గుజరాత్ మారణకాండ తర్వాత వరస విజయాలు సాధించిన బీజేపీ కార్పొరేట్ ఇండియా మద్దతుతో ఆయన్ను ప్రధానిని చేసింది గనక హిందూత్వ ఆరెస్సెస్ తెరచాటు నుంచి సూటిగా బయటకొచ్చి దిశానిర్దేశం మొదలుపెట్టింది.

వైసీపీ, టీడీపీ, బీఆర్ఎస్ వంటిపార్టీల నాయకులు, కొన్నిసార్లు దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతలు కూడా హిందూత్వ అనే మాటను రాజకీయ ప్రయోగంగా వాడటం చూశాం. బడా మీడియా కూడా దానికి కారణమైంది. ఇప్పుడా వైరుధ్యం ప్రహసనం పార్లమెంటు సాక్షిగా బద్దలు కావడం స్వాగతించదగిన పరిణామం. కనీసం విద్యాధికులు తమను తాము లౌకిక వాదులుగా పరిగణించుకునే వారెవరైనా దీన్ని హర్షిస్తారని ఆశించాలి. కాని రాజ్యసభలో ఇందుకు పూర్తి భిన్నమైన మాటలు విన్నాం, స్పీకర్ బిర్లాకు వున్నపాటి సంకోచం లేకుండా చైర్మన్ జగదీప్ ధన్‌కర్ వ్యవహరించడమే ఇందుకు కారణం. రాజ్యాంగ సైద్ధాంతిక కోణాల్లో చూస్తే రాజ్యసభలో సంఘర్షణ తీవ్రత మీడియాలో అంతగా ప్రతిబింబించలేదంటే చైర్మన్ వైఖరి ఒక కారణం. అసలే స్వంత బలంలేని ఆ సభలో పరిస్థితిని ప్రచారంలోకి రానివ్వకూడదనే బీజేపీ వ్యూహం రెండవ కారణం. మతతత్వం, నిరంకుశత్వం కార్పొరేట్ ప్రయోజనాలను కలబోసిన బీజేపీపై విమర్శలకు రాజకీయ సమాధానం ఇవ్వకుండా కాంగ్రెస్‌పైనా, గాంధీ కుటుంబంపైనా దాడితో సరిపెట్టడం ఆ వ్యూహంలో భాగమే. రాహుల్‌వి పిల్లచేష్టలంటూ తీసిపారేసేందుకు మోడీ చేసిన ప్రయత్నం అలాంటిదే. గతంలోవలె అది పనిచేయక పోవడమే ఈసారి ప్రత్యేకత.అసలు రాహుల్‌గాంధీ మాట్లాడుతుంటే అడ్డుకోవడానికి మోడీ లేవాల్సిరావడమే వింత. మోడీ జీవ పదార్థం కాదు, పరమాత్మ నేరుగా మోడీ ఆత్మతో మాట్లాడతారని ఎద్దేవా చేసే పరిస్థితి వస్తుందని గతంలో ఎవరూ అనుకోలేదు. ఇదేదో మోడీ, రాహుల్ వ్యక్తిగత స్పర్థ అన్నట్టు చిత్రించే రాతలు కూడా కొన్ని మీడియాలో వచ్చాయి. కానీ అవేవీ కూడా నిలబడలేదు. సభలో వామపక్ష సభ్యులు,సమాజ్‌వాది, తృణమూల్ పార్టీల ఎంపీలు కూడా బీజేపీని తీవ్రంగా నిలవరించగలిగారు.

ఏకలవ్య చైర్మన్ విపరీతాలు

రాజ్యసభలోనూ మణిపూర్ మంటలు, నీట్ కుంభకోణం వంటి అంశాలపై చర్చ కోరిన ప్రతిపక్షానికి అవకాశం నిరాకరించడమే గాక పూర్తిస్థాయిలో మోడీ కీర్తనకు చైర్మన్ జగదీప్ ధన్‌కర్ సిద్ధమయ్యారు. మొదట చర్చను ప్రారంభించిన ఖర్గే నీట్ కల్లోలంపై మాట్లాడుతూ అన్ని వ్యవస్థలను ఒక సంస్థ గుప్పిట్లో పెట్టుకున్నదని, ఆరెస్సెస్-బీజేపీ కలిసి వాటిని నాశనం చేశాయని విమర్శించినపుడు కూడా చైర్మన్ రంగంలోకి దిగారు. 'ఏదైనా ఒక సంస్థలో వుండటం నేరమా? ఆరెస్సెస్ దేశం కోసం పనిచేసే సంస్థ. దానికి అంతర్జాతీయంగా ప్రతిష్ట వుంది' అని కీర్తించడంతో సభలో నిరసనలు మార్మోగాయి. రెండు రోజుల తర్వాత అదే ధన్‌కర్ ఆ సంస్థపై తన భక్తి ప్రతిపత్తిని మరింత బాహాటంగా చెప్పుకున్నారు. సభా నాయకుడుగా నూతనంగా నియమితుడైన జేపీ నడ్డా మాట్లాడుతుంటే చైర్మన్ తన భక్తిని ఆపుకోలేక మధ్యలో జోక్యం చేసుకున్నారు. 'నడ్డాజీ మీకన్నా పాతికేళ్ల ముందే, పాతికేళ్ల నుంచి నేను ఆరెస్సెస్ ఏకలవ్య శిష్యుడిగా వున్నాను' అని ప్రకటించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాక తాను ఆ వైపు వెళ్లానని, అప్పటివరకూ ఆలస్యం జరిగినందుకు విచారించానని, ఆరెస్సెస్ నాయకులు తనకు రుషితుల్యుల్లా కనిపిస్తారని కూడా గొప్పగా చెప్పుకున్నారు. అంకిత భావం గల దేశభక్తి సంస్థగా ఆరెస్సెస్‌ను అభివర్ణించారు. వ్యక్తిగతంగా ధన్‌కర్ ఆరెస్సెస్ భక్తుడవడం వేరే విషయం..కానీ రాజ్యాంగ పదవిలో వుండి ఒక సంస్థపై అంతగా పక్షపాతం ప్రకటించడం,విమర్శలు చేయొద్దని ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం మాత్రం ఆ స్థానానికీ సభకూ తగని పని. 'మీరు ఆరెస్సెస్ భజన మానుకోవాలని' ఖర్గే వ్యాఖ్యా నించారు. చివరగా మోడీ సమాధానం సమయంలో నిరసన తెలుపుతూ వాకౌట్ చేసిన ప్రతిపక్షంపై ఆయన అధికారపార్టీ భాషలో విరుచుకు పడ్డారు. ప్రతిపక్షాల వాకౌట్ తనను మోడీని మాత్రమే గాక రాజ్యాంగాన్ని అవమానించిందన్నారు! ఇంతకన్నా రాజ్యాంగానికి అవమానం వుండదంటూ వాకౌట్‌ను తీవ్రభాషలో ఖండించారు. రాజ్యాంగం అంటే ఏదో చేతుల్లో పట్టుకునేది కాదు, జీవన విధానమంటూ ఉక్రోషం వెలిబుచ్చారు. అంతకుముందు జరిగిన చర్చను కూడా దృష్టిలో పెట్టుకుని ఖర్గే, ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదంటూ ప్రకటించిన సందర్భాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. మొత్తంపైన అటు లోక్‌సభలో మత విద్వేషాలపై చర్చ, ఇటు రాజ్యసభలో రాజ్యాంగ విలువలు ఆరెస్సెస్ పాత్రపై చర్చ ప్రజలిచ్చిన తీర్పుకు సరైన కొనసాగింపు అనే చెప్పాలి. ప్రాంతీయ పాక్షిక రాజకీయా ల్లోనే తలమునకలవుతూ దేశానికి ప్రజాస్వా మ్యానికి సంబంధించిన విశాల అంశాలను విస్మరిస్తున్న నాయకులు, పార్టీలూ కూడా కళ్లు తెరవాలి. ■

> **సభలో ఎన్డీయేతో ఇంచుమించు ఢీ కొట్టగల బలం సంపాదించుకున్న ఇండియా వేదిక సభ్యులు కూడా వెనక్కు తగ్గ కుండా తలపడ్డారు. ప్రతిపక్షం పీకనొక్కేసి ఇష్టానుసారం సభలో విద్వేష ప్రసంగాలు సాగించిన గత పరిస్థితికి ఇది పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపించింది. బీజేపీ-అరెస్సెస్‌లను రాజకీయంగా విమర్శిస్తే మొత్తం హిందూ సమాజాన్ని అన్నట్టు కాదనేది మొదటి రోజునే గట్టిగా చర్చ జరగడం విశేషం. ఆ తప్పు వాదనే ఆరెస్సెస్,సంఘ్ పరివార్ ఆయువు పట్టు. ఇతర మతాల్లా హిందూమతం మిలిటెంటు మతం కాదనేది వారి ఫిర్యాదు. ఆ విధంగానే గోల్వాల్కర్, సావర్కార్ వంటివారు హిందూత్వ సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. సావర్కార్ ప్రయోగించిన హిందూత్వనూ ఆలస్యంగానైనా నేరుగా బీజేపీనెత్తిన ఎత్తుకుంది.**

బైక్ పెట్టారా?.. బాదుడే..!

'సెల్‌ఫోన్ కరాబైంది. రిపేర్ చేయించుకుని ఫోన్‌కు కొత్త పౌచ్ వేయించుకుని వద్దాం... అలాగే టెంపర్ గ్లాస్ కూడా వేయించాలి. ఎక్కడికి పోదాం' అని ఎవరి నడిగినా టక్కున చెప్పే సమాధానం అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్. అది పానీపూరికి, బ్రెడ్ అమ్లెట్‌కు కూడా బాగా ఫేమస్. వాటిని కూడా లాగించే యెచ్చు...పదా అని ఎగేసుకుని పోయారనుకో, తస్మాత్ జాగ్రత్త. ఎందుకంటారా? అక్కడ పార్కింగ్ లేదు. కొండంతా రాగం తీసి... బొంగురు గొంతేసుకుని పాట పాడావు. పార్కింగ్ లేదని చెప్పడం కూడా ఓ సమస్యా. ఏం చెబుతున్నావ్, అది చెప్పడానికేనా? టైమ్ వేస్టని చికాకు పడేరు. అక్కడే ఉంది కిటుకు. జగదీష్ మార్కెట్‌లో అన్ని రకాల రిపేర్లు, దో నెంబర్ దందా కూడా నడుస్తుంది. రాష్ట్ర నలుమూలల నుంచి వేల మంది అక్కడికి వస్తుంటారు. ఆ పెద్ద మార్కెట్‌కు పార్కింగ్ లేదు. బైక్ పార్కు చేయలంటే పెద్ద యుద్ధంచేయాలే. ఏదో ఒక సందులో బండిని ఇరికించి సెల్‌ఫోన్ రిపేర్ షాప్‌కు వెళ్లావే అనుకో అప్పటికే అక్కడ చాలామంది ఉంటారు. ఎప్పుడు రిపేర్ చేసుకుని బయపడాలా అని నీ పరేషాన్‌లో నీవుంటావు. అప్పుడు ఎంటరవుతారు మన పోలీస న్నలు. నో పార్కింగ్ ప్లేస్‌లో బైక్ ఉందని, బలవంతంగా ట్రాఫిక్ రికవరీ వాహనంలో ఎక్కించుకుని రయ్‌మని పోతారు. అప్పుడు నీ బీపీ రెండువందల బార్డర్ దాటుతది. ఏ పోలీస్‌స్టేషన్? అక్కడ తెలిసిన వారేవరైనా ఉన్నారా?, అప్పటికే బైక్‌పై చలాన్లు ఉన్నాయా? అడ్రస్ కనుక్కుని పోవడానికే టైమ్ కరిగిపోతుంది. అప్పుడు తెలుస్తుంది పార్కింగ్ విలువ. అక్కడ పార్కింగ్ లేదని జీహెచ్‌ఎంసీకి, ట్రాఫిక్ పోలీసులకు తెలుసు. అయినా ఏమీ చేయలేరు. దుకాణాలను మూయించే ధైర్యం లేదు. ప్రత్యా మ్నాయంగా పార్కింగ్ ఏర్పాటు చేసే సాహసం చేయరు. షాపు యజమానులను ఏమనరు. కానీ బైక్, కార్లపై తమ జులుం చూపిస్తారు. 'మీ టార్గెట్‌ను పూర్తి చేసుకోవడానికి మమ్మల్నెందుకు బ్రో.. టార్గెట్ చేస్తున్నారు' అని వాహనాదారులు వాపోతున్నారు.

- గుడిగ రఘు

నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా

రాజకీయాలు ఎప్పుడూ ఒకతీరున ఉండవు అని తరచుగా అందరూ అంటుంటారు. ఓడలు బండ్లు, బండ్లు ఓడలు కావడం రాజకీయాల్లోనే జరుగుతుంటుంది. ప్రధానంగా తెలంగాణలో ఇవి సర్వసాధారణమే. ఎమ్మెల్యేలు ఓడి ఎంపీలుగా గెలిచి చరిత్ర సృష్టించిన నేతలు సైతం ఉన్నారు. కాగా బీఆర్ఎస్ తాను ప్రవేశపెట్టిన విధానాన్నే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అమలుచేస్తుండటం గమనార్హం. మాజీ సీఎం కేసీఆర్ గతంలో టీడీపీని 'ఖతం' చేశారు. రాజకీయ చదరంగాన్ని రంజుగా నడిపించారు. అప్పట్లో ఇప్పటి సీఎం రేవంత్ టీడీపీ నేతగా ఉన్న ముచ్చట అందరికి ఎరుకేనాయే. కాగా ఇప్పుడు బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ గెలిచి సీఎం రేవంత్ అదే చదరంగం ఆటకు పావులు కదుపుతున్నాడు. 'నీవు నేర్పిన విద్యయే నిరజాక్షా' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తమ గంపలో కమ్మేసుకుంటున్నారు. ఇంకా ఆ గేమ్ నడుస్తూనే ఉంటుంది. ఇయ్యాల్నో, రేపో మరికొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి లైన్‌కట్టే అవకాశముందని తాజా పరిణామాలు చెప్పకనే చెబుతున్నయి. బీఆర్ఎస్‌కు ఇప్పుడు ముందు నుయ్యి..వెనుక గొయ్యిలా తయారైంది రాజకీయ పరిస్థితి. చెరపకురా చెడెదవు అన్న నానుడి అందరికీ తెలిసిందే కదా!

- బి. బసవపున్నయ్య

నిన్న అది తప్పు... నేడు ఒప్పా?

"పార్టీ ఫిరాయించే వారిని రాళ్లతో కొట్టండి. మరోసారీ ఎన్నికల్లో నిలబడితే ఓటుతో వారికి బుద్ధి చెప్పండి. అవసరాలకోసం, అధికారం కోసం, డబ్బుల కోసం పార్టీ మారడమంటే ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేయడమే. ప్రజలు ఏ లక్ష్యంతో ఎన్నుకున్నారో దాన్ని పక్కన పెట్టిన వారిని.. రీకాల్ చేసే అధికారం ప్రజలకుంటేనే ఫిరాయింపులు ఆగుతాయి. ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలోకి దూకడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ఫిరాయిపులను పూర్తిగా నిషేదించాలి" అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నినదించిన గొంతులు నేడు ఆదే బాట పడుతున్నాయి. మీ ఇంటికి మా ఇల్లెంత దూరమో... మా ఇంటికి మీ ఇల్లూ అంతే దూరముంటుందనే నానుడిని వంట పట్టించుకుంటున్నారు. మనం ఎంత వేగంగా బంతిని గోడకు కొడితే అంతే వేగంగా అది మనకు తగులుతుంది. మనకు తగిలేటప్పుడు ఏంచేయాలో చూద్దాం.. ముందు ఎదుటివాడిని ఎంతగట్టిగా కొట్టామనే దానిపైనే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ఫిజిక్స్‌లో దీన్నే చర్య, ప్రతి చర్య అంటారు. ప్రస్తుతం దేశంలోని రాజకీయపార్టీలు, నేతలు ఈ ఫార్ములానే దత్తత తీసుకున్నట్టనిపిస్తోంది. ఫిరాయింపులను గట్టిగా వ్యతిరేకించే కాంగ్రెస్ అధిష్టానం సైతం తెలంగాణ రాష్ట్రానికొచ్చేసరికి ప్లేటు ఫిరాయించిందనే అపవాదును మూటగట్టుకుంటున్నది. ఒక పార్టీ టికెట్ నుంచి గెలిచిన అభ్యర్థులు, మరో పార్టీలో చేరడం అనైతికమని అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు చేస్తున్నదేమిటో తెలంగాణ సమాజమే కాదు యావత్ దేశం గమనిస్తున్నది. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు... బీఆర్ఎస్ ఆడిన ఆటనే మేమాడు తున్నామని సమర్థింపులు, సన్నాయి నొక్కులు. వాళ్లాడింది తప్పుడు ఆటే... అలాగని మీరూ అదే ఆటాడుతారా? వాళ్లాడిన తొండాటకు విసిగెత్తిన తెలంగాణ ప్రజలు తట్టా బుట్టా సర్ది ఇంటికి సాగనంపారు. నిన్న అది తప్పయినప్పుడు... నేడు ఒప్పెలా అవుతుంది?

- ఊరగొండ మల్లేశం

నజర్

పిల్ల చేష్టలు

శేఖర్ ఆనందంతో గాల్లో తేలిపోతున్నాడు. అర్జెంటుగా కిలో స్వీటు తెచ్చాడు. ఇంటి చుట్టూ కనపడ్డ వారికి పంచాడు! ఇంట్లోకి వచ్చినా కాలు నిలవటం లేదు! అటూ ఇటూ తిరుగుతూ, ఇంట్లోని వస్తువులన్నీ అట్నుంచి ఇటూ, ఇట్నుంచి అటూ కదిలిస్తున్నాడు.

"శ్రీవారూ మీ ఆనందాన్ని కొంచెం అదుపులో పెట్టుకోండి. మీరు ఇలా సామాన్ల ప్లేసులు మార్చకండి! ఏవి ఎక్కడున్నాయో నేను వెదుక్కోవాల్సి వస్తుంది!" అన్నది లక్ష్మి నవ్వుతూ.

"ఇండియా కప్పు కొట్టినప్పటి నుండి నాన్న పిచ్చ హ్యాపీగా ఉన్నాడమ్మా!" అన్నాడు బంటి ఎగిరి గంతులు వేస్తూ.

"ఇండియా! అంటావేంట్రా! భారత్ అనాలి" అన్నాడు శేఖర్.

"రెండూ ఒకటే కదా!" అన్నాడు బంటి మళ్లీ గంతులు వేస్తూ.

"రెండూ ఒకటే కాదు! మన దేశం భారత్! నీకు ఎంత చెప్పినా తెలియటం లేదు! పిల్ల వెధవా! అన్నీ పిల్ల చేష్టలే!" అన్నాడు శేఖర్ చిరాకుగా.

"పిల్ల చేష్టలు చూసి పెద్దవాళ్లు ఆనందించాలి! కాని చిరాకు పడతారేం!" అన్నది లక్ష్మి.

"నీకు తెలియదు! లక్ష్మీ! పిల్ల చేష్టలు దేశానికి చాలా ప్రమాదం!" అన్నాడు శేఖర్ గంభీరంగా.

"సర్లెండి! ఇండియా అదే భారత్ ఫైనల్లో గెలిచిన రోజు కన్నా ఈ రోజే ఎక్కువ ఆనందంగా కనబడుతున్నారు! ఏమిటీ విశేషం!" కుతూహలంగా అడిగింది లక్ష్మి.

"అదీ అలా అడుగు! భారతజట్టును ప్రధాని ఎంతో ప్రత్యేకంగా అభినందించారు! నీకు తెలుసా? ఎంతో విలువైన తన సమయాన్ని రెండు గంటల పాటు క్రికెట్ ప్రపంచ ఛాంపియన్లతో గడిపారు! నెహ్రూ ఎప్పుడైనా, రెండు నిమిషాలైనా క్రికెటర్లతో గడపలేదు! అందుకే నెహ్రూ వల్ల ఈ దేశానికి ఎంతో నష్టం జరిగింది!" అన్నాడు శేఖర్.

"చాచా నెహ్రూ కాలంలో మనకు ప్రపంచకప్పు రాలేదు కద నాన్నా!" అన్నాడు బంటిగాడు అమాయకంగా.

"నోర్ముయ్! పిల్ల చేష్టలు చేస్తున్నావు!" అన్నాడు శేఖర్ కోపంగా.

"సర్లెండి! రెండు గంటల పాటు క్రికెటర్లతో ప్రధాని ఏం చేశారండి!" కుతూహలంగా అడిగింది లక్ష్మి.

"క్రికెటర్లు ప్రపంచకప్ ఎలా సాధించారో ఒక్కొక్కరినీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు! ప్రతి ఒక్కరి ఫీలింగ్స్ ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు! ఫైనల్లో గెలవటానికి ఏమి ప్రణాళికలు వేశావని రోహిత్‌నూ, టోర్నమెంటులో అన్ని మ్యాచుల్లో సరిగ్గా ఆడనందున, ఫైనల్‌కి ఎలా ప్రిపేర్ అయ్యావని విరాట్‌ను ప్రత్యేకంగా అడిగారు తెలుసా!" అన్నాడు గర్వంగా శేఖర్.

"కవర్ డ్రైవ్ అంత బాగా ఎలా ఆడతావని విరాట్‌ను మోడీ అడిగారా 'నాన్నా!" అన్నాడు బంటిగాడు.

"నువ్వు ఆగురా! అన్ని పిల్ల చేష్టలే! రెండు గంటల్లో ప్రధాని ఇంకా ఏం చేశారండీ" అడిగింది లక్ష్మి.

"ప్రపంచ ఛాంపియన్లతో కలిసి ఫొటోలు దిగారు! ఇక్కడో విషయం గుర్తించాలి! మోడీ స్వయంగా ప్రపంచకప్పును పట్టుకోలేదు! రోహిత్,ద్రావిడ్ చేతుల్లో కప్పును ఉంచి, వారిద్దరి చేతులను మోడీ పట్టుకున్నారు! వారే ప్రపంచ కప్పును సాధించారని, తాను నిమిత్త మాత్రుడనేనన్న సందేశం ఉంది! అదే ఇందిరాగాంధీ ఏం చేసిందో తెలుసా? కపిల్‌దేవ్ చేతుల్లోంచి ప్రపంచకప్ లాక్కుని ఫొటోలకు ఫోజులిచ్చింది! అందుకే ఇందిర నియంత! ఆమె అలా 1983లో కప్పు లాక్కోవడం వల్లే 2011 వరకు మనకు ప్రపంచకప్ రాలేదు తెలుసా!" అన్నాడు శేఖర్ గంభీరంగా.



"అయ్యో! కపిల్‌దేవ్ చేతుల్లోంచి ఇందిరాగాంధీ కప్పు లాక్కోలేదు! ఇందిరాగాంధీ చేతుల్లోకి మర్యాదగా, గౌరవంగా కపిల్‌దేవే కప్పును అందించాడు!" అన్నాడు బంటిగాడు తల బాదుకుంటూ.

"రేయ్ పిల్లవెధవా! నీలాంటి వాడు దేశానికి ప్రమాదం! అంటూ బంటిగాడిని కొట్టబోయాడు శేఖర్.

"ఆటలంటే, ఛాంపియన్లంటే ప్రధానికి ఎంత ప్రేమ?" అన్నది లక్ష్మి, బంటిగాడిని శేఖర్ బారిన పడకుండా కాపాడి.

"ఆటలంటే, ఛాంపియన్లంటే ప్రధానికి ఎంతో ప్రేమ! ప్రధానిది ఎంతో బాధ్యత గల సున్నిత హృదయం! మోడీ ప్రధాని కావటం ఈ దేశ ప్రజలు చేసుకున్న ఏడేడు, పద్నాలుగు జన్మల పుణ్యం" అన్నాడు శేఖర్ తన్మయంగా.

"మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడుతున్నారని మహిళా రెజ్లర్లు, పురుష రెజ్లర్లు ఢిల్లీ వీధుల్లో రోదిస్తూ నిరసనలు చేస్తే మోడీ స్పందించ లేదేం! సాక్షి మాలిక్ ఒలింపిక్ ఛాంపియను వెక్కివెక్కి ఏడుస్తూ, నేను రెజ్లింగ్ నుంచి తప్పుకుంటున్నానని ప్రకటిస్తే, మోడీజీ ఒక్క పది నిమిషాలు కేటాయించి ఆమెతో మాట్లాడలేదేం! ఆమె భారతీయురాలు కాదా!" అడిగింది లక్ష్మి.

గాల్లో తేలిపోతున్న శేఖర్ ఒక్కసారిగా నేలమీదికి దిగిపోయాడు.

"టోర్నమెంటు అసాంతం విఫలమైనపుడు, ఫైనల్‌లో నీ మానసిక స్థితి ఏమిటని విరాట్‌ను, మీడియా ముందు అడిగిన మోడీజీ, కనీసం నాలుగు గోడల మధ్యనైనా మహిళా రెజ్లర్లతో ఒక ఎంపీ వేధిస్తే, మీ మానసిక స్థితి ఏమిటని అడిగారా? భారతదేశానికి బంగారు పతకాలు తెచ్చిన బగారు తల్లులకి ప్రధానిగా నేను అండగా ఉన్నానని నాలుగు మాటలు చెప్పలేదేం!" అడిగింది లక్ష్మి.

శేఖర్ మాట్లాడలేదు.

"పదకొండు మంది క్రికెట్ ఆటగాళ్ల కోసం రెండు గంటలు తన విలువైన సమయాన్ని కేటాయిం చిన ప్రధానికి, వందలాది మందిని హత్య చేస్తుంటే, మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే, మీకు నేనున్నానని, ధైర్యం చెప్పేందుకు, మణిపూర్‌ను సందర్శించే సమయం దొరకటం లేదు!" అడిగింది లక్ష్మి.

"ప్రపంచ ఛాంపియన్లను అవమానిస్తున్నావ్!" అన్నాడు శేఖర్ ఆగ్రహంగా.

"దీనికేం తక్కువ లేదు! గత రెండు సం॥లు మణిపూర్ దగ్ధమైపోతుంటే, ఆ రాష్ట్రం పాకిస్థాన్‌లో ఉన్నట్టు వ్యవహరిస్తున్న మీరు! ఆ రాష్ట్ర ప్రజలను అవమానిస్తున్నారా లేక దేశంలో నుంచి బహిష్కరించారా?" నిలదీసింది! లక్ష్మి.

"ప్రపంచ ఛాంపియన్లను అభినందించొద్దా?" అన్నాడు శేఖర్ గొంతు పెగలుచుకుని.

"తప్పకుండా అభినందించాలి! ఏ ఆటలోనైనా ప్రపంచ ఛాంపియన్ అంటే అత్యున్నతం! దాంట్లో ఎవరూ తప్పుపట్టరు! కానీ మహిళా రెజ్లర్లను అవమానించినవాడి పుత్రరత్నానికి ఎంపీ టికెట్ ఇస్తారు! మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతుంటే పోలీసులతో కొట్టిస్తారు!అత్యున్నతమైన ఒలింపిక్ పథకాలను రోడ్డుపైన వదిలేసి, కన్నీళ్లతో కదిలిపోతుంటే, వారిని పలకరించే తీరిక ప్రధానికి లేదు!దేశంలో క్రికెట్ ఒక్కటేనా ఆట?"మళ్లీ నిలదీసింది లక్ష్మి.

శేఖర్ ఏదో చెప్పబోయాడు.

"ఒక పక్క ప్రపంచ ఛాంపియన్లతో మోడీ ఫొటోలు దిగుతుంటే మరో పక్క భోలే బాబా పాదధూళి కోసం వందకు పైగా పిల్లలు మహిళలు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు! దీనిపై ప్రధాని ఈరోజు వరకు స్పందించలేదేం! వారంతా పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ నుంచి వచ్చారా? రోహింగ్యాలా? అచ్చమైన హిందువులే కదా! వారి పట్ల ప్రధానికి బాధ్యత లేదా?" ప్రశ్నించింది లక్ష్మి.

"ఈవెంట్ ఆర్గనైజర్ల మీద ఎఫ్ఐఆర్ బుక్ చేయించారు కదా!" ధైర్యంగా అన్నాడు శేఖర్.

"ఇదిగో ఇదే పిల్ల చేష్టలు! పిల్లలకు బాధ్యత తెలియదు! కాబట్టి వారేదో మాట్లాడుకుంటారు! కానీ మీకు బాధ్యత ఉంది! గత పదేండ్లుగా అధికారంలో ఉన్నారు! కానీ ఈ దేశంలో ప్రతి సమస్యకి అరవై ఏండ్ల కింద చనిపోయిన నెహ్రూ, నలభై ఏండ్ల కింద చనిపోయిన ఇందిరా గాంధీలదే బాధ్యత అంటారు! గత పదేండ్లలో మీరు ఏం వెలగబెట్టారో చెప్పకుండా, హోంవర్క్ ఎందుకు చేయలేదంటే, నా పెన్సిల్‌ని ఎవడో కొట్టేశాడని స్కూలు పిల్లలు చెప్పినట్టుంది! అందుకే మీరు పిల్లచేష్టలు మాని బాధ్యతతో మెలగండి' అన్నది లక్ష్మి.

- ఉషాకిరణ్

చర్చలే మార్గం...



(మొదటిపేజీ తరువాయి)

జరిగిన సమావేశం రెండు గంటలకుపైగా సాగింది. షెడ్యూల్ 9,10లోని అంశాలపైన్నే ప్రధానంగా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలను పరిష్కరించు కోవాలని ఇరువురు ముఖ్యమంత్రులు నిర్ణయించారు. పదేండ్లుగా కొలిక్కిరాని వివాదాలను చర్చల ద్వారా, పట్టు విడుపులతో పరిష్కరించుకోవాలని సమావేశంలో ఇరుపక్షాలు అంగీకరించినట్టు సమాచారం. నీటి పంపిణీపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్‌రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం.

ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఏపీ కోరినట్టు తెలుస్తోంది. అయితే అందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరస్కరించారని సమాచారం ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకెళ్లేందుకు అధికారులు, మంత్రులు, అనంతరం ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. చర్చల్లో తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏపీ నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, జనార్ధ న్‌రెడ్డి, కందుల దుర్గేశ్‌తో పాటు ఇరు రాష్ట్రాల సీఎస్‌లు శాంతి కుమారి, నీరబ్ కుమార్‌తోపాటు పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మూడు కమిటీలు

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల(సీఎస్) స్థాయి ఉన్నతాధికారులతో 'త్రీమెన్ కమిటీ'ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. రెండు వారాల్లో ఉన్నత స్థాయి అధికారుల కమిటీ సమావేశమై వారి స్థాయిలో ఆయా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తుందని చెప్పారు. ఉన్నతస్థాయి అధికారుల కమిటీ కూడా పరిష్కారం చూపలేని మిగిలిన అంశాలను ఇరు రాష్ట్రాల మంత్రుల కమిటీ దృష్టి సారిస్తున్నదని చెప్పారు. మంత్రుల స్థాయిలో పరిష్కారం కనుగొన్న సమస్యలకు ముఖ్యమంత్రులు ఆమోద ముద్రవేస్తారని అన్నారు. తెగని అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులే రంగంలోకి దిగి సరైన పరిష్కార మార్గాలు కనుగొనాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు వివరించారు. వీటితోపాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి పని చేయాలని సూత్రప్రాయంగా అంగీకరించామన్నారు. యాంటీ నార్కోటిక్ అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అడిషనల్ డీజీ స్థాయి అధికారితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నదని తెలిపారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించి సామాన్య ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఈ రెండు అంశాల్లో ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలనీ, వాటిని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు.

దీంతో రెండు రాష్ట్రాల ప్రజలను కాపాడుకునేందుకు అడిషనల్ డీజీ స్థాయిలో రెండు రాష్ట్రాల్లో కమిటీ ఏర్పాటు చేయాలనీ, సమన్వయంతో పని చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. విభజన సమస్యలపై త్వరితగతిన చర్చించుకునేందుకు సీఎం స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ఏపీ మంత్రి సత్యప్రసాద్ చెప్పారు. ఇప్పటికిప్పుడే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తాము భావించలేదన్నారు. రెండు వారాల్లో మరోసారి సమావేశం కానున్నట్టు చెప్పారు. అధికారుల కమిటీలో పరిష్కారం కానీ అంశాలను మంత్రుల కమిటీ ఏర్పాటు తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. అక్కడ కూడా వీలుకాకపోతే సీఎంల స్థాయిలో చర్చించుకోవాలని భావించామన్నారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ క్రైమ్ నియంత్రణకు రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు కో ఆర్డినేషన్‌తో పని చేయాలన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన సమస్యలు పరిష్కారం కోసం ఏపీ సీఎం చంద్రబాబు లేఖ పంపారని గుర్తు చేశారు. అందరి సలహాలు తీసుకుని చర్చించామన్నారు. డ్రగ్స్‌పై కేబినెట్ సబ్ కమిటీ ఏపీలో ఏర్పాటుచేశామన్నారు.

నిమ్స్ ప్రొఫెసర్ ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్‌లో అనస్థీషియా విభాగం అడిషనల్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని బ్రాహ్మణివాడలో శుక్రవారం జరిగింది. బేగంపేట్ ఎస్ఐ జయచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. నిమ్స్ అనస్థీషియా విభాగంలో అడిషనల్ ప్రొఫెసర్ ప్రాచీకార్(46) భర్త డాక్టర్ దీపక్, కుమారుడితో కలిసి బేగంపేట బ్రాహ్మణివాడలో నివాసముంటున్నారు. డాక్టర్ దీపక్ నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో వైద్యులుగా కొనసాగుతున్నారు. చాలా కాలం బ్రాహ్మణ వాడలో ఉన్న వీరు మూసాపేట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేసి నెల కిందటే అక్కడికి మారారు. ప్రాచీకార్ రోజు మాదిరిగానే గురువారం మూసాపేట్ నుంచి నిమ్స్‌కు వెళ్లారు. విధులు ముగించుకున్న తర్వాత కారులో బేగంపేటలోని తమ పాత ఇంటికి వెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి ఆమె ఇంట్లోనే అనస్థీషియా మత్తును అధిక మోతాదులో ఇంజక్షన్ రూపంలో వేసుకున్నారు. స్పృహ కోల్పోగా.. కుటుంబ సభ్యులు గమనించి నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. కుటుంబ సభ్యులకు విచారించగా.. ఆమె ఆత్మహత్య చేసుకోవాల్సినంత పెద్ద సమస్యలు ఏమీ లేవని తెలిపారు.

డ్యూటీలో ఉన్న సమయంలో భర్తతో ఫోన్‌లో మాట్లాడినట్టు తెలిసింది. అయితే, ఆమె విధులు ముగించుకుని నేరుగా కొత్త ఇంటికి వెళ్లకుండా పాత ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకోవడం వెనుక కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. దర్యాప్తులో ఉంది.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా

నేడు ఇందిరాపార్కు వద్ద ఐప్సో ధర్నా



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్‌వో) ఆదివారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం హైదరాబాద్‌లో ఐప్సో నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐప్సో నగర కార్యదర్శి జేకే శ్రీనివాస్ తెలిపారు. నిరసన ధర్నాలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆమ్‌ఆద్మీ రాష్ట్ర అధ్యక్షులు దిడ్డి సుధాకర్, కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

డబ్బిచ్చుకో.. ఆర్డర్ పుచ్చుకో..!

ఉత్తర్వులు ఇచ్చేందుకు రూ.50 వేలు లంచం

- మినీ అంగన్‌వాడీల అప్‌గ్రేడేషన్‌లో చేతివాటం
- మినీలను అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేసిన మినీ అంగన్‌వాడీలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించింది. వీరిని అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్డర్‌లు ఇచ్చింది. కానీ, అంగన్‌వాడీ టీచర్‌గా ఆర్డర్ ఇవ్వాలంటే ముడుపులు ముట్టజెప్పాలని కొంతమంది ప్రాజెక్టు అధికారులు అడుగుతున్నట్టు తెలిసింది. నెలల కొద్దిగా ఆర్డర్ కాపీలను సీడీపీవో (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారి) దగ్గరే ఉన్నా.. ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. అయితే ఈ వ్యవహారం బయటకి పొక్కడంతో సీడీపీఓలు హుటాహుటిన ఆర్డర్ కాపీలు అందజేశారు. అయితే ఈ వ్యవహారంలో అంగన్‌వాడీల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసిన డబ్బులు, దానికి కారణమైన బాధ్యులపై విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సంఘాలు కోరుతున్నాయి.

ప్రభుత్వం రాష్ట్రంలో 4వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేసి అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చింది. అందులో రంగారెడ్డి జిల్లాలో 1600 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ సమారు 1380 మంది అంగన్‌వాడీ టీచర్లు ఉండగా, 220 మంది మినీ అంగన్‌వాడీలు ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వీరిని అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించింది. మినీ అంగన్‌వాడీలకు టీచర్లుగా ఆర్డర్ కాపీలు ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసింది. దాంతో ఎన్నో ఏండ్లుగా అంగన్‌వాడీ ఆయాల వేతనంతో కొనసాగుతున్న మినీ అంగన్‌వాడీలకు కొంత ఊరట లభించింది. మినీ అంగన్‌వాడీ టీచర్లు ఈ ఆర్డర్ పత్రాలతో ఇకపై అంగన్‌వాడీ టీచర్ల మాదిరిగానే రూ.13,750 వేతనం అందుకోనున్నారు. అయితే, వీరికి ఆర్డర్ పత్రాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం సీడీపీవోలకు అప్పగించింది. ఇక్కడే అధికారులు చేతివాటం చూపుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్డర్ కాపీ తీసుకోవాలంటే రూ.50 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారని సమాచారం.

రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ ప్రాజెక్టు పరిధిలో ఓ మినీ అంగన్‌వాడీ వర్కర్ ఆర్డర్ కాపీ కోసం సంబంధిత అధికారిని సంప్రదించారు. ఆ అధికారి నెలల తరబడిగా మాట దాట వేస్తున్నారు. పదే పదే అడగడంతో ఆ అధికారి 'కొంత మంది అధికారులు, ప్రజా ప్రతినిధులకు డబ్బులు ఇవ్వాల్సి వస్తోంది. డబ్బులు ఇచ్చి ఆర్డర్ కాపీ తీసుపోండి..' అని అడిగినట్టు ఆ అంగన్‌వాడీ వర్కర్ ఆవేదన వ్యక్తం చేశారు.

షాద్‌నగర్‌లో 54 మంది మినీ అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ టీచర్లుగా ఆర్డర్ కాపీ ఇవ్వాల్సి ఉంది. ఒక్కో ఆర్డర్ కాపీకి రూ.50 వేల చొప్పున వసూలు చేసినా ఈ ఒక్క ప్రాజెక్టు పరిధిలోనే సుమారు రూ.27 లక్షలు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ లెక్కన జిల్లాలో 220 ఆర్డర్ కాపీలకుగానూ సుమారు రూ.కోటి పైచిలుకు వసూళ్లు జరిగినట్టు సమాచారం. అయితే ఈ విషయం బయటకు పొక్కడంతో అధికారులు హుటాహుటిన కొన్ని ప్రాజెక్టుల్లో మినీ అంగన్‌వాడీలకు ఆర్డర్ కాపీలు అందజేశారు. శేరిలింగంపల్లి, ఆమనగల్ ప్రాజెక్టు పరిధిలో ఆయా అధికారులు మినీ అంగన్‌వాడీల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అంగన్‌వాడీలు ఆరోపించారు. అయితే ఈ ప్రక్రియ మొత్తంలో జరిగిన అక్రమ వసూళ్లపై విచారణ జరిపి చేతివాటం చూపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ యూనియన్స్ కోరుతున్నాయి.

అంగన్‌వాడీలకు వేధింపులు సరికాదు



మినీ అంగన్‌వాడీలకు ప్రభుత్వం జారీ చేసిన ఆర్డర్ కాపీలు ఇవ్వాలి. ఆర్డర్ కాపీలకు డబ్బులు వసూలు చేయడం సరికాదు. ఉన్నతాధికారులు స్పందించి సీడీపీవోలపై చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ స్పందించి స్త్రీ- శిశు సంక్షేమ శాఖలో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

కవిత, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం

ఆర్డర్ కాపీల బాధ్యత సీడీపీవోలకు అప్పగించాం. ఆర్డర్ కాపీ ఇవ్వమంటే డబ్బులు అడుగుతున్నట్టు అంగన్‌వాడీల నుంచి ఇప్పటి వరకు ఫిర్యాదులు రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తాం. అలాంటివి ఏమైనా మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.

పద్మజారాణి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ అధికారి, రంగారెడ్డి జిల్లా

ఘనంగా ఆషాఢ బోనాల నిర్వహణ : మంత్రి కొండా సురేఖ

దేవాలయ కమిటీలకు ఉత్సవాల నిర్వహణ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నదని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దీనికోసం రూ.20 కోట్లు కేటాయించిందని తెలిపారు. జూలై ఏడు నుంచి ఆగస్టు నాల్గవ తేదీ వరకు బోనాల ఉత్సవాలు జరుగుతాయనీ, ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశాబ్ది ఉత్సవాలు-2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖలు, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఈ ఆదివారం గోల్కొండ జగదాంబ మహంకాళి దేవాలయంలో బోనాలు, తొట్టెల, రథం ఊరేగింపు, మెట్ల పూజ, సికింద్రా బాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవంతో బోనాల వేడుకలు ప్రారంభ మవుతాయని వివరించారు. జూలై 22న సికింద్రా బాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో రంగం (భవిష్యవాణి) అంబారీ ఊరేగింపు జరుగుతాయన్నారు. ఆగస్టు 4న గోల్కొండ జగదాంబ మహంకాళి దేవాలయంలో బోనాలు, కుంభహారతి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడుతూ ఉత్స వాలను విజయవంతం చేయడానికి స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్ల కోసం వివిధ దేవాలయాల కమిటీ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బోనాల ఉత్సవ క్యాలెండర్ (కాఫీ టేబుల్‌బుక్), ఈవెంట్ క్యాలెండర్, ఉత్సవాల పోస్టర్, బోనాల పండుగపై మామిడి హరికష్ణ రాసిన పుస్తకం, బోనాల పండుగపై పాట సీడీని మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవదాయ, సమాచార శాఖల కమిషనర్ హన్మంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సంస్కతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏటా రెండుసార్లు 'టెట్'

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- జూన్, డిసెంబర్‌లో నిర్వహణ
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అభ్యర్థులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ఇకనుంచి ఏటా రెండుసార్లు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్, డిసెంబర్ నెలల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 మార్గదర్శకాలను సవరిస్తూ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) నిబంధనల ప్రకారం ఏటా రెండుసార్లు టెట్‌ను నిర్వహించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించి 2015, డిసెంబర్ 23న మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి తాజాగా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. గతంలో ఏటా ఏప్రిల్ లేదా మేలో టెట్ నిర్వహించాలన్న నిబంధనను సవరించామని తెలిపారు. ఇప్పుడు రెండు సార్లు జూన్, డిసెంబర్‌లో టెట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎన్ని సార్లయినా టెట్ రాసుకోవచ్చనీ, ఎలాంటి ఆంక్షల్లేవని వివరించారు.

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్‌పర్సన్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. దీంతో ఇకనుంచి డీఎస్సీ నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా ఏటా రెండుసార్లు టెట్‌ను విద్యాశాఖ నిర్వహించనుంది. టెట్ గడువును ఏడేండ్ల నుంచి జీవిత కాలానికి పొడిగించిన విషయం తెలిసిందే. టెట్ ఉత్తీర్ణులైతే ఆ అభ్యర్థులకు జీవితకాలం వారి అర్హతను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అంటే డీఎస్సీ రాతపరీక్షలకు 80 మార్కులు, టెట్‌కు 20 మార్కులు కలిపి వంద మార్కులుగా పరిగణిస్తారు. ఇంకోవైపు ప్రయివేటు పాఠశాలల్లో బోధిం చాలన్నా టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. అందుకే టెట్‌కు ప్రాధాన్యత ఉంటుంది.

పేదల సమస్యలపై నిర్లక్ష్యం

- ప్రత్యేక సమస్యలుగా గుర్తించి పరిష్కరించాలి : సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్
- ప్రజా సమస్యలపై అధ్యయనానికి 'బస్తీ బాట'




నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో పేదల సమస్యలపై చాలా కాలంగా నిర్లక్ష్యం కొనసాగు తోందని, ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత సమస్యలుగా గుర్తించి పరిష్కరించాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యల అధ్యయనం, పరిష్కారం కోసం సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం 'బస్తీ బాట' చేపట్టారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లి, భగత్ సింగ్ నగర్, నెహ్రూ నగర్, డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాంతాల్లో పర్యటించారు. నేతలు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా నగర ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. పేదల సమస్యలు చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, ప్రభుత్వం వాటిని ప్రత్యేక ప్రాధాన్యత సమస్యలుగా గుర్తించి పరిష్కరించాలని కోరారు. భగత్‌సింగ్ నగర్ గుడిసె వాసులకు డబుల్ బెడ్ రూంలు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బస్తీల్లో సగం మందికి కూడా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వర్తించడం లేదని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలిండర్ స్కీం కూడా ఉచిత విద్యుత్ పథకం మాదిరిగానే ఎక్కువ మందికి అందడం లేదని అన్నారు. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలందరికీ అందేలా చర్యలు చేపట్టాలన్నారు. భగత్ సింగ్ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినా సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నెహ్రూనగర్‌లో 25 ఏండ్ల కిందట కేటాయించిన ప్రభుత్వ ఇండ్లకు స్లాబులు కూలిపోయే దశలో ఉన్నాయని చెప్పారు. వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ.5 లక్షలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కార్యదర్శి ఎం.దశరథ్, నాయకులు ఆర్.వెంకటేష్, పద్మ, రమేష్, విమల, పాషా, మల్లయ్య, వెంకటేష్, రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం పంపుహౌజ్ ఇంజినీర్లకు నోటీసులు

- రేపు పీసీ ఘోష్ కమిషన్ విచారణ : త్వరలో కేసీఆర్, హరీశ్‌కూ పిలుపు !



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పంపు హౌజ్ ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సోమవారం విచారించ నుంది. లక్ష్మి, సరస్వతి, పార్వతి పంపుహౌజ్ ఇంజినీర్లను ప్రశ్నించనుంది. ఈ మూడు పంపు హౌజ్‌లకు చెందిన సీఈ నుంచి ఏఈఈ హోదాల్లో పనిచేసే వారందరూ కమిషన్ ఎదుట హాజరు కానున్నారు. కాళేశ్వరానికి సంబంధించి ఫైళ్లన్నింటినీ ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వానికి కమిషన్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రెండు వారాల్లో అన్ని దస్త్రాలు అప్పగించాలని కోరింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నుంచి తుది నివేదికలు సైతం సమర్పించాలని విజ్ఞప్తి చేసింది. పుణెలోని సీడబ్ల్యూపీఆర్‌కు తమ ప్రతినిధిని పంపించి కమిషన్ అధ్యయనం చేయించింది. అలాగే నిపుణుల కమిటీ నుంచి కూడా పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కోరింది. అఫిడవిట్ల పరిశీలన తర్వాత నోటీసులు జారీ చేయనుంది. రెండు రోజుల క్రితం కోల్‌కతా నుంచి హైదరాబాద్ తిరిగి వచ్చిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ కమిషన్ పనిలో పడ్డారు. రాగానే ఇప్పటివరకు జరిగిన సాంకేతిక అంశాలను మరోసారి సమీక్ష చేసినట్టు తెలిసింది. అలాగే వచ్చే వారం నుంచి ఆర్థికపరమైన అంశాలను సైతం ఆయన విచారిం చనున్నారు. ప్రాజెక్టు కోసం డీపీఆర్ ఎంత ఖరారు చేశారు, సర్కారు ఎంత ఇచ్చింది, కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా రుణాలు ఎంత తెచ్చారు. వడ్డీ కడుతు న్నదెంత, అవినీతి జరిగే అవకాశం ఉన్న అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయనున్నట్టు కమిషన్ వర్గాలు చెబుతున్నాయి. అధికారులు, ఇంజినీర్లకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచిన కమిషన్, త్వరలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును సైతం విచారణకు పిలిచే అవకాశమున్నట్టు సమాచారం. ఇటీవల కమిషన్ గడువును రెండు నెలలపాటు పొడిగించిన సంగతి తెలిసిందే.

మీ మానవత్వం భేష్

- బస్సులో పురుడుపోసిన మహిళా సిబ్బందికి ఆర్టీసీ ఎమ్‌డీ సన్మానం
- చిన్నారికి జీవితకాలపు ఉచిత బస్‌పాస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నెలలు నిండిన గర్భిణి బస్సులో ప్రసవ వేదన పడుతుంటే, మానవత్వంతో స్పందించి, ఆమెకు పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అభినందించారు. శనివారం హైదరాబాద్ బస్‌భవన్‌లో సదరు ఆర్టీసీ సిబ్బందికి ఘన సత్కారం చేశారు. అదే సమయంలో బస్సులో జన్మించిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్‌పాస్‌ను ఇస్తున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతారత్నం అనే గర్భిణీ ఆరాంఘర్‌లో ఎక్కారు. బహదూర్‌పురా వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్ సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. తల్లీ, బిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. సకాలంలో సమయస్ఫూర్తితో స్పందించి కాన్పు చేసిన కండక్టర్ సరోజ, డ్రైవర్ ఎమ్ఎమ్ అలీ సేవల్ని ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డీఎం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బలోపేతమవుతూనే ప్రజాసమస్యలపై పోరుబాట !?

- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఎన్టీఆర్ భవన్‌లో నేడు భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖ భవిష్యత్ కార్యాచరణపై ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరా బాద్‌లోని ఆపార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో టీడీపీ కార్యాచరణకు సంబంధించి మార్గదర్శనం చేసే అవకాశం ఉందని సమాచారం. తెలంగాణ పార్టీ శాఖకు అధ్యక్షుడు లేరు. పాత కమిటీ మాత్రమే ఉంది. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో కొంత మంది పార్టీని వీడారు. మరికొంత మంది ఆ దిశలో ఉన్నారు. ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై బాబు కార్యకర్తలకు వైఖరిని తెలియచెబుతున్నారని భావిస్తున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆఫీసు బేరర్లు, కార్య వర్గ సభ్యులు, ఆయా పార్లమెంటరీ నియోజ కవర్గాల అధ్యక్షులు, కార్యవర్గం, ప్రజాప్రతినిధులను ఎన్టీఆర్‌భవన్‌లో జరిగే సమావేశానికి ఆహ్వానించారు.

పార్టీని బలోపేతం చేస్తూనే ప్రజా సమస్యలపై పోరుబాటలో నడవాలని చెబుతారా ? లేక అధికారులు, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ కాలక్షేపం చేస్తారా ? అనే అంశాలపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. దీనిపై చంద్రబాబు స్పష్టత ఇస్తారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇదిలావుండగా తెలంగాణ పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం విషయంలో ఇంకా ఆలస్యం జరిగే అవకాశం ఉందని పొలిట్‌బ్యూరో స్థాయి నాయకులు అంటున్నారు. ప్రస్తుతం ఆదివారం నాటి సమావేశంలో ఆ అంశంపై చర్చించే అవకాశం లేదంటున్నారు.

ప్రభుత్వంలో విలీనం చేయండి

- మంత్రి రాజనర్సింహకు తెలంగాణ సాక్స్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమకు న్యాయం చేయాలని తెలంగాణ సాక్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆ యూనియన్ నాయకులు ఎం రంజిత్‌కుమార్, టి శివప్రసాద్, శ్రీదేవి శనివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. సాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసుకున్నా, రెగ్యులర్ చేసుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో 20 ఏండ్లుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో వారిని విలీనం చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సాక్స్ డైరెక్టర్‌కు మంత్రి ఫోన్ చేసి విలీనం అంశంపై వివరాలను పంపించాలంటూ ఆదేశించారని పేర్కొన్నారు.

బిజినెస్

టెల్కోల టారిఫ్‌ల పెంపునతో భారం

- పెంచిన ఛార్జీలను వెనక్కి తీసుకోవాలి : బీఎస్ఎన్ఎల్ఈయూ డిమాండ్



హైదరాబాద్ : రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు తమ టారిఫ్‌ల పెంపుదలతో సామాన్య ప్రజలపై భారం పడుతుందని బీఎస్ఎన్ఎల్ఈయూ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రయివేటు టెల్కోలు పెంచిన ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని బీఎస్ఎన్ఎల్ఈయూ టీజీ సర్కిల్ ప్రెసిడెంట్ జూలపల్లి సంపత్‌రావు, గుత్తా సాంబశివరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ అంశమై సామాన్య ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. పెంచిన ధరలను తగ్గించాలి. ప్రజల కోసం తక్కువ ధరలతో వొకగా ఉండేలా బీఎస్ఎన్ఎల్ సంస్థ 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తెచ్చేలా నిర్ణయం తీసుకోవాల్సిన్నారు. జులైలో రిలయన్స్ జియో తన టారిఫ్‌లను 25 శాతం వరకు ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. ఈ టారిఫ్ పెంపునతో ఆయా కంపెనీలు రూ.20,000 కోట్ల అదనంగా లాభం పొందుతాయని బీఎస్ఎన్ఎల్ఈయూ పేర్కొంది. తమ టారిఫ్‌లను ఇంత భారీగా పెంచడానికి వారికి తమ లాభాపేక్ష తప్ప, ఎటువంటి కారణం ఉండదని తెలిపింది. 2023 ముగింపు నాటికి దేశ వ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించి ఏడాదవుతోన్న ఇప్పటికీ ఈ సేవలు పూర్తిగా ప్రారంభం కాలేదని ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తేవాలని బీఎస్ఎన్ఎల్ఈయూ డిమాండ్ చేసింది.

పీఎన్‌బీకి ఆర్‌బీఐ రూ.1.31 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ: దేశంలోనే రెండో దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్ పీఎన్‌బీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. ఆర్‌బీఐ నిబంధనలు పాటించనందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొంది. రుణాలు, అడ్వాన్సులకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినట్టు తెలిపింది. ఖాతాదారుల చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో పీఎన్‌బీ విఫలమయినట్టు ఆర్‌బీఐ పేర్కొంది. పీఎన్‌బీతో పాటు గుజరాత్ రాజ్య కర్మచారి కోఆపరేటివ్ బ్యాంక్, రోహికా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ (బీహార్), నేషనల్ కో ఆపరేటివ్ బ్యాంక్ (మహారాష్ట్ర), బ్యాంక్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లకు (పశ్చిమ బెంగాల్)కు ఆర్‌బీఐ జరిమానా విధించింది.



ఎన్‌విడియాతో టీఐఈటీ ఒప్పందం

న్యూఢిల్లీ : అమెరికన్ దిగ్గజ టెక్నాలజీ కంపెనీ ఎన్‌విడియాతో సాంకేతిక సహకారం కోసం థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (టీఐఈటీ) ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా దేశంలో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి అడ్వాన్స్‌డ్ ఏఐ అండ్ డేటా సైన్స్ (టీఏఐఎస్‌ఏఐ)ను స్థాపించనున్నట్టు పేర్కొంది. ఈ ప్రోగ్రాంలో విద్యార్థులు, అధ్యాపకులకు ఏఐ నైపుణ్యాలు, సమగ్ర పరిశోధన అవకాశాలు, ఆవిష్కరణ ప్రాజెక్టులకు కావల్సిన వసతులను అందించనున్నట్టు తెలిపింది. ఈ ఒప్పందంలో టీఈఐటీ డైరెక్టర్ పద్మకుమార్, ఎన్‌విడియా ఆసియా సౌత్ ఎండీ విశాల్ ధూపర్ పాల్గొన్నారు.

ఎంపీఎల్‌కు ఎఫ్‌టీసీసీఐ అవార్డు



హైదరాబాద్ : మహాలక్ష్మి ప్రొఫైల్స్ లిమిటెడ్ (ఎంపీఎల్) పెద్ద పరిశ్రమల విభాగంలో ఎఫ్‌టీసీసీఐ అవార్డును దక్కించుకుంది. పారిశ్రామిక అన్ని రకాల పనితీరులో మెరుగైన ప్రగతిని కనబర్చినందుకు ఈ ఎక్సలెన్స్ అవార్డును తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఎంపీఎల్ యాజమానులు బనితా అగర్వాల్, సౌమ్య అగర్వాల్, శ్రేయా అగర్వాల్ అవార్డును అందుకున్నారు. 1959లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రీ-రోలింగ్ స్టీల్ మిల్లు ఇదే కావడం విశేషం.

కొంపల్లిలో యూకో బ్యాంక్ కొత్త శాఖ ఏర్పాటు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్ తన నూతన శాఖను కొంపల్లిలో ఏర్పాటు చేసింది. సుచిత్ర సర్కిల్ వద్ద అందుబాటులోకి తెచ్చిన ఈ శాఖను శనివారం ఆ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్ కాంబ్లే లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ పాల్గొన్నారు. హైదరాబాద్ జోన్‌లో ఇది తమకు 51వ శాఖ అని కాంబ్లే తెలిపారు. ఈ ప్రాంతంలోని నిర్మాణ రంగం, వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధిలో తమ ఖాతాదారులకు మద్దతును ఇవ్వనున్న మన్నారు. ఈ సందర్భంగా జోయిస్ట్‌ల్లిలోని ధారా అనాథాశ్రమానికి ఉపకరణాలను విరాళంగా అందించారు.

పెరిగిన సెక్యూర్డ్ లోన్ పోర్టుపోలియో

- ఉజ్జీవన్ ఎస్ఎంబీ వెల్లడి

హైదరాబాద్ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సెక్యూర్డ్ లోన్ పోర్ట్‌ఫోలియోను 31.5 శాతానికి విస్తరించినట్టు తెలిపింది. గత ఏడాది కంటే 440 బేసిస్ పాయింట్లు పెరిగిందని పేర్కొంది. మార్చిలో 40 శాతానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించింది. మొత్తం రుణ పోర్ట్‌ఫోలియో 19 శాతం పెరిగి రూ.30,091 కోట్లకు చేరుకుందని పేర్కొంది. డిపాజిట్లు 22 శాతం పెరిగి 32,500 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. 2024 జూన్ చివరి నాటికి బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.3 శాతానికి తగ్గినట్టు పేర్కొంది.

ఎన్నికలు ఆపొద్దు : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ ఫిలింనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశాక, అకారణంగా దాని అమలును నిలిపివేసిన అధికారులపై చర్యలు హైకోర్టు రద్దు చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ అమలు చేసి ఎక్కడైతే ఆపేశారో అక్కడి నుంచే మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు జస్టిస్ భాస్కర్‌రెడ్డి ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలు, శాంతిభద్రతల సమస్యల వంటివి ఉంటేనే ఎన్నికలు ఆపేందుకు అధికారం ఉంటుందన్నారు. ఎన్నికలను ఆపేస్తూ జూన్ 13న ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని ఉదయ భాస్కర్ వేసిన పిటిషన్‌లో ఈ ఉత్తర్వులు వెలువడినట్టు సీనియర్ అడ్వకేట్ ఆఫీస్ నరేందర్‌రెడ్డి తెలిపారు. మే 20న ఫిలింనగర్ సొసైటీ ఎన్నికల గడువు పూర్తి అయ్యిందని, ఎన్నికల నిర్వహణకు జూన్ 7న ఎన్నికల షెడ్యూల్ వెల్లడించారు. దాన్ని నిలిపివేస్తూ జూన్ 13న రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అధికారి ఆర్డర్ ఇవ్వడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌లో పై ఉత్తర్వులు వెలువడ్డాయి. కేసు విచారణ ఈ నెల 22కి వాయిదా పడింది. ఈలోగా సహకార శాఖ అధికారులు కౌంటర్ వేయాలని ఆదేశించారు.

చావు 'మొక్క'కు ముప్పు తిప్పలు

- ఆయిల్‌పామ్ రైతుల అవస్థలు
- మూడుకు మించితే కొనాల్సిందే..!
- ఏడాపెడా కొట్టేస్తున్న ఎలుకలు
- టార్గెట్ తప్ప బాగు పట్టని ఉద్యానశాఖ



ఆయిల్‌పామ్ నర్సరీలో మొక్కలు



కాండం దెబ్బతినడంతో విరిగిపడిన ఆయిల్‌పామ్ మొక్క

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో నూనె గింజల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం సంబంధిత పంటలకు ప్రోత్సాహకాలు ఇస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు, మూడేండ్లుగా పామాయిల్ రైతులకు రాయితీలు కల్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఈ పంట సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉద్యాన అధికారులు, ఆయిల్‌ఫెడ్ కంపెనీ సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచడం మినహా ఆ తర్వాత పర్యవేక్షణ లోపిస్తుందనే ఆరోపణలున్నాయి. ఎకరానికి మూడుకు మించి మొక్కలు చనిపోతే వాటి కోసం నానా తిప్పలు పడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. చాలా చోట్ల గతంలో వరి, మొక్కజొన్న సాగు చేసిన నల్ల నేలల్లో ఆయిల్‌పామ్ వేస్తుండటంతో ఎలుకల బెడద ఎక్కువగా ఉంది. ఎన్ని నివారణ చర్యలు తీసుకున్నా అవి ఆగ్గేలా లేవు. ఎకరానికి ఏడు నుంచి పది మొక్కల వరకు ఎలుకలు, ఇతరత్రా కారణాలతో దెబ్బతింటున్నాయి.

చావు మొక్కల కింద ఇచ్చేది మూడే..!

రాష్ట్రంలో 46 చోట్ల ఆయిల్‌ఫెడ్, గోద్రెజ్ కంపెనీల ద్వారా ఆయిల్‌పామ్ నర్సరీలు నిర్వహిస్తున్నారు. మొత్తంగా 2.03లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. హైదరాబాద్, మేడ్చల్, మహబూబ్‌నగర్, కొమురంభీం, హన్మకొండ జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాల్లో నర్సరీలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఆయిల్‌ఫెడ్ కంపెనీ సత్తుపల్లి సమీపంలోని రేగులపాడు నర్సరీలో 5 లక్షల మొక్కలు పెంచుతోంది. గోద్రెజ్ సైతం ఉండిలం కొండవనమాల, కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో 1.50 లక్షల మొక్కలతో నర్సరీలను నిర్వహిస్తోంది. కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, దమ్మపేట, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది 11,500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా.. దీనికి 6.55 లక్షల మొక్కలు అవసరమవుతాయి. కావాల్సిన మొక్కల కన్నా ఐదువేల వరకు తక్కువగానే పెంచుతున్నారు. పైగా ఎకరానికి మూడు చావు మొక్కల కింద రూ.60కే ఇవ్వాల్సి ఉంటుంది. అలా మరొక 34,500 మొక్కలు అవసరం అవుతాయి. అంటే దాదాపు 40వేల మొక్కలు కావాల్సి ఉంటుంది. చావు మొక్కలు భారీగా పోతున్న నేపథ్యంలో రైతులు కొనుగోలు చేయాలన్నా మరో 50వేలకు పైగా అందుబాటులో ఉండాలి. దాదాపు ప్రతి జిల్లాలోనూ దెబ్బతింటున్న మొక్కలు ఎక్కువగా

నిరంతరం పర్యవేక్షణ

నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తున్నాం. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు ఎలాంటి లోటూ రాకుండా చూస్తున్నాం. సరైన చర్యలు చేపడితే ఎలుకలను నివారించడం సులభం.

బీవీ రమణ, ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారి

క్షేత్రస్థాయి పర్యటనలు నామమాత్రమే...

వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి చీడపీడల వ్యాప్తి, యాజమాన్య పద్ధతులపై సలహాలు సూచనలు చేస్తేనే రైతులకు ఆశించిన ఫలితాలు లభిస్తాయి. కానీ ఖమ్మం జిల్లా ఉద్యానశాఖ, పలు జిల్లాల్లో ఆశించిన మేర అధికారులు, ఆయిల్‌ఫెడ్ కంపెనీ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని రైతులంటున్నారు. వరంగల్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉంటుందన్నారు పలువురు రైతులు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఓ బొబ్బాఫిల రైతు 26 ఎకరాల్లో రూ.లక్షలు వెచ్చించి ఆయిల్‌పామ్ సాగు చేశారు. దాదాపు ఐదారు నెలైనా ఆ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులు ఒక్కసారి కూడా చూడలేదు. ఫలితంగా ఫురుగులో.. ఎలుకలో తెలియదు కానీ కాండం దెబ్బతిని మొక్కలు నేలకొరుగుతున్నాయి. దీనిపై అధికారులకు ఫోన్ చేసినా నేరుగా సంప్రదించినా ఉపయోగం లేదు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఎలా లాభాలు గడించవచ్చో చెబుతున్నారే కానీ దాని ద్వారా ఎదురయ్యే లోటుపాట్లపై మాత్రం వివరించడం లేదు. కాండం మొదలు కుళ్లు తెగులు (గానోడెర్మా), చెదలు, ఎలుకల నియంత్రణ, నీటి పరిమాణం, మైక్రో స్పింక్లర్ ద్వారా నీరు ఇచ్చే విధానం, ఎరువుల వాడకం, కలుపు మొక్కల నివారణ, సాగు నీటి యాజమాన్యం, ఏ వయస్సు మొక్కకు ఎంత నీరు అవసరం.. తదితర వివరాలేవీ సరైన అవగాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు. వాట్సప్ గ్రూపులు పెట్టి ఎప్పటికప్పుడూ సలహాలు సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఉండటంతో కొరత ఏర్పడుతోంది. ఎకరానికి 57 మొక్కలు అవసరం కాగా.. ఒక్కో మొక్కను ప్రభుత్వం రూ.20కే రైతుకు ఇస్తోంది. మొక్కకు రూ.173 సబ్సిడీ లభిస్తోంది. చావు మొక్కల కింద ఎకరానికి మూడు మొక్కలు రూ.60కే లభిస్తాయి. కానీ మూడుకు మించి మొక్కలు పోతే విడిగా కొనాల్సి వస్తోంది. ఇలా విడిగా కొంటే మాత్రం ఒక్కో మొక్కకు రూ.250 వెచ్చించాల్సి ఉంటుంది. డబ్బులు వెచ్చించినా మొక్కలు అందుబాటులో లేక ఇక్కట్లు పడాల్సి వస్తోందని వరంగల్, జనగామలో రైతులు వాపోతున్నారు. గతంలో మొక్కలు పక్కదారి పట్టిన సందర్భాలూ ఉన్నాయి. ఇప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మొక్కలను గుట్టుచప్పుడు కాకుండా తరలించుకెళ్లిన విషయం తెలిసిందే.

శాస్త్రీయత లోపించిన గురుకుల పనివేళలు

- విద్యార్థులు, ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి
- ప్రభుత్వం పున: సమీక్షించాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల విద్యాసంస్థలకు నిర్ణయించిన పనివేళల్లో శాస్త్రీయత లోపించిందనీ, విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచేవిధంగా ఆ టైమింగ్స్ ఉన్నాయని టీఎస్‌యూటీఎఫ్ గురుకుల విభాగం (టీఎస్‌యూటీఎఫ్) ఆందోళన వెలిబుచ్చింది. ప్రభుత్వం ఆయా పనివేళలను పున:సమీక్షించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు వింగ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి ఎల్లయ్య, శేఖర్, ఎండీ అనీశ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం లెక్కకు మిక్కిలి గురుకులాలను ప్రారంభించి అరకొర సౌకర్యాలున్న అద్దెభవనాల్లో వాటిని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ పనివేళలు ఏ్ల పరిస్థితులకూ సమర్ధనీయం లేవని వారు తెలిపారు. విద్యార్థులు మూడు గంటలపాటు ఏకబిగిన అసౌకర్యమైన తరగతి గదుల్లో కూర్చోవటం, ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 1.45 వరకు భోజనం చేయకుండా ఉండటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు స్టాఫ్ క్వార్టర్స్ లేకుండా ఊరికి దూరంగా విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో ఉదయం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు రాత్రి 9.00 గంటల వరకు అక్కడే ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని తెలిపారు. ప్రభుత్వ సెలవులు, పండుగ సెలవుల్లో కూడా పనిచేయాల్సిన సందర్భంలో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మానసిక నిపుణులు, బాలల హక్కుల కమిషన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఉన్న పని వేళలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.

త్రిపురలో భయపెడుతున్న ఎయిడ్స్

- రోజుకు సగటున 5 హెచ్ఐవి కేసులు
- ఈ ఏడాది ఇప్పటికే 47 మంది విద్యార్థుల మృతి

త్రిపుర: బీజేపీ పాలనలో ఉన్న త్రిపురలో ఎయిడ్స్ మహమ్మారి విజృంభిస్తోంది. విద్యార్థుల్లో ఎక్కువగా ఈ వ్యాధి బయటపడుతుండటం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఏడాది మే 31 వరకు సేకరించిన గణాంకాల ప్రకారం ఇప్పటికే 47 మంది విద్యార్థులు హెచ్ఐవి బారిన పడి చనిపోయారు. రోజుకు అయిదు చొప్పున హెచ్ఐవి కేసులు నమోదవుతున్నాయి. ఈ వివరాలను ఇటీవల నిర్వహించిన ఒక సెమినార్‌లో ఆ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు 828 మంది విద్యార్థులను హెచ్ఐవి పాజిటివ్‌గా గుర్తించినట్లు తెలిపారు. 828 మంది హెచ్ఐవి పాజిటివ్ విద్యార్థుల్లో 572 మంది వివిధ దశల్లో చికిత్స పొందుతున్నట్టు పేర్కొన్నారు. 'మే 2024 నాటికి 8729 మంది లైంగిక సంబంధిత (ఏఆర్‌టి) వ్యాధుల బారినపడ్డారు. వీరిలో 5674 మంది హెచ్ఐవితో బాధపడుతున్నారు. బాధితుల్లో 4570 మంది పురుషులు కాగా 1103 మంది మహిళలు. ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు' అని సంబంధిత అధికారులు వివరించారు. 220 పాఠశాలలు, 24 కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి డ్రగ్స్ ఇంజెక్షన్ తీసుకుంటున్న విద్యార్థుల సమాచారం ఆధారంగా ఈ డేటా రూపొందించారు.

సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తిరుమల దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రులు భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కోరాలని మంత్రి తుమ్మల సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. కొట్లాది మంది భక్తులకు వసతి, దర్శనం కోసం టీటీడీ అధికారులు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం అమానుషం

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలస్తీనాపై అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం అమానుషమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ దేశంతో చేసుకున్న ఆర్థిక, సైనిక, ఇతర ఒప్పందాలు తక్షణమే భారత్ రద్దు చేసుకోవాలని, పాలస్తీనాలో ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులు నిలిపివేసేలా ఐక్యరాజ్య సమితి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూ అక్కడ మారణహోమాన్ని సృష్టిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనాలో సుమారు 38 వేల మందికి పైగా స్త్రీలను, పిల్లలను, ప్రజలను, బాంబు దాడులు, కాల్పుల ద్వారా, చంపేసిందని తెలిపారు.

రాహుల్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బహిరంగలేఖ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి భిన్నంగా, రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఆయన బహిరంగ లేఖ రాశారు. రాహుల్ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని చెప్పిందంతా చేస్తున్నది ఏంటి? ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో తెచ్చిన 'యాంటీ డిఫెక్షన్ లా' ను పటిష్టం చేస్తే, తప్పనిసరి చేస్తామని చెప్పి, దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేకేతో రాజీనామా చేయించినట్టే, మిగిలిన వాళ్లతో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. రాహుల్ చెప్పిన అరు గ్యారంటీలకు దిక్కే లేదు.ఆ లేఖలోని అంశాలను ఇప్పటికే వదులుకోవాలనీ, జాతీయ స్థాయిలో ప్రస్తావిస్తామనీ, దానికి రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోగలిగే రాహుల్ దేశాన్ని ఎలా మెప్పిస్తారని ఆ లేఖలో నిలదీశారు. తెలంగాణలో చేరికల విషయంపై రాహుల్ స్పందించాలని కోరారు.

నేటి నుంచి పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్

- 9,10 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆది, సోమవారాల్లో ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందని, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించొచ్చని, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈనెల తొమ్మిదిన ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని వివరించారు. అదేనెల తొమ్మిది, పది తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని పేర్కొన్నారు. ఈనెల 13న తుదివిడత పాలిసెట్ ప్రవేశాలకు సీట్లను కేటాయిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ధ్రువపత్రాల పరిశీలనకు 16,978 మంది

- ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో 87,371 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరానికిగాను 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో శనివారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభమైంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటిరోజు ధ్రువపత్రాల పరిశీలనకు 16,978 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈనెల 12 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. మూడో రోజు 8,349 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించారని తెలిపారు. ఇప్పటి వరకు 87,371 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించారని వివరించారు. ఈ నెల 13 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి ఈనెల 15 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. ఈ నెల 19న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

317 జీవో బాధితులకు శాశ్వత పరిష్కారం

- త్వరలోనే సీఎంకు తుది నివేదిక అందిస్తాం : మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉద్యోగులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటుందని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అతి త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని నిర్వహించి తుది నివేదికను రూపొందించి సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తామని చెప్పారు. 317 జీవో బాధిత ఉద్యోగులు ఆందోళన చెందొద్దని కోరారు. శనివారం హైదరాబాద్‌లో 317 జీవో బాధిత ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రి సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగుల స్థానికత, రాష్ట్రపతి ఉత్తర్వులు, జిల్లాల విభజన, జోన్లు, మల్టీజోన్లు, స్పౌజ్ బదిలీలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాజనర్సింహ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు 317 జీవో ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉద్యోగుల సూచనలు, ప్రతిపాదనలపై సానుకూలంగా ఉన్నామని తెలిపారు.

మిగిలిన ఎల్పీ పోస్టులనూ ఎస్ఏ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలి

- పండితులకు పదోన్నతులు కల్పించాలి : విద్యాశాఖ సంచాలకులకు ఆర్‌యూపీపీటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అప్‌గ్రెడేషన్ పోస్టుల పదోన్నతుల తర్వాత రాష్ట్రంలో మిగిలిన లాంగ్వేజ్ పండిట్ (ఎల్పీ) పోస్టులను కూడా స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని ఆర్‌యూపీపీటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. మిగిలిపోయిన పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని సూచించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డిని శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, కోశాధికారి కట్టా గిరిజారమాశర్మ కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎనిమిది వేలకుపైగా తెలుగు, హిందీ, ఉర్దూ భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యంలో తొమ్మిది మంది తెలుగు పండితులకు ఉండే 21 పోస్టులు అప్‌గ్రేడ్ అయ్యాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల యాజమాన్యంలో 138 పోస్టులకుగాను 118 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారని వివరించారు. దీనివల్ల 2003 డీఎస్సీ భాషాపండితులు పూర్తి పదోన్నతులు పొందకుండా మిగిలిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లోనూ భాషాపండితులకు న్యాయం చేయాలని కోరారు.

కామర్స్‌కే మొగ్గు

- దోస్త్ మూడో విడతలో 73,662 మందికి సీట్ల కేటాయింపు
- సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు 11 వరకు
- 15 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి మూడో విడత సీట్లను ఉన్నత విద్యామండలి శనివారం కేటాయించింది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దోస్త్ మూడో విడతలో 80,312 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. వారిలో 73,662 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. అందులో మొదటి ప్రాధాన్యత ద్వారా 56,731 మంది, రెండో ప్రాధాన్యత ద్వారా 16,931 మంది సీట్లు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు తక్కువ వెబ్‌ఆప్షన్లను నమోదు చేయడం వల్ల 6,650 మందికి సీట్లు కేటాయించలేదని తెలిపారు. దోస్త్ మూడో విడతలో కామర్స్ కోర్సుల్లో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు మొగ్గు చూపారని వివరించారు. కామర్స్‌లో 26,552 మందికి, ఆర్ట్స్‌లో 11,306 మందికి, లైఫ్ సైన్సెస్‌లో 14,789 మందికి, ఫిజికల్ సైన్సెస్‌లో 14,289 మందికి, డీ ఫార్మసీలో 93 మందికి, ఇతర కోర్సుల్లో 6,633 మంది కలిపి మొత్తం 73,662 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆదివారం నుంచి ఈనెల 11 వరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. దోస్త్ లాగిన్‌లో రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించాలని కోరారు.

రెండో విడతలో సీటు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు మూడో విడతలో వెబ్‌ఆప్షన్లను నమోదు చేసి సీటు పొందితే రెండో విడతలోని సీటును కోల్పోతారని వివరించారు. మొదటి, రెండు, మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు సోమవారం నుంచి ఈనెల 12 వరకు కేటాయించిన కాలేజీల్లో చేరాలని కోరారు. రిపోర్టు చేయకుంటే సీటు రద్దవుతుందని తెలిపారు. ఈనెల 15 నుంచి డిగ్రీ మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

16 నుంచి ఇంట్రా కాలేజీ విడత

ఈనెల 16 నుంచి ఇంట్రా కాలేజీ విడత (కాలేజీ పరిధిలో కోర్సు, మాధ్యమం మార్చుకునేందుకు అవకాశం) కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని లింబాద్రి, శ్రీదేవసేన తెలిపారు. ఈనెల 18 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 19న సీట్లు కేటాయిస్తామని వివరించారు. కాలేజీల్లో సీటు ధ్రువీకరించుకున్న విద్యార్థులే ఇంట్రా కాలేజీ విడతకు అర్హులని స్పష్టం చేశారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సురాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 12 ఏండ్లు సర్వీసు పూర్తి చేసుకొని బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, రజితలను శనివారం మన్సురాబాద్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జగదీశ్ సహకారం మరువలేనిదని, పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సరిత, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, నాంపల్లి వెంకట్, సుధాకర్ రెడ్డి, నరేష్ యాదవ్, చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18వ వార్డు పరిధిలోని భవాని పురం కాలనీలో రూ.9లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డులో కాలనీ వాసులకు ఎలాంటి సమస్యలున్నా.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, అధికారుల సహకారాలతో వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.రవికుమార్, ఆర్.రామయ్య, సుధాకర్, ప్రకాష్, బి.రాజు, ప్రకాష్, కిరణ్, సూర్యనారాయణ, వెంకట్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మూసీ అభివృద్ధి పేరుతో అన్యాయం చేస్తే ఊరుకోం



- సీపీఐ(ఎం) మలక్‌పేట్ నియోజకవర్గ నాయకులు బాలు నాయక్

నవతెలంగాణ - సంతోష్ నగర్

మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లకు ప్రభుత్వం హాని తలబెడితే చూస్తు ఊరుకోం అని సీపీఐ(ఎం) మలక్‌పేట్ నియోజకవర్గ నాయకులు, హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు ఎం.బాలు హెచ్చరించారు. ఈ మేరకు బాలు నాయక్ నేతృత్వంలో ప్రతినిధి బృందం అంబర్ పేట మండలం (మలక్‌పేట్ నియోజకవర్గం) పరిధిలోని కమల్ నగర్, ముసానగర్, పద్మా నగర్, శంకర్ నగర్ బస్తీలలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల నుంచి రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ తదితర శాఖల అధికారులు పేదల ఇండ్లను సర్వే చేసి, ఇండ్ల గోడలపై గుర్తులు రాయడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలు అధికారులను ఎస్ఈఎస్ సర్వే ఎందుకని అడగగా.. అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావట్లేదని చెప్పారని అన్నారు. గత 30-40 ఏండ్లుగా ఇక్కడే ఇండ్లను కట్టుకొని ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. మూసీ నది అభివృద్ధి పేరుతో వారికి హాని తలబెడితే పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని స్థానికులకు సూచించారు. ఈ పర్యటనలో నాయకులు ఎండి మహబూబ్, కిరణ్, ఎల్లయ్య, కృష్ణ, సదానందు, ప్రకాష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంత్రాల చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం మంత్రాల చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, ఏఈ శ్రీను, ఆర్ఓ అంజన్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్త ప్రతులను తగలబెట్టిన సీపీఐ నాయకులు



నవతెలంగాణ - పెద్దఅంబర్‌పేట్

రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 గుడిసెల సముదాయంపై నమస్తే తెలంగాణ పత్రికలో ఈ నెల 5వ తేదీన వచ్చిన కల్పిత రాతలకు నిరసనగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పాపాయిగూడ భూదాన్ భూమి నివాసిత గుడిసెవాసుల సమక్షంలో శనివారం వార్త ప్రతులను తగలపెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారీ, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదరెడ్డిలు మాట్లాడుతూ రెండు ఏండ్లుగా ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇక్కడ ఉన్న భూదాన భూముల్లో గుడిసెలు వేసిన సీపీఐ నాయకులపైన, పేదవారి గుడిసెలపైన, ఇక్కడ స్వచ్ఛందంగా పనిచేస్తున్న వాలంటీర్లపైన అవాస్తవ కథనం రాశారని మండిపడ్డారు. రూ.1000కు చదరపు గజం భూమి అంటూ వార్త రాసినందుకు నమస్తే తెలంగాణ యాజమాన్యం సిగ్గుపడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడిసె వాసులపై నిరాధారణమైన ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతమంది భూస్వాములకు కొమ్ము కాస్తూ నిలువ నీడలేని వేలాది పేదవారికి అన్యాయం చేసేలా వార్తలు రాయడం సిగ్గుచేటని, జర్నలిజం విలువలు దిగజార్చడమేనని దుయ్యబట్టారు. గత నెల 18 నుండి హయత్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఈ గుడిసెల సముదాయం వలన ఎలాంటి క్రైమ్ రికార్డు కాలేదని, శాంతి భద్రతలకు ఎలాంటి భంగం చేకూర్చలేదనే విషయాన్ని మీ అబద్దపు పత్రిక గుర్తు చేసుకోవాలన్నారు. దొంగలకు సద్దులు కట్టేది మీరు అని ఘాటుగా విమర్శించారు. మీరు రాసిన ఈ శీర్షిక వలన మా మనోభావాలు దెబ్బతిన్నాయని, వార్త రాసిన సిటీ బ్యూరో రిపోర్టర్లపై యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మీ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా నాయకులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, నాయకులు యేశాల నర్సింహ, పొన్నాల యాదగిరి, నవనీత, అరుణ, నిరంజన్, పుల్లయ్య, సక్కు నాయక్, దేవమ్మ, మధు, వినోద్, యాదగిరి, నారాయణ, శ్రీదేవి, నాగరాజు, దాసరి ప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్ ల్యాండ్ కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 80,81,82లో ఉన్న మారుతి నగర్ కాలనీలోని ఓపెన్ ల్యాండ్ కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి నగర్ కాలనీలో ఉన్న ఓపెన్ ల్యాండ్‌ను కొందరు నాయకులు కబ్జా చేసి అందులో భారీ ఎత్తున భవన నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణాలపై పూర్తిగా విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఓపెన్ ల్యాండ్‌ను కాలనీ ప్రయోజనాలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. వినతి అందజేసిన వారిలో ఎం.ప్రవీణ్ గౌడ్, ఎగిరిశెట్టి సైదులు, ఎస్.లక్ష్మణ్, టి.సతీష్ నంద, శివ ప్రసాద్, అభిషేక్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విశ్వనగరం'



నవతెలంగాణ - వనస్థలిపురం

విశ్వనగరం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ మేయర్‌ను ప్రజా సమస్యలపై బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. అనంతరం నల్ల కండువాలు కప్పుకుని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు దొందు దొందే అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన తప్ప ప్రజా సమస్యలపై చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 6 నెలలు గడుస్తున్నా.. కనీసం ఒక కొత్త స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే మరి అధ్వానంగా తయారైందని విమర్శించారు.

ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యం : సునీల్ కుమార్

నవతెలంగాణ - సంతోష్‌నగర్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యమని ఇండియన్ నేవీ కమాండర్ సునీల్ కుమార్ అన్నారు. శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సరూర్ నగర్ పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి కొత్త విద్యార్థులను స్వాగతిస్తూ శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవ సమాజం దేశ పురోగతి ఉజ్వల భవిష్యత్, అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. నేటి సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ప్రత్యేకమని అన్నారు. నేటి సమాజంలో ప్రతిభ నైపుణ్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపుదించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు మెమొంటోలు, అవార్డులు ప్రదానం చేశారు. తర్వాత కమాండర్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ పాఠశాల సీఈవో ఎం.యశాస్వీ, ప్రిన్సిపాల్ చారు జైన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



'బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి'



నవతెలంగాణ-నాగోల్

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగం కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరు వెంకట్ కుమార్, నర్సింగ్ రావు, మహిళా నాయకులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్/ హయత్‌నగర్



బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, ఆనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, నర్సింహ, ఉమమహేశ్వర్, జోగు రాములు, జగన్, యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో శనివారం బీజేఆర్ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నాయకులు నెలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, గొడుగు శ్రీనివాస్, మంత్రి రవీందర్ రావు, జై శ్రీమ్మన్నారాయణ, బాలు శ్రీ, జాహేద్, జగన్, శ్రీరాములు, పబ్బు శ్రీనివాస్, బండారి మల్లేష్, రూపేష్, రోజా, డివిజన్ జనరల్ సెక్రటరీలు సిద్దగోని వెంకటేష్ గౌడ్, మురళీదర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద జయన్న ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ ఎస్ఐ సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జైపాల్, లక్ష్మయ్య, శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో బీజేఆర్ యువజన సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షుడు జొన్నాడ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ సంఘం నాయకులు తిమ్మనీ గిరీష్, నీరుడు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి మాజీ అధ్యక్షుడు బొర్రా రవి కుమార్, నాయకులు గురువని నర్సింగ్ రావు, పగడాల ఉమేష్, ఇబ్రం యాదగిరి, బాబు జగ్జీవన్ రావు సంఘ ఉపాధ్యక్షులు గూడూరు నాగార్జున్, సంయుక్త కార్యదర్శి క్యారగారి శ్రీధర్, కోశాధికారి కిన్నెర అనిల్, బార్కాస్ చందు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలను ఆగం చేయొద్దు

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి దశల వారీగా ఉద్యోగాల భర్తీ

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - వనస్థలిపురం

నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి జీవితాలను ఆగం చేయొద్దని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం పేరిట ఆనాడు యువతను రెచ్చగొట్టి వారి బలిదానాలకు కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లు కారణమయ్యారని మండిపడ్డారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన కేసీఆర్ ఆ తర్వాత అసెంబ్లీ సాక్షిగా ఇంటికో ఉద్యోగం ఇవ్వడం కుదరదని మాట మర్చారని గుర్తుచేశారు. తన 10 ఏండ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో చెప్పాలని మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఉద్యోగాల ఖాళీల గుర్తింపు కోసం నియమించిన ఐఏఎస్ కమిటీ సుమారు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇచ్చిన నివేదికను కూడా పక్కన పెట్టాడని తెలిపారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కిందుకే కేవలం పోలీస్ శాఖలో ఉద్యోగాలను భర్తీ చేశాడని ఆరోపించారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు కాంగ్రెస్‌ను ప్రశ్నించే అర్హత లేదు..

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు కాంగ్రెస్‌ను ప్రశ్నించే అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ ఉనికి కోసం యువతను మరోసారి బలిచేస్తారా? అని ప్రశ్నించారు. వారితో దీక్షలు, ఆందోళనలు చేయిస్తూ తెర వెనుక బీఆర్ఎస్ పెద్దలు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆ నిరసనలలో నిరుద్యోగుల కంటే ఎక్కువగా బీఆర్ఎస్ శ్రేణులే ఉన్నారని అన్నారు. తమ కాంగ్రెస్ సర్కారు ఉద్యోగాల కోసం ఇప్పటికే నోటిఫికేషన్లు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 28,942వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారని పేర్కొన్నారు. కోర్టు కేసులను ఛేదించి గ్రూప్ 1, డీఎస్సీ, గ్రూప్ 2, ఆర్టీసీలలో నియామకాల కోసం ఇప్పటికే పరీక్షల నిర్వాణకు సంబంధించిన ప్రక్రియ జరుగుతున్న విషయం తెలిసిందేనన్నారు. మరోసారి బీఆర్ఎస్ ఉచ్చులో యువత పడొద్దని సూచించారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను

తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని నిరాహార దీక్ష



నవతెలంగాణ - ఎల్బీనగర్

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో శనివారం నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ జయశంకర్ సార్‌ను జాతి పితగా ప్రకటించడంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తాను విద్యార్థిగా ఉన్నప్పుడే తెలంగాణ సంపదనను ఆంధ్ర సంపన్న వర్గాల ఎట్లా దోపిడీ చేస్తున్నాయో, తెలంగాణను ఆంధ్ర వలస పాలన కింద ఉంచుకొని తెలంగాణకు ఎట్లా అన్యాయం చేశారో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ భాష సంస్కృతి పట్ల ఎంత వివక్షతకు గురి చేశారో అర్థం చేసుకొని ఆంధ్ర వలస పాలనకు వ్యతిరేకంగా 1969 నుండి జరిగిన పోరాటాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజల్ని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన ఘనమైన చరిత్ర ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ది అని కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయ బండి పాండురంగ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి రాములు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.జంగయ్య ముదిరాజ్, పార్టీ రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు వెంకటస్వామి గౌడ్, దండు నిరంజన్, రాజేశ్వరరావు కుమార్, కమలమ్మ విజయలక్ష్మి, ధర్మాచారి మునుకుంట్ల మురళి, సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చామకూర రాజు, ఇంచార్జి కెవి గౌడ్, ఎల్బీనగర్ డివిజన్ మనమయ్య సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు పడకండి వెంకటాచారి, సంఘం జిల్లా కోశాధికారి లేంకోజు యాదగిరి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజ్ గిరి, తెలంగాణ ఉద్యమ నాయకుడు బీరకాయల మధుసూధన్, కంఠం సైదులు, వెంకటరెడ్డి, జేఏసీ చైర్మన్ కోలా జనార్దన్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి ఘోర శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-హయత్‌నగర్

మైనార్టీ రెసిడెన్సియల్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వినీల మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా కళాశాలలో కొన్ని (సీఈసీ,హెచ్ఈసీ) సీట్లు మిగిలి ఉన్నాయని, 9989648226 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ రావు, జితేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాగర్ రోడ్ సెంట్రల్ కాలనీలో ఉన్న నాగార్జున మాంటిస్సోరి ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త విద్యార్థులు పాత విద్యార్థులతో కలిసి పోవడానికి ఈ ఫ్రెషర్స్ డే దోహదం చేస్తుందని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలన్నారు. తమ విద్యాసంస్థలలో విద్యా బోధనతో పాటు ఇతర అంశాలకు కూడా తగినంత ప్రోత్సాహం ఇస్తున్నామని చెప్పారు. ప్రాథమిక స్థాయిలో మాంటిస్సోరి విధానంలో థీమ్ బేస్డ్ బోధనతో పాటు ప్లే వే విధానాలు అవలంబిస్తున్నట్లు తెలిపారు. విశాలమైన అవుట్ డోర్, ఇండోర్ ఆట స్థలాలు, స్విమ్మింగ్ పూల్, ఆడియో విజువల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయ కుమార్ రావు, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంచందర్‌కు డాక్టరేట్ ప్రదానం



నవతెలంగాణ - బడంగ్ పేట్

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనిలయ టౌన్ షిప్ బడంగ్‌పేట్‌కు చెందిన ఉపాధ్యాయులు, కవి మల్లెకేడి రాంచందర్‌కు శనివారం డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశ్వేతాదేవి-కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ అనే అంశంపై డాక్టర్.కె.చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తనకు డాక్టరేట్‌ను ప్రకటించిందన్నారు. ఈ పరిశోధనలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్దగంటి అర్జున్, బీఆర్ఎస్ పార్టీ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, డాక్టర్ బి.రాజరత్నం, ప్రొఫెసర్ సి.కాశీం, డాక్టర్.చవ్వ వెంకట్ రెడ్డి, డాక్టర్ సిల్మా నాయక్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ జగన్నాధ రావు, డాక్టర్ బండారి ప్రేమ కుమార్, బంధుమిత్రులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

దోబీ ఘాట్‌లో మౌలిక వసతులు కలిపిస్తా

- ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం



నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్‌లోని దోబీ ఘాట్లలోని రజక వృత్తిదారులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలోని హయత్ నగర్ సర్కిల్ నాగోల్ డివిజన్ నంబర్ 11, నాగోల్ గ్రామంలో దోబీ ఘాట్‌లను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయినటువంటి పనులు పూర్తి చేయడానికి 10లక్షల నిధులను రెండు విడుతలుగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దోబీఖానాలు, తాగునీరు, విద్యుత్, బాత్రూంలు, హైమాస్ట్ లైట్ అదనపు తదితర వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి మధు, ప్రధాన కార్యదర్శి మహేందర్ నాథ్, బొడ్డుపల్లి కృష్ణ(రజక వృత్తిదారుల సమాఖ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), రజక సంఘం సీనియర్ నాయకులు, రజక సహకార సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి సహదేవ్, శ్రీనివాస్ , లక్ష్మమ్మ, రాధా, బద్దం ధనంజయ గౌడ్, పల్లె సీతారాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా సిటీలో పేరెంట్స్ డే వేడుకలు



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్‌లోని మెగా సిటీ పాఠశాలలో శనివారం పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతి పిల్లవాడిని అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, గోపీనాథ్, కృష్ణారావు, వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

రూ. 100 కోసం ఒక వ్యక్తి హత్య

- నిందితుడిని పట్టుకుని పోలీసులు సమాచారం అందించిన స్థానికులు



నవతెలంగాణ-మేడ్చల్

రూ.100 కోసం ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణానికి చెందిన పోచయ్య (45)అనే వ్యక్తి లేబర్ అడ్డమీద కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా పోచయ్య దగ్గర పనిచేసే మరో వ్యక్తి తనకు వంద రూపాయలు కావాలంటూ పోచయ్యను అడిగాడు. రూ.100 రేపు ఇస్తానని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహంతో ఊగిపోయిన ఆవ్యక్తి పోచయ్యను బండరాయితో కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అది గమనించిన స్థానికులు నిందితుడిని పట్టుకొని చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఒక్లే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



- ఏస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్
- బాత్ రూంలకు కిటికీలు లేని వైనం
- స్కూల్ ఎదుట నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-మేడ్చల్

ప్రభుత్వ గుర్తింపు లేకుండా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని నిర్వహిస్తున్న ఒక్లే ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్య దర్శి కిరణ్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం స్కూల్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్లే ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వ విద్యాశాఖ నుంచి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. స్కూల్ యజమాన్యం దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్‌లో ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ అనే పదాలు లేవని పేర్కొన్నారు. అయినప్పటికీ ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ పేరుతో యథేచ్ఛగా అడ్మిషన్లు తీసుకుని ఫీజులు దండుకొని స్కూల్ నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉపయోగించుకునే టాయిలెట్ గదులు సైతం ఇరుకైన దారితో కిటికీలు లేని రేకుల రూంలో ఏర్పాటు చేశారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ స్కూల్ నడిపిస్తున్న యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కిరణ్, బాల కిరణ్, బాబు, మహేందర్ పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

- ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేటి నుంచి రాంగ్ రూట్‌లో వాహనాలు నడుపుతూ తమ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు హానికలిగిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులపై సైతం కేసులు నమోదు చేస్తామని శనివారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గత 15 రోజుల్లో 51 మంది వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఇట్టి కేసులో వాహనదారులకు 6నెలల జైలు శిక్ష పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలని కోరారు.

అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేస్తున్న అధికారులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని దేవినగర్‌లోని ఓ భవనం కొన్ని ఫ్లోర్ల వరకు పర్మిషన్ తీసుకుని ఆ భవనంతో పాటు అదనంగా మరో ఫ్లోర్, పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. ఇట్టి భవనాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ యాదవ్ గారి ఆదేశాల మేరకు తుల్జా సింగ్, చైన్ లింక్ ఉద్యోగులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పెంట్ హౌస్, ఫస్ట్ ఫ్లోర్ కిటికీలు శనివారం తొలగించారు. జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించే భవన నిర్మాణలకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల సూచనలు తీసుకోవాలని శ్రీనివాస్ యాదవ్ సూచించారు.

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, జీహెచ్ఎంసీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. శంకర్ రావు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్. శంకర్‌రావు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి డిమాండ్ చేస్తున్నా న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం లోనైనా పర్మినెంట్ చేసేలా కోదండరాం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు తమ పనిముట్లను భద్రపరుచుకోవడానికి వార్డు కార్యాలయాల్లో వసతులు కల్పించాలన్నారు. రోజూ నాలుగు సార్లు తీసుకుంటున్న హాజరు పట్టికను రెండు సార్లకు కుదించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు కనీస వేతనం రూ.30 వేలు ఇవ్వాలని కోరారు. పై అంశాలపై కోదండరాం ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు, అధ్యక్షుడు జాన్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెవెళ్తా



డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధిలో ఎనిమిదో డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులు రూ.3లక్షలతో 90 మీటర్ల భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మున్సిపల్ నుంచి డివిజన్‌కు అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పానుగంటి బాబు, నాయకులు రంగ శ్రీమన్నారాయణ, రమణప్ప, బాలు, నర్సింలు, డివిజన్ మహిళలు భారతి, పద్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలను ఇంటికి పంపే నిర్ణయాన్ని విరమించుకోవాలి

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, ఈ నెల 24వ తేదీన తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్‌కు రూ.2 లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష చెల్లించాలని కోరారు. ఈ మేరకు శనివారం యూనియన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.శోభారాణి, జి.సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో 65 ఏండ్లు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సుమారు 10 వేల మంది పని చేస్తున్నారని తెలిపారు. తమకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని గతంలో సమ్మె చేస్తే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు రూ.2లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష పెంచుతామనీ, పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలించకుండా పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా, ఏకపక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి ఈ నెల 24వ తేదీ తర్వాత ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. అంగన్‌వాడీలకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని అంశాలను పరిశీలించి అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో 10ని రద్దు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ జిల్లా నాయకురాలు అంజమ్మ తిరుమల, రేణుక, సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ ఉన్నారు.

ఘనంగా 'వీజేఐటీ' గ్రాడ్యుయేషన్ వేడుక



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తన వార్షిక గ్రాడ్యుయేషన్ డే వేడుకను మొయినాబాద్‌లోని జేపీఎల్ కన్వెన్షన్‌లో నిర్వహించింది. 2024 గ్రాడ్యుయేట్లు అయిన విద్యార్థుల ఈ చిరస్మరణీయ వేడుక కోసం అధ్యాపకులు, విశిష్ట అతిథులు హాజరయ్యారు. ఈ వేడుకను అనురాగ్ యూనివర్సిటీ ఛాన్సలర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ డాక్టర్ యు బి దేశాయ్ ప్రారంభించారు. వీజేఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.సాయిబాబా రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ గ్రాడ్యుయేట్‌ల కృషి, పట్టుదలని అభినందించారు. "ఈ రోజు, మేం మీ అంకితభావాన్ని, విజయాలను జరుపుకుంటున్నాం" అని డాక్టర్ సాయిబాబా అన్నారు. స్వాగత ప్రసంగాన్ని అనుసరించి, వీజేఐటీ సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, గ్రాడ్యుయేట్లు ఇనిస్టిట్యూట్‌లో ఉన్న సమయంలో సంపాదించిన జ్ఞానం, నైపుణ్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో ఎదుర్కొనేందుకు ఇక్కడి మీ విద్య మిమ్మల్ని సిద్ధం చేసింది" అని డాక్టర్ పల్లా రాజేశ్వర్ వ్యాఖ్యానించారు. "ప్రపంచంలో మీరు ఎన్నుకునే రంగంలో మీరు చూపబోయే ప్రభావాన్ని చూడాలని మేము ఎదురుచూస్తున్నాం" అన్నారు. ఈ వేడుకలో గ్రాడ్యుయేట్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం ఇనిస్టిట్యూట్ టాపర్లు, డిపార్ట్‌మెంట్ టాపర్లకు అవార్డులను అందజేశారు. గ్రాడ్యుయేట్లు వారి సర్టిఫికేట్‌లను స్వీకరించారు.

పేదలకు అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన త్రినాథ రావు తన తల్లి నర్సమ్మ పేరిట పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేదలకు అన్నదానం, వస్త్రాదానం, పుస్తకాల పంపిణీ, పేద పిల్లల స్కూల్ ఫీజు చెల్లించడం, మూగ జీవాలను ఆహారం, ఉచిత వైద్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. తమ ట్రస్టుకు ఎవరైనా సహాయ సహకారాలు చేయాలంటే తమను సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ ట్రస్టు ద్వారా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ వద్ద రోగుల సహాయకులు, పేదలకు ప్రతి రోజూ 250 మంది వరకు అన్నదానం చేస్తున్నారు.

భవిష్యత్ తరాల కోసం అందరూ మొక్కలు నాటాలి

- మాస్టర్‌మైండ్స్ పాఠశాల డైరెక్టర్ చంద్రమౌళి



నవతెలంగాణ-కాప్రా

మన భవిష్యత్ తరాలకు మంచి వాతవరణంతో పాటు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు అందరూ విధిగా మొక్కలు నాటాలని మాస్టర్‌మైండ్స్ పాఠశాల డైరెక్టర్ చంద్రమౌళి కోరారు. శనివారం అంబ్రెల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌత్ కమలా నగర్‌లోని మాస్టర్‌మైండ్స్ పాఠశాలలో మొక్కలు పెంపకం, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విజయ అర్చణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రమౌళి, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో అందరూ పాల్గొని మొక్కలు పెంచాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు సుచించారు. కార్యక్రమంలో కేటీఎస్ సఫిల్‌గూడ ప్రిన్సిపాల్, ఈఎస్ఐ డైరెక్టర్ సిహెచ్ వెంకట్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు చండిశ్వరి నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.21.00 లక్షలతో చేపట్టిన డ్రయినేజీ, (16.70 లక్షలు), సీసీరోడ్డు (4.30 లక్షలు) నిర్మాణానికి చంద్రా రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, నాయకులు మోకు జగన్ మోహన్ రెడ్డి, కొమిరెల్లి సుధాకర్ రెడ్డి, కాలనీ కమిటీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, ప్రెసిడెంట్ రామకృష్ణ, సెక్రటరీ రవి కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఏపీ ఏడీ, హెలెన్ కెల్లర్స్ వారి సౌజన్యంతో మూగ, చెవిటి విద్యార్థులకు ఉచిత విద్య



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఏపీ ఏడీ, హెలెన్ కెల్లర్స్ వారి సౌజన్యంతో మూగ, చెవిటి విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్య అందించనున్నట్టు మోడల్ స్కూల్ ఫర్ ద డిఫ్ ప్రిన్సిపాల్ పోలోజు నాగలత తెలిపారు. వినికిడి యంత్రాలు ఉచితంగా ఇవ్వనున్నట్ట పేర్కొన్నారు. వినికిడి శక్తి లేని, చెవిటి, మూగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు. తల్లిదండ్రులు బాధ్యతతో బధిర పిల్లలకు చదువు చెప్పించాలని తెలిపారు. తమ పాఠశాల లో చేర్పించే విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిసా మని పేర్కొన్నారు. తమ పాఠశాలలో ఆరేండ్లు నిండిన పిల్లలను చేర్చుకుంటామని వెల్లడించారు. దూరం నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టలు వసతి కల్పిస్తామన్నారు. అడ్మిషన్స్ ఈనెల 31 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. తమ పాఠశాల మోడల్ స్కూల్ ఫర్ ద డిఫ్ పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్ నగర్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు :9912994390, 9014703122 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బడిలో చేర్చేందుకు కావాల్సిన ధృవ పత్రాలు

1)పుట్టిన తేదీ ధృవపత్రము
2) మెడికల్ సర్టిఫికెట్
3)సదరం సర్టిఫికెట్
4)ఆదాయ ధ్రువపత్రం
5)ఆధార్ కార్డు
6)నాలుగు పాస్పోర్ట్ సైజు ఫోటో తోపాటి
7)యూడీఐడీ సర్టిఫికెట్స్ కలిగి ఉంటే వాటిని జతపరచాలి.

మైనంపల్లి అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని అంటే సహించేది లేదు : కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అడ్డుపడుతున్నాడని ఎవరైనా అంటే ఊరుకునేది లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శనివారం ఆనంద్ బాగ్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావు చేసిన అభివృద్ధే కన్పిస్తోందన్నారు. ఎలాంటి అభివృద్ధి చేయలేని నాయకులు మైనంపల్లి మీద బురదజల్లేందుకు అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇక ముందు తప్పుగా మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మైనంపల్లి పుణ్యాన గెలిచిన కార్పొరేటర్లు మైనంపల్లిని విమర్శిస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, శ్రీనివాస్, మోతే సాయికుమార్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, హరి గౌడ్, వినయ్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు, ఇందిరా ప్రియదర్శిని, చెన్నారెడ్డి, గడప దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమని వేడుకలు



నవతెలంగాణ-కీసర

పల్లవి ఇంటర్నేషనల్‌లో ఇన్వెస్టిచర్ సెరిమని వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ సుశీల్ కుమార్, మేజర్ రవి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి.రమేష్, లిటరేటరీ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎట్ వెన్నెల రావఫ్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా రావఫ్ల రవి ప్రసంగిస్తూ.. మార్గం తెలిసిన వ్యక్తి, దారి చూపి దిశా నిర్దేశన చేసేవాడే నాయకుడని పేర్కొన్నారు. అనంతరం స్కూల్లో నూతన విద్యార్థుల మండలి ప్రమాణ స్వీకారం జరిగింది. 250 మంది విద్యార్థులతో ప్రెసెక్టోరియల్ బోర్డ్‌కు సత్కారం చేశారు. పాఠశాల హెడ్ బాయ్‌గా ఈశ్వర్ సాయి, హెడ్ గర్ల్‌గా ప్రజ్ఞ నియమితులయ్యారు. ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జెస్ ఇచ్చారు. అడ్మినిస్ట్రేషన్ పనితీరు, విద్యాసంస్థ మండలి ఆధ్వర్యంలో 2024-2025 విద్యా సంవత్సరం వేడుకను శనివారం జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల జెండాను, కావేరి, గంగా, గోదావరి, కృష్ణ హౌసెస్ జెండాలను ఆవిష్కరించారు. గాయక బృందం మధురమైన గీతాలాపన చేశారు. ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్స్ కొత్తగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ ప్రదర్శనను మార్చి ఫస్ట్ అందరినీ అలరించింది. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత చన్నా ప్రగడ, డైరెక్టర్ సునీల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, అకాడమిక్ ప్రైమరీ ఇన్‌చార్జి జయమణి , ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి మాళవిక, ఉపాధ్యాయులు, పీఈటీలు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకర్షణగా నిలిచింది. . చైర్మన్ మల్కా కొమరయ్య , డైరెక్టర్ సుశీల్ కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీలత చన్న ప్రగడ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ-కీసర

చెట్టును కారు ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్‌లో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు యువకులు కారులో బోగారం గ్రామం మీదుగా ఘట్కేసర్ వైపు ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో బోగారం గ్రామం దాటిన తరువాత ఎల్లమ్మ గుడి మూలమలుపు వద్దకు రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గల చెట్టును ఢీ కొట్టింది. డ్రైవర్ సీట్ పక్కన ఉన్న కలసాని రాజేందర్ (20) అక్కడికక్కడే మరణించారు. కారును నడుపుతున్న విశ్వతేజ, కారులో ప్రయాణం చేస్తున్న యశ్వంత్‌లకు గాయాలయ్యాయి. వీరంద రినీ అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెంకటయ్య తెలిపారు.

ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్, బోడుప్పల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ముత్యం గౌడ్, సురేష్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ముత్యం గౌడ్, ఉస్మానియా స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్‌లు మాట్లాడుతూ..చాలా పాఠశాలల్లో సరియైన వెంటిలేషన్ లేదని, ఇరుకైన గదుల్లో ఎక్కువ మంది విద్యార్థులను కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారని తెలిపారు. అగ్రి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు బయటకు అత్యవసరంగా వెళ్లడానికి సరియైన దారి ఏ స్కూల్లోనూ లేదని పేర్కొన్నారు. ఆటస్థలం ఏ స్కూల్లోనూ కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లుగా ఫీజులను వసూలు చేసి పేద, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ పాఠశాలల్లోనే పుస్తకాలు, నోటుబుక్‌లు, ఇతర స్టేషనరీ తమ వద్దనే కొనుగోలు చేయాలని ముందే చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఒకే రకమైన సిలబస్ పుస్తకాలకు ఒక్కొక్క స్కూళ్లలో ఒక్కొక్క రకమైన డబ్బులు వసూలు చేస్తున్నాని పేర్కొన్నారు. కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-ఘట్కేసర్

సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాలు, వేధింపులు, బెదిరింపులకు గురికాకుండా ఉండేందుకు సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు సూచించారు. మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో అనురాగ్ యూనివర్సిటీ ఐఈఈఈ, సీఐఎస్, ఎన్ఎస్ఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంయుక్తంగా డిజిటల్ లిటరసీ ఫ్రమ్ టాక్స్ టూ థాట్ అనే అవుట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం తృప్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, టీ. విద్యాసాగర్, అనిశ్చంద్రారెడ్డి, డాక్టర్ ఏ. మల్లికార్జున రెడ్డి, ప్రొఫెసర్ వి. విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను డీసీపీ సురేశ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ఫైళ్ళను పరిశీలించి, కేసుల వివరాలను సీఐ నవీన్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా ప్రజా పరిరక్షణకు పాటుపడాలని, స్టేషన్ సిబ్బంది ఫిర్యాదులపై వచ్చిన బాధితులకు సత్వరమే న్యాయం చేకూర్చేలా విధులు నిర్వహించాలని డీసీపీ సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచాలని ఆదేశించారు.

మ్యాన్ హెూల్ మరమ్మతులు చేయించిన అధికారులు

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణజగద్గిరిగుట్ట

రోడ్లు ఇలా.. నడిచేది ఎలా.. ప్రధాన రోడ్డుపై మురుగు పరుగు.. అనే శీర్షిక పై ఈ నెల 4 న గురువారం ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఛిద్రమైన మ్యాన్ హెూల్ మరమ్మతలు చేయించారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ పత్రికకు వ్యాపారస్తులు, వాహనదారులు, పాదాచారులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



మ్యాన్ హెూల్ మరమ్మత్తులు చేయించిన తర్వాత రోడ్డు ఇలా....

మంత్రి శ్రీధర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని రంగా రెడ్డి జిల్లా ఇన్‌చార్జ్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కూకట్‌పల్లి నియోజకర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించి, దోమల వ్యాప్తి నివారించాలని తెలిపారు. నియోజకర్గం లోని అన్ని డివిజన్‌లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ళ పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. దానికి సానుకూలంగా స్పందించి, మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు లక్ష్మా రెడ్డి, సుధీర్ రెడ్డి, అరికెపూడి గాంధీ, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

- కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ.2లక్షల 50 వేలు అందజేత
- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి, ప్రాణాలను కాపాడుతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ, ఉమామహేశ్వర కాలనీకి చెందిన భారతి కుమార్తె, చిన్నారి సౌజన్య కుమారి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో.. ఆమె తల్లి భారతి కూన శ్రీశైలం గౌడ్‌ని ఆశ్రయించగా.. ఆయన సత్వరమే స్పందించి, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000 ల సీఎం సహాయనిధి - ఎల్వోసీని మంజూరి చేయించారు. రూ.2,50,000 - సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరి పత్రాలను బాధితురాలి తల్లి భారతికి శనివారం కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జీమ్మి దేవేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు పూర్ణచంద్రరావు, వరుణ్ రాజ్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి



- ఏఐఏవైఎస్ అధ్యక్షులు కర్మనాగరాజు

నవతెలంగాణ-బాలానగర్/కూకట్‌పల్లి

గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఏఐఏవైఎస్) అధ్యక్షులు కర్మ నాగరాజు శనివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వాడేపల్లి రాంచందర్‌ను కలిశాడు. జూబ్లీహిల్స్‌లో ఉన్న ఎన్టీపీసీ గెస్ట్ హౌస్‌లో కలిసి వారికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టలను స్పెషల్ రిక్రూట్మెంట్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని వినతి పత్రం అందజేసారు. ప్రభుత్వరంగ సంస్థలైన హెచ్ఏఎల్, బీహెచ్ఈఎల్, ఓడిఎఫ్, బీడీఎల్, మిధాని, ఈసీఐఎల్, ఎన్ ఫ్సి, తదితర సంస్థల్లో రోస్టర్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ పదోన్నతుల్లో ప్రమోషన్స్, గ్రేడ్ వన్ ఆఫీసర్స్ పోస్టు ఎస్సీ కార్మికులకు ఇవ్వడంలో యాజమాన్యాలు జాప్యం చేస్తున్నాయని కమిషన్ సభ్యులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతు త్వరలోనే అన్ని ప్రభుత్వరంగ సంస్థల యజమాన్యాలతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయకుమార్, ఉపాధ్యక్షులు బేగరీ రాజు, కోశాధికారి బాపనపల్లి ప్రమోదుకుమార్, కార్యదర్శి అప్పలరాజు, పుణ్య భానుప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శులు శాత్తిరి వినయకుమార్, కర్మమహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం కక్ష్యపూరిత వైఖరి అవలంభిస్తోంది

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తూ నగరాభివృద్ధిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం ఎంతసేపు ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను చేర్చుకొని రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కానీ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎందుకంటే హైదరాబాద్ మహానగర పరిధిలో కాంగ్రెస్ నుంచి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గెలవలేదని, మొత్తం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, గెలవడంతో నగరాభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. కానీ ప్రభుత్వం గుర్తించాల్సిందే ఏమిటంటే తెలంగాణకు హైదరాబాద్ గుండెకాయవంటిది అని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర అభివృద్దే రాష్ట్రాభివృద్ధిపై తప్పక ప్రభావం చూపుతుందన్నారు. కనీస మెజారిటీ సంఖ్య లేకుండానే మేయర్, డిప్యూటీ మేయర్లను ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వం తప్పుడు సాంప్రదాయానికి తెరలేపిందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి, అభివృద్ధిపై దృష్టి సాధించకుంటే... రానున్న రోజుల్లో అన్ని వేదికలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత అన్నారు.

అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్రమంత్రి , స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు, కార్మికుల సంక్షేమం కొరకు ఆయన ఎంతగానో కృషి చేశారని, స్వాతంత్రోద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు రషీద్, పరుశురాం గౌడ్, మాజీ సర్పంచ్ జీమ్మి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బీఆర్ అంబెద్కర్‌ల విగ్రహాలకు నివాళులర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...
నవతెలంగాణ-కూకట్‌పల్లి



దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, మహెూన్నత దేశభక్తుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాలానగర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
నవతెలంగాణ-బాలానగర్

ఫిట్‘లెస్’ బస్సులపై నజర్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 224 ఉన్నట్టుగా గుర్తింపు
- మండలాల వారీగా తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రయివేటు స్కూల్ బస్సుల్లో ఫిట్‌నెస్ వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. ఈ విద్యా సంవత్సరంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే బస్సులు రోడ్లపై తిరిగేస్తున్నాయి. ప్రతి ఏడాదీ మే 15వ తేదీ లోగా స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. కాగా గడువు దాటి 50 రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో బస్సులకు సామర్థ్యపు పరీక్షలు చేయించలేదు. దీంతో రవాణాశాఖ అధికారులు ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలకు సిద్ధమయ్యారు. మండలాల వారీగా తనిఖీలు చేస్తున్నారు.

నూతన విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రారంభమైంది. దాదాపు 2 నెలల పాటు విద్యా సంస్థలు సమ్మర్ హాలీడేస్‌లో ఉన్నాయి. దీంతో విద్యార్థులను తరలించే బస్సులు మూలకే పరిమితమయ్యాయి. వాటి సామర్థ్యపు పరీక్షల గడువు కూడా ఇప్పటికే ముగిసింది. ఒక వైపు విద్యా సంస్థలు తిరిగి ప్రారంభమైనా.. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి కాలేదు. కొన్ని ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు తమ వాహనాలకు సామర్థ్యపు పరీక్షలు చేయించడానికి అంతగా ఆసక్తి చూపడం లేదు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,078 విద్యా సంస్థల బస్సులు ఉన్నాయి. ఇందులో 5,854 బస్సులకు మాత్రమే సామర్థ్యపు పరీక్షలు పూర్తి కాగా, 224 బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.

రవాణాశాఖ నజర్

ఫిట్‌లెస్’ బస్సులపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రవాణాశాఖ ప్రత్యేక నజర్ పెట్టింది. ఇప్పటికే

ఫిట్‌నెస్ లేకపోవడం, పన్నులు చెల్లించకపోవడం, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా తిరుగుతున్న దాదాపు 100 బస్సులకు వరకు దాడులు చేసి సీజ్ చేయగా.. మరికొన్నింటిపై చర్యలకు సిద్ధమైంది. ప్రతి ఏడాదీ విద్యా సంసత్సరం ప్రారంభం నాటికి ముందే బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించి ధృవీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. బీమా, కాలుష్యం, తదితర పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉండాలి. ఇప్పటికే దాదాపు అన్ని ప్రయివేటు పాఠశాలల్లో తరగతులు ప్రారంభమైనా కొన్ని విద్యా సంస్థలు తమ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించలేదు. దీంతో జిల్లా రవాణాశాఖ అధికారులు తనిఖీలు మొదలు పెట్టారు.



ఫిట్‌నెస్ లేని బస్సులను ప్రాంతాల వారీగా గుర్తించే పనిలో పడ్డారు. ఆయా స్కూల్స్‌కు వెళ్లి కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

తనిఖీలు ఇలా..

బస్సుల తనిఖీ సమయంలో ఆఫీసర్లు ఆ బస్సు ఇంజిన్ పొజిషన్, స్టెప్నీ, బ్రేక్‌లు, క్లచ్, మీటర్ రీడింగ్, సైడ్లైట్లు, ఇండికేటర్లు, గేర్ల పనితీరును పరిశీలిస్తున్నారు. టైర్ల క్వాలిటీ, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌తో పాటు ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్, రేడియం స్టిక్కర్లు, సీట్లు, లైట్ల పనితీరును చెక్ చేస్తున్నారు. ఎంవీఐ స్వయంగా టెస్ట్ డ్రైవ్ చేసి చెకింగ్ చేస్తున్నారు. ఈ సమయంలో ప్రమాణాలకు అనుగుణంగా లేని బస్సులకు సర్టిఫికెట్ ఇవ్వకుండా, తిప్పి పంపిస్తున్నారు. బస్సుల్లో ప్రథమ చికిత్స బాక్సులు ఉండాలనీ, ఇండికేటర్లు సరిగా ఉండాలనీ, అరిగిన టైర్లతోపాటు బస్సుపై పూర్తి వివరాలు కనిపించేలా ఉండాలని సూచిస్తున్నా.. కొన్ని ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో నిబంధనలు పాటించని బడి బస్సులపై చర్యలు తీసుకుంటున్నారు.

దొరికితేనే దొంగలు..

నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా కొన్ని ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు పెడచెవిన పెడుతున్నాయి. ఫిట్‌నెస్ లేకుండా రోడ్డుపై తిరిగితే సీజ్ చేస్తామనీ, అపరాధ రుసం చెల్లించాలని సంబంధిత అధికారులు చెబుతున్నా సదురు యాజమాన్యాలు లైట్ తీసుకుంటున్నాయి. బస్సులో ఏర్పాటు చేసిన బోర్డుపై తప్పనిసరిగా దాని వివరాలతో పాటు ఆ డ్రైవర్ వివరాలు ప్రదర్శించాల్సి ఉన్నా.. కొందరు పాటించడం లేదు. మొదట కొద్ది రోజులు హడావిడి చేసినా తర్వాత పట్టించుకోవడం లేదు. ప్రతి బస్సులో ప్రథమ చికిత్స పెట్టెలున్నా, కొన్ని బస్సుల్లో మందులు ఉండటం లేదు. చాలా బస్సులకు ఇండికేటర్లు పగిలిపోయి ఉండటం, అరిగిన టైర్లు, సైడు మిర్రర్లు, ప్రథమ చికిత్స బాక్స్‌లు లేకుండానే దర్శనమిస్తున్నాయి. ఈ వాహనాలు రవాణా శాఖ అధికారుల చేతికి చిక్కితే అంతే సంగతులు. అయినా దొరికితే దొంగలు, దొరక్కపోతే దొరలు అన్న చందంగా తయారైంది పరిస్థితి.

ఫిట్‌నెస్ పరీక్షలు తప్పనిసరి..

జిల్లాలోని అన్ని ప్రయివేటు స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. నిబంధనలు ఖచ్చితంగా పాటించకుండా రోడ్డుపై తిరిగితే సీజ్ చేసి చర్యలు తీసుకుంటాం. ఫిట్‌నెస్ పరీక్షలు రాని బస్సులను జిల్లా వ్యాప్తంగా గుర్తించాం. మండలాల వారీగా మా శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఫిట్‌నెస్ లేని బస్సులు చేయించాలి.. లేదంటే సీజ్ చేయడం, కఠిన చర్యలు తీసుకోవడం, అపరాధ రుసం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

- రఘునందన్‌గౌడ్, డీటీఓ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

ఫిట్‌నెస్ లేని బస్సుల వివరాలు ఇలా..

మండలం	బస్సుల సంఖ్య
అల్వాల్	05
బాచుపల్లి	58
బాలానగర్	23
దుండిగల్	09
కూకట్‌పల్లి	17
మేడ్చల్	17
కుత్బుల్లాపూర్	86
శామిర్‌పేట	09
మొత్తం	224


మాజీ మంత్రి,ఎమ్మెల్యే పితానిని కలిసిన శెట్టిబలిజ సంఘం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు,ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శెట్టిబలిజ సంఘం ముద్దుబిడ్డ పితాని సత్యనారాయణ ఏపీలో జరిగిన శాసనసభ ఎన్నికల అనంతరం హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని మాదాపూర్ కొత్తగూడ ఆయన నివాసం వద్ద శనివారం నాడు శెట్టిబలిజ సంఘం తెలంగాణ రాష్ట్ర,జిల్లా నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో జంట నగరాల వై. ఎఫ్.సి.ఎ.అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి పితాని శ్రీనివాస్, కమిటీ సభ్యులు వేంద్ర చలపతి రావు, దొంగ శ్రీనివాస్, కుడుపూడి శ్రీనివాస్ రావు, గుబ్బల రమణ,పిచ్చెట్టి మురళి రామకృష్ణారెడ్డి,"కేపీహెచ్‌బీ శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు చెల్లుబోయిన కోండల్‌రావు, టీ.ఎస్.డబ్ల్యూ.ఎ. కోశాధికారి చింతపల్లి శ్రీనివాసరావు, చిట్టూరి సూర్యనారాయణ, చప్పిడి ప్రసాద్,కవూరు శ్రీనివాసరావు, రాయుడు గణపతి, కుడుపూడి భాస్కర్, జుత్తిగ శివాజీలు ఎమ్మెల్యే పితానిని కలిసి శుభాభినందనలు తెలిపారు.

విద్యా మిషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో జిట్టా



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న విద్యా మిషన్ రౌండ్ టేబుల్ సమావేశం హైద్రాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ యువజన నాయకులు జిట్టా సునీల్ యాదవ్ పాల్గొన్నారు. జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మెన్ మామిడి రిషికేశ్ రెడ్డి ఆధ్వర్యంలో, శనివారం ఉదయం సోమాజిగూడ ,హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఓటీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ హాజరై ఈ సమావేశాన్ని ప్రారంభించారు. జేబీఎం రాష్ట్ర చైర్మెన్ ఆహ్వానం మేరకు హాజరైన.. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న విద్యా మిషన్ మీద, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా.. కొన్ని సిఫారసులను ప్రభుత్వానికి తెలియజేశారు. అందులో ప్రతీ పాఠశాల, కళాశాలలో ఫీజులను క్రమబద్ధీకరించాలి. పిల్లలకు ట్రిబ్యునల్ ఏర్పాటు, విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వేరు వేరు ఎన్జీవోల నుంచి పతినిధులు హాజరై విజయవంతం చేశారని తెలిపారు.



తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌లు కలిశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్ తదితరులు ఉన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

భాష్యం స్కూల్‌లో నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ భాష్యం స్కూల్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుక ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జెడ్ ఈ ఓ శిరీషా, ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఐఐటి ప్రిన్సిపాల్ యమున జ్యోతి ప్రజలనతో ప్రారంభించారు. ఫ్రెషర్స్ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఆటలతో, పాటలతో, స్కిట్ల ఎంతగానో అలరించారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో వారి వారి అనుభవాలు పంచుకున్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం




- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజల సహాయ సహకారాలతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధి అంజయ్యనగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులు ఆ ప్రాంత వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్‌లో ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సలహాదారులు పల్లా వెంకట్ రెడ్డి, పల్లె దత్తాత్రేయ, అధ్యక్షులు నేతి శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి ప్రసాద్, నాయకులు పరమేష్, సంగమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంహెచ్ సాల్మన్ రాజ్ పై చర్యలు తీసుకోండి



- బండి రమేష్‌కు ఎస్ఎఫ్ఏలు వినతి పత్రం అందజేశారు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ఏఎంహెచ్ సాల్మన్ రాజు వేధింపులు అధికమయ్యాయని ఎస్ఎఫ్ఏలు అన్నారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు, అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ఎస్ఎఫ్ఏలు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌కు బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విధులు సక్రమంగా నిర్వహిస్తున్న తమను వేధింపులకు గురి చేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రమేష్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి ఎస్ఎఫ్ఏ లకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | జూలై 07, 2024 | www.navatelangana.com

ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఐఏఎస్ యాదగిరి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

శ్రీ చైతన్య యూసఫ్ గూడా బ్రాంచ్‌లో శనివారం ఉదయం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఐఏఎస్ యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెట్లు పెంచడంతో మన వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు కాబట్టి, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఒక మొక్క నాటాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సంధ్య , ఏజీఎం శివరామకృష్ణ , అమీర్పేట్ జోన్ ఆర్ఐ అనిత , డీన్ శ్రీ రమేష్ , ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా ఐఏఎస్‌ని శనివారం డీప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-ఓయూ

దాడులను నిలిపివేయాలి





- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ

నవతెలంగాణ-బంజారా హిల్స్

పాలస్తీనా పై అమెరికా అండదండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం అమానుషమని, ఇజ్రాయిల్ తో భారతదేశ ఆర్థిక, సైనిక, ఇతర ఒప్పందాలు తక్షణమే రద్దు చేసుకోవాలని, పాలస్తీనాలో ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులు నిలిపివేసేలాగా ఐక్యరాజ్య సమితి లాంటి సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్ భవన్ వద్ద నిరసన కార్యక్రమనికి రాజ్ భవన్ వైపు ర్యాలీగా వెళుతున్న పార్టీ శ్రేణులను నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో పార్టీ శ్రేణులకు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా పోటు రంగారావు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ...పాలస్తీనా దేశం మీద ఇజ్రాయిల్ దాడులు చేస్తూ పాలస్తీనాలో మరణ హెూమం సృష్టిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనాలోని సుమారు 38 వేల మందికి పైగా స్త్రీలను, పిల్లలను, ప్రజలను, ఇజ్రాయిల్ బాంబు దాడుల ద్వారా, కాల్పుల ద్వారా, చంపివేసి పాలస్తీనాలో జాతి హననాన్ని చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత భూమిపై పాలస్తీనా ప్రజలు కందాశికులుగా మారారని, ఈ యుద్ధం వెనుక అమెరికా సామ్రాజ్యవాద దురునీతి దాగివుందన్నారు. పాలస్తీనాలోని విద్యాసంస్థలపై, వైద్యాశాలలపై, పరిపాలన భవనాలపై, రవాణా, కమ్యునికేషన్ వ్యవస్థలపై దాడులు చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నారన్నారు. ఇంతటి అమానుష చర్యలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం మద్దతు ఇవ్వడం, ఆర్థిక సహాయం చేయడం తీవ్ర అన్యాయమన్నారు. తక్షణమే ఇజ్రాయిల్‌కు ఇచ్చిన మద్దతును, అన్ని రకాల ఒప్పందాలను భారత ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రపంచంలోని 154కు పైగా దేశాలు ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని, చర్యలను ఖండించాయని భారతదేశం మాత్రం ఇంకా ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటించడం మోడీలోని యుద్ధ పిపాసను తెలుపుతున్నదన్నారు. తక్షణమే పాలస్తీనాలోని నగరాలపై, ఆ దేశ పౌరులపై ఏకపక్షంగా ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ సర్కార్ ఇప్పటికైనా దేశ అలీన విధానాలకు అనుగుణంగా పాలస్తీనాకు మద్దతుగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా గల పౌర సమాజం పాలస్తీనాకు, ఆ దేశ ప్రజల పోరాటాలకు, బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కె.జి. రాంచందర్, కె. రమ, కెచ్చల రంగయ్య, రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, చిన్న చంద్రన్న, గుమ్మడి నరసయ్య, వి. ప్రభాకర్, ఎం. హన్మేశ్, సదానందం, ఎస్.ఎల్. పద్మ, రాంచందర్ సిహెచ్., అవుల అశోక్, కొత్తపల్లి రవి, అరుణ్కుమార్, శిరోమణి, ఝాన్సీ, మంగతాయి, లక్ష్మీబాయి, తదితరులు అరెసులు అయ్యారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చర్చల ద్వారానే విభజన హామీలు, వివాదాలు పరిష్కారం

- ఓయూలో చంద్రబాబు, రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం
- పావురాలు ఎగురవేసిన సీబీఎన్ ఫ్యాన్స్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విభజన హామీలు, నెలకొన్న కొన్ని వివాదాలు కేవలం చర్చల ద్వారానే పరిష్కరించబతాయని, దీనికి చంద్రబాబు నాయుడు ఒక అడుగు ముందుకు వేసి పెద్దరికం, హుందాతనం చూపడం హర్షణీయమని చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ విద్యార్థి తలారి. శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సీబీఎన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రల సీఎంలు భేటీ సందర్భంగా ఇరువురు సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం చర్చలు సఫలం కావాలని శాంతి కపోతాలు (పావురాల), ఎగుర వేశారు. 9వ షెడ్యూల్ లో 23వ, 10వ, షెడ్యూల్ లపై 30 సంస్థలపై ఒక ఏకాభిప్రాయం రావాలని, పదేండ్లు పరిష్కరించబడని పరిష్కారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక కీలకమైన కృష్ణ జలాల పంపిణీ, భద్రాచలం మండలం లో ఐదు గ్రామాలు అంశం కూడా కొలిక్కి వస్తే బాగుంటుందన్నారు. విద్యా సంస్థలు, విద్యుత్ సంస్థలు, లాంటి సమస్యలు ఈ భేటీలో ఒక కార్యరూపం దాల్చటానికి బాటలు వేస్తాయని శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా చీటికీ మాటికి న్యాయస్థానలకు ఆశ్రయించి సమయం వృథా, నిధులు వృథా కాకుండా ఇలా భేషజాల పోకుండా పరిష్కారం దిశగా అడుగులు వేయడం ఇరు రాష్ట్రలకు ఎంతో శుభపరిణామం స్నేహ సంబంధాలు మరింత బలబడుతుందన్నారు. ఈ భేటీ ఇరురాష్ట్రాల మేధావులు, ప్రజలు, నిపుణులు స్వాగతించటం కొత్త ఒరవడి అన్నారు. కొంత మంది భేటీని రాద్ధాంతం రాజకీయం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వ్యక్తిగత అంశాలపై సీఎం చర్చించినారు తప్ప ఇలా ఇరు రాష్ట్ర ప్రయోజనాల కోసం భేటీ కాలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో సతీష్ గౌడ్, సాయి రామ్, గోపీ, అశోక్ , రాము, అభిషేక్ , వికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి ప్రజల ఇబ్బందులను చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం పద్మారావు నగర్ లోని హమాలీ బస్తీలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా బస్తీలోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించి ఆలయం ఆవరణలో వెంటనే ఫ్లోరింగ్ పనులు చేపట్టి బోనాల ఉత్సవాల నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్తీలో ఎస్ ఎస్ ఫ్లోరింగ్, డ్రయినేజీ పనుల కోసం నిధులు మంజూరైనాయని, శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు చేపట్టలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. బస్తీలోని టాయిలెట్స్ శిధిలావస్థకు చేరి అధ్వాన్నంగా మారిందని బస్తీ వాసులు ఆయన దృష్టికి తీసుకు రాగా, వెంటనే నూతన టాయిలెట్స్ నిర్మాణానికి అవసరమైన ప్రతి పాదనలను అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్థానిక పార్క్ మొత్తం వ్యర్థాలతో నిండిపోయిందని, దానిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరారు. వెంటనే వ్యర్థాలను తొలగించి పార్క్ ను అద్భుతంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, డీప్యూటీ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎంవినోద్, ఏఈ బ్రహ్మారెడ్డి, హార్టికల్చర్ అధికారి గణేష్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, స్థానిక నాయకులు సుభాష్, యాదగిరి ఉన్నారు.

ఓయూ పరిధి లీజు స్థలాలలో బోర్డులను ఏర్పాటు చేయాలి



- బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పరిధిలో లీజు స్థలాలలో ఓయూ బోర్డులను ఏర్పాటు చేయడంలో చాలా జాప్యం జరుగుతుందని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వివిధ లీవ్స్ స్థలాలలో తక్షణమే బోర్డులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని ఓయూ రిజిస్టార్ ప్రొ. లక్ష్మీనారాయణకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఓయూ భూములను కాపాడే క్రమంలో అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని బహుజన్ స్టూడెంట్స్ జాక్ చైర్మెన్ బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, వేల్పుల సంజయ్ డిమాండ్ చేశారు. అధికారుల తీరును ఎండగట్టాల్సి వస్తుందని భవిష్యత్ పరిణామాలకు అధికార యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎర్ర సాయి కుమార్, ప్రవీణ్, భాస్కర్ , యుగంధర్ పాల్గొన్నారు.

నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలి



- సీపీఐ(ఎం) బస్తీ బాట

నవతెలంగాణ-ఓయూ

నగరంలో ప్రజలు స్థానికులు ఎదుర్కొంటున్నా పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నగర సహాయ కార్యదర్శి ఎం.వెంకటేష్ , సికింద్రాబాద్ నేత యం.అజయ్ బాబు కోరారు. సీపీఐ(ఎం) బస్తీ బాటలో భాగంగా శనివారం సికింద్రాబాద్ జోన్ పరిధిలోని అడ్డగుటలో సీపీఐ(ఎం) బస్తీ బాటలో వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నగర శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్, కాంప్లెక్స్‌లలో కరెంట్, మంచినీరు, లిఫ్ట్, రోడ్ల సదుపాయం తక్షణమే కల్పించాలని, మధ్యలో ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలని పేదల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం తక్షణమే అందించాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం, సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. నగరంలో ఆర్టీసీ బస్సులను రెట్టింపు చేసి ఎంఎం టీఎస్ రైళ్లపై నిర్లక్ష్యం విడాలని కోరారు. మెట్రో రైల్ చార్జీలను తగ్గించాలని 3 కోచ్ లను నుండి 6 కోర్టులకు పెంచాలని రైల్‌లో ఫ్రీక్వెన్సీ పెంచాలని సూచించారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అర్హులందరికీ అమలు చేయాలని రూ.500 లకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, ప్రభుత్వం చెప్పినట్టుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు వెంటనే పెంచి ఇవ్వాలని చెప్పారు. ప్రజల ప్రధానమైన సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) చేపడుతున్న" బస్తి బాట" ను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆర్.మల్లేష్ , గోపాల్ , మధు ,జాన్సన్, లక్ష్మణ్ రావు, అంజమ్మ, పాతిమ, గోవిందమ్మ, శంషాద్ బేగం, చేన్నమ్మ, కవిత, శశికళ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం



- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

నాణ్యమైన విద్యను అందించినప్పుడే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఉద్ఘాటించారు. శనివారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో జవహర్ బాల్ మంచ్ (జేబీఎం) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న విద్యా మిషన్ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జేబీఎం చైర్మెన్ మామిడి రిషికేశ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి సెల్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, క్రాంతి తదితరులు హాజరై ప్రసంగించారు. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ఆ దేశ విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని అన్నారు. ఆర్థికంగా ఎంత అభివృద్ధి సాధించినా విద్యావంతులైన మానవ వనరులు లేకపోతే అభివృద్ధి అసాధ్యం అన్నారు. అత్యధిక యువత కలిగిన దేశాన్ని పటిష్టమైన దేశంగా మార్చాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. అలాంటి విద్యారంగాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేస్తూ రావడంతో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే లక్ష్యంతో తీసుకొస్తున్న విద్యా మిషన్‌కు ఇలాంటి సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యారంగంపై లోతైన అధ్యయనం చేయడంతో పాటు ముఖ్యమంత్రి అధ్యక్షతన సమగ్ర సమీక్ష నిర్వహించాలని అన్నారు. విద్యా రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పలు ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ జవహర్ బాల్ మంచ్ (జేబీఎం), రిషికేశ్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, అశోక్, క్రాంతి వివిధ స్వచ్ఛంద సేవకులు, సామాజిక వేత్తలు తదితరాలు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల వర్గీకరణను 371డి ద్వారా పరిష్కరించాలి

- దక్షిణ భారత జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొ. వినోద్ కుమార్ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు శనివారం కలిసి ప్రజాభవన్‌లో 10 ఏండ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం షెడ్యూల్ తొమ్మిది పది అంశాలను పరిష్కరించుకోవడానికి సమావేశం కావడం స్వాగతించాల్సిందే.. అయితే గత 30 ఏండ్లుగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల వర్గీకరణ సమస్య, కుల సమస్య కంటే అది ప్రాంతీయ సమస్య. ఆ సమస్య భారత రాజ్యాంగం అధికరణ 371 డి ప్రకారమే పరిష్కారం అవుతుంది.. తప్ప జాతీయస్థాయి సమస్యగా దీన్ని చిత్రీకరిస్తే అది రాజ్యాంగము అధికరణ 341 సవరణ అవసరం వస్తుంది. దాన్ని సవరించాలంటే 2/3 మెజారిటీ లోకసభ రాజ్యసభల్లో స్పెషల్ మెజార్టీ అంటే సుమారు 15 రాష్ట్రాల అసెంబ్లీ తీర్మానం వర్గీకరణకు అనుకూలంగా చేయాలని ప్రో.వినోద్ కుమార్ కోరారు. ఇది అసాధ్యం గత బీజేపీ ప్రభుత్వంలో 303 సీట్లు ఉన్నప్పుడే సాధ్యం కానప్పుడు 240 సీట్లతో ఎలా వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తుంది. ఈ సమస్య తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి కి 371 డి సవరించి రాష్ట్రపతికి పంపితే కేవలం మూడు రోజుల్లోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని 30 ఏండ్లుగా ఈ సమస్య పరిష్కారం కాకపోవడానికి పటిష్టమైన రాజ్యాంగ ప్రక్రియ కారణం అందుకే 371 డి రాష్ట్రపతి ఉత్తరాలను సవరిస్తే సింపుల్‌గా ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆ దిశగా రెండు రాష్ట్రాల్లో సుమారు రెండు కోట్ల జనాభా కలిగిన దళిత సమాజం ఎదుర్కొంటున్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులను డిమాండ్ చేస్తున్నానని దక్షిణ భారత జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొ. వినోద్ కుమార్ శనివారం తార్నాకలోని తన కార్యాలయంలో ముఖ్య మంత్రులకులకు బహిరంగ లేఖ విడుదల చేశారు.

ఓయూ అంబేద్కర్ లైబ్రేరియన్‌గా డా.అచల మునిగాళ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం డా.బీ.ఆర్.అంబేద్కర్ గ్రంథాలయం నూతన లైబ్రేరియన్‌గా డా. ఆచల మునిగాల్ నియమితులయ్యారు. ఆమె 2011 సం.లో సైఫాబాద్ అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా జాయిన్ అయ్యి లైబ్రేరియన్‌గా, ఓయూ గ్రంథాలయం లో ఒక విభాగానికి లైబ్రేరియన్‌గా, పనిచేస్తు ప్రస్తుతం ఓయూ లా కళాశాల లైబ్రేరియన్‌గా సేవాలు అందిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ రిజిస్ట్రార్ నుంచి నియామక పత్రం స్వీకరించారు. ఆమె శనివారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పలువురు విద్యార్థులు, ఉద్యోగులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయ అభివృద్ధికి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు ఉన్నతికి కృషి తోడ్పాటు ఉంటుందన్నారు.

మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి



- మున్నూరు కాపు సంఘం

నవతెలంగాణ-బంజారా హిల్స్

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 24 శాతానికి పైగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత రాష్ట్ర జనాభాలో 24 శాతానికి పైగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోవు మంత్రి వర్గ విస్తరణలో రెండు మంత్రి పదవులను తమ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌కు 2000 కోట్లు కేటాయించాలని, కోకాపేట ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 20 కోట్లు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో బాల బాలికల హాస్టల్ నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఈ నువ్వు కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలీనం అయితే కార్మికుల కష్టాలు తీరుతాయి



- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ జీహెచ్ఎంసీలో విలీనం అయితే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు కూడా తీరుతాయని ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెప్పారు. శనివారం కంటోన్మెంట్ బోర్డ్ లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ని కార్యాలయం వద్దకు వెళ్లి కలిశారు కలిశారు. విలీన ప్రక్రియ ముందుకు సాగుతున్నందుకు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేవని జీహెచ్ఎంసీలో విలీనం అయితే వారికి అన్ని విధాల సౌకర్యాలు కలుగుతాయని కొంతమంది నాయకులు ఇప్పటికీ విలీనం కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు అన్ని ప్రయత్నాలు చేసినా ఈసారి విలీనం ఆగదని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు కార్మికుల సమస్యలన్నీ తెలుసుకున్నారని అయనకు కార్మిక సమస్యలు అన్నీ కూడా తెలుసని అందుకే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు కూడా ఆయన దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేసి ఎనుకుతాను కృషి చేస్తానని వివరించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ పలు వార్డులకు చెందిన కాంటాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి



నవతెలంగాణ-బేగంపేట్

వాతావరణ మార్పుల వల్ల దుష్పరిణామాలు ముంచుకొస్తున్న తరుణంలోప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని 148 డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సంరక్షణకు ఉద్యమ స్థాయిలో నడుంబిగించాల్సిన అవసరముందని పర్యావరణ సంక్షోభంలో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణాన్ని గట్టెక్కించడానికి భారత్ చేపట్టిన ఆన్ ఇండియా ఛాలెంజ్ హరిత భారత్ భాగంగా స్థానిక శ్రీ చైతన్య విద్యా సంస్థ యం.జి.రోడ్ శాఖలో రాంగోపాల్ పేట్ 148 డివిజన్ కార్పోరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కాలుష్య బారిన పడి ఉక్కిరిబిక్కిరవుతున్న నగరల్లో వాయు కాలుష్యాన్ని నివారించేందుకు, క్షీణించిపోతున్న వాయు నాణ్యతను పెంచడానికి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం నాగేందర్, ఏజీఎం కృష్ణ, ఆర్ఐ హరికృష్ణ, మెహదీపట్నం జోన్ కోఆర్డినేటర్ రవీ, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ప్రవీర్ , ప్రిన్సిపల్ . ప్రవంతి , వైస్ ప్రిన్సిపల్ భభిత , పవన్ కుమార్ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం అని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు . శనివారం నియోజకవర్గానికి చెందిన మారేడ్‌పల్లి నివాసి కనకయ్యకు ముఖ్యమంత్రి నిధి నుండి ఆర్థిక సాయం అందజేశారు. పికెట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కనకయ్యకు అందజేశారు. మారేడ్‌పల్లి నివాసులైన కనకయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు ఆర్థిక సోమత లేకపోవడంతో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ సంప్రదించారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ రాష్ట్ర కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం,రెండు లక్షల 50 వేలు(2,50,000) ఎల్‌ఓసిని మంజూరు చేయించి పత్రాలను కనకయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ అందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
హైదరాబాద్
HMDA
ఆదివారం | జులై 07, 2024 | www.navatelangana.com

నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

● మంత్రి శ్రీధర్‌బాబుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం బీఆర్ఎస్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబును ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నిధులు కేటాయించేలా చూస్తానని హామీనిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం..



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి శ్రీధర్‌బాబును కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రెపో మాపో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం జోరుగు జరుగుతోంది. బీఆర్ఎస్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని ఇప్పటికే పలువురు మంత్రులు చెప్పిన విషయం తెలిసిందే.

ఉద్రిక్తంగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం

● కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏంఐఏం సభ్యుల మధ్య పోటాపోటీ నినాదాలు
● విమర్శలు, ప్రతి విమర్శలతో హెూరెత్తిపోయిన కౌన్సిల్
● పోడియంను చుట్టుముట్టిన బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ బీఆర్ఎస్, బీజేపీ, ఏంఐఏం, కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆందోళనలతో దద్దరిల్లింది. బీఆర్ఎస్ నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనలో పాల్గొన్నారు. ఉదయం జీహెచ్ఎంసీ ముందు ఫ్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లు ఆరోపణలు చేసుకున్నారు. ఆతరువాత సమావేశం ప్రారంభమయ్యాక కూడా రచ్చ కొనసాగింది. మేయర్ రాజీనామా చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఫ్లకార్డులు ప్రదర్శించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియంను చుట్టుముట్టారు. బీఆర్ఎస్, ఏంఐఏం కార్పొరేటర్ల మధ్య వాగ్వాదాలు, తోపులాటలతో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో సభ నాలుగు పర్యాయాలు వాయిదా పడింది. చివరిసారి మేయర్ ఎజెండాలో ఉన్న అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి, సభను వాయిదా వేశారు. దీంతో ఒక్క అంశంపై కూడా సభలో చర్చ జరగకుండానే ఎజెండాలో అంశాలు ఆమోదం పొందాయి.

మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం...

బీఆర్ఎస్‌లో కొనసాగిన మేయర్, డిప్యూటీ మేయర్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం తెలిసిందే. దీంతో సభలో విచిత్ర పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల నినాదాలు, వాగ్వాదాలతో సభ రసాభాసగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్ల తీరుపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. కార్పొరేటర్లు, మేయర్ మధ్య, ఇతర సభ్యుల మధ్య వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో మేయర్ 15 నిమిషాల పాటు సమావేశాన్ని వాయిదా వేశారు. ఆ తర్వాత సభను ప్రారంభించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ల మద్దతుతో గద్వాల్ విజయలక్ష్మి, మోతె శ్రీలత మేయర్, డిప్యూటీ మేయర్ అయ్యారని వెంటనే రాజీనామా చేయాలంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. పార్టీ మారడంతో మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే జీహెచ్ఎంసీ యాక్టు తెలుసుకుని ప్రవర్తించాలని మేయర్ వారిని వారించారు. వచ్చే ఫిబ్రవరి వరకు అవిశ్వాస తీర్మాణం పెట్టే అవకాశం లేదన్నారు. ముందుగా ప్రజా సమస్యలపై చర్చిద్దామని మేయర్ కోరారు.

బీఆర్ఎస్ 47... బీజేపీ 39

బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులతో నేటికీ బీఆర్ఎస్ బలంగా ఉంది. మొత్తం 150 మంది కార్పొరేటర్లలో ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలుగా కాగా, మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు మరణించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కార్పొరేటర్లు 47 మందితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. ఇక ఎంఐఎం 41, బీజేపీ 39, కాంగ్రెస్ 19 మంది సభ్యులు ఉన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లతోపాటు ఎక్స్‌ఆఫిషియో సభ్యులైన ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, టి.పద్మరావు, బీఎల్ఆర్, దానంనాగేందర్, ముఠా గోపాల్, గోపినాథ్, అరికెపూడి గాంధీ, సుధీర్ రెడ్డి, మహమూద్ అలీ, కాలేరు వెంకటేష్, రహమాత్ బేగ్ తదితరులు పాల్గొనగా, సబితా ఇంద్రారెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డిలు హాజరుకాలేదు.

'కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంఐఎం దోస్తీ',... బీఆర్ఎస్, బీజేపీ ములాఖాత్..

'కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం దోస్తీ', అంటూ బీజేపీ చేసిన నినాదాలతోపాటు బీఆర్ఎస్, బీజేపీ ములాఖాత్ అంటూ కాంగ్రెస్ చేసిన నినాదాలతో కౌన్సిల్ దద్దరిల్లింది. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలతో హెూరెత్తించారు. దాంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, ఏంఐఏం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీల కార్టున్‌లతో కూడిన ఫ్లకార్డులను బీజేపీ సభ్యులు సభలో ప్రదర్శించడంతో ఎంఐఎం కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫ్లకార్డును ఎంఐఎం సభ్యులు లాక్కునే క్రమంలో ఇరు పార్టీల సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. బీజేపీ సభ్యుల చేతిలో ఉన్న ఫ్లకార్డును ఎంఐఎం సభ్యులు కుర్చిలపైకి ఎక్కి లాగేశారు. ఫ్లకార్డును చీంచివేశారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో సభలోకి పెద్ద సంఖ్యలో మర్షల్స్ ప్రవేశించి, ఇరు పార్టీల సభ్యుల మధ్య నిబడ్డారు.

రాజకీయ కోణమే ఎక్కువ కనిపించింది

- మల్కాజ్‌గిరి ఏంపీ ఈటెల రాజేందర్

మల్కాజ్‌గిరి పార్లమెంట్లో 48 మంది కార్పొరేటర్లు ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఇక్కడికి రావడం జరిగిందని, కానీ కౌన్సిల్ తీరు చూసిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, ప్రజా సమస్యలు ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే సమస్యలు పరిష్కరించాలనే కోణం కాకుండా రాజకీయ కోణమే ఎక్కువ కనిపిస్తుందని మల్కాజ్‌గిరి ఏంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయాల మీద, పదవుల మీద ఉన్న ధ్యాస ప్రజల మీద, ప్రజల సమస్యల మీద లేదని, దానికి ప్రత్యక్ష ఉదాహరణ జీహెచ్ఎంసీ సమావేశంలో జరిగిన తీరే అన్నారు. ప్రజలకు మంచి పనులు చేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చారు కానీ పట్టించుకోవడం లేదన్నారు.



కార్పొరేటర్లు:
- బీఆర్ఎస్‌కు 47 కార్పొరేటర్లు
- ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు
- బీజేపీ 39 కార్పొరేటర్లు
- కాంగ్రెస్‌కు 19 మంది కార్పొరేటర్లు

రాజకీయ అధిపత్యం కోసం..

శనివారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. మహానగర పాలక సంస్థ(జీహెచ్‌సీ) సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. అత్యంత ముఖ్యమైన ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పార్టీలు ఎవరికీవారు రాజకీయ అధిపత్యం కోసం సమావేశంలో ప్రయత్నించాయి. సమావేశం ప్రారంభం కాగానే మేయర్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ శ్రీలత రెడ్డిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు మేయర్ పొడియాన్ని చుట్టుముట్టారు. దీంతో సభను మేయర్ వాయిదా వేశారు. అనంతరం సమావేశమైన తరువాత మరణించిన మాజీ కార్పొరేటర్ లాస్యనందిత, ఎర్రగడ్డ కార్పొరేటర్ షమీనా సుల్తానా బేగంల సంతాప తీర్మానాన్ని మేయర్ ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానంపై ఎంఎల్‌సి సురభి వాణిదేవి, ఎం.ఎస్.ప్రభాకర్, ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు సాలీమ్ బొంతు శ్రీదేవి, కొప్పుల నర్సింహారెడ్డి, రవీందర్, వెంకటేశ్, రాధా తదితరులు మాట్లాడారు. దివంగత కార్పొరేటర్ సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సభ ప్రారంభిస్తూ మేయర్ ఆరు నెలల తరువాత సమావేశం నిర్వహిస్తున్నామని, వర్షాకాలం, రోడ్లు, పారిశుద్ధం ఇతర అనేక అంశాలపై చర్చించాల్సి ఉందని, అందుకు సభ్యులు సహకరించాలని మేయర్ పదే పదే సభ్యులను కోరారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు మేయర్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ పొడియాన్ని చుట్టుముట్టారు. వారికి పోటీగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. పోటాపోటి నినాదాలతో సభ దద్దరిల్లిపోయింది.

కాలేజీ ప్రాంగణంలో డ్రగ్స్ దుర్వినియోగం జరగలేదు

● గంజాయితో పట్టుబడిన వారికి కాలేజీతో సంబంధం లేదు
● ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో, సుల్తాన్‌బజార్

కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఇప్పటి వరకు ఎలాంటి డ్రగ్స్ దుర్వినియోగం జరగలేదని కాలేజీ ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. శనివారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగ ఘటనలో పట్టుబడిన మెడికల్ గ్రాడ్యుయేట్ల గురించి ఈ నెల 5, 6వ తేదీల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియాలో వచ్చిన వార్తలపై స్పందిస్తు న్నట్టు తెలిపారు. ఆర్థోపెడిక్స్‌లో సీనియర్ రెసిడెన్సీ చేసిన పాండిచ్చేరిలోని ఇద్దరు మెడికల్ గ్రాడ్యుయేట్లు డాక్టర్ కె.మణికందన్, ఇంటర్న్‌షిప్ (2022 ఏప్రిల్)లో పూర్తి చేసిన డాక్టర్ వి.అరవింద్‌లు కోఠి బస్టాండ్ సమీపంలో గంజాయి కొనుగోలు చేస్తుండగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో, సుల్తాన్ బజార్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారనీ, వీరు గతంలో తమ కాలేజీలో చదివినట్టు తెలిపారు. ఈ ఘటన ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆవరణలో జరగలేదని తేల్చి చెప్పారు. వీరిద్దరూ మెడికల్ గ్రాడ్యుయేట్లు అనీ, మణికందన్ ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్‌లో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌గా పని చేస్తున్నారని తెలిపారు. అలాగే అరవింద్ కూడా కాలేజీలో ఎంబీబీఎస్ చదివి వెళ్లిపోయినట్టుగా తెలిపారు. ఈ ఘటన ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆవరణలో జరిగిం దన్న ఆరోపణలను ఖండిస్తున్నామనీ, ఈ ఘటనలో మరికొంత మంది వైద్య విద్యార్థుల ప్రమేయం ఉందన్న విషయాన్ని సైతం ఖండిస్తున్నట్టు చెప్పారు. ఈ ఆరోపణలు తప్పుడు, నిరాధారమైనవి అని తేల్చి చెప్పారు. సీనియర్ రెసిడెంట్ లను అధ్యాపకులుగా పరిగణిస్తారనీ, సీనియర్ రెసిడెంట్, హౌస్ సర్జన్లు కళాశాల హాస్టళ్లలో ఉండరనీ, డ్రగ్స్ దుర్వినియోగంలో వైద్య విద్యార్థులెవరూ పాల్గొన లేదని చెప్పారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో చైర్మెన్ (కళాశాల ప్రిన్సిపాల్), వైస్ చైర్మెన్‌లు (కాలేజీ వైస్ ప్రిన్సిపాల్స్), కన్వీనర్ (ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడీ ఆఫ్ ఫార్మకాలజీ), కమిటీ సభ్యులు (వీరు క్లినికల్ అండ్ ప్రొఫెసర్‌లు)తో యాంటీ డ్రగ్ కమిటీ ఉందనీ, నాన్ క్లినికల్ సబ్జెక్టులు). కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో డ్రగ్స్ అండ్ డ్రగ్ దుర్వినియోగం గురించి అవగాహన కలిగించే పద్ధతులపై చర్చిస్తున్నట్టు తెలిపారు. ఈ కమిటీ సమావేశం గత నెల 2వ తేదీన నిర్వహించినట్టు తెలిపారు. గత నెల 26వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీని నిర్వహించినట్టు తెలిపారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో డ్రగ్స్ వ్యతిరేక కమిటీ నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, హాస్టల్ వార్డెన్‌లతో క్రమమైన పర్యవేక్షణ కూడా ఉంటుందని తెలిపారు.

సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రటరీగా శంకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూ టివ్ కమిటీ మెంబర్‌గా సేవలందిస్తున్న బొల్లిగిద్ద శంకర్ ను సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రటరీగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) నియమించారు. ఈ మేరకు శనివారం వారి చేతుల మీదుగా నియామక పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా టిఎన్జిఎస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులకు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులకు, ప్రత్యేకంగా సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్)కి శిరసు వంచి శంకర్ ధన్య వాదాలు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client **THUTI RAKESH S/O SRI THUTI MALLA REDDY,** R/o.Venkateshwarpalli Village, Koheda Mandal, Siddipet District, entered into Agreement of sale with **VADLA KONDA PANDU S/O Late.VADLA KONDA LINGAIAH,** R/o. Jagdevpur Village and Mandal, Siddipet District, for purchase of Residential open Plot Bearing No.214 East Part, Admeasuring 120 Sq.Yards or its equivalent to 100.32 Sq. Mtrs, (Out of 267.00 Sq. Yards), in part of Survey Nos.575, 576, 578, 579 & 582, Situated at DAMMAIGUDA NAGARAM VILLAGE, Under Dammaiguda Muncipality, Keesara Mandal, Medchal-Malkajgiri District and is bounded by:
NORTH : 25'-0" WIDE ROAD,
SOUTH : PLOT NO. 213,
EAST : PLOT NO. 212,
WEST : PLOT NO. 214 WEST PART. If anybody has any right or claim in respect of the said property, they may approach the below address with documentary proof within 7 days from the date of this publication. The claims thereafter shall not be entertained.

VENUKONDA SRUTHI
Advocate
Ph: 9014580244, 9652385172 ©

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు హన్మకొండ
O.S.NO. 930 / 2023
బిట్వీన్ :-
1. పింగిళి శోభ మరియు ఇతరులు ...వాదులు
మరియు
1. కమిషనర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ , వరంగల్
2. జిల్లా కలెక్టరు, హన్మకొండ
3. కమీషనర్, మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా (హైద్రాబాదు)
4. జిల్లా కలెక్టరు,రంగారెడ్డి జిల్లా(హైద్రాబాదు)
5. ఎవరికి సంబంధించితే వారికి ...ప్రతివాదులు

నోటీసు

ఇందుమూలముగా పైన తెలిపిన మూడవ ప్రతివాది అయిన " కమీషనర్, మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా (హైద్రాబాదు) వారికి తెలియ జేయునది ఏమనగా నా క్లయింట్స్ పింగిళి శోభ, పింగిళి శీతల్, పింగిళి మహేష్, పింగిళి రూపలు, పింగిళి శోభ గారి భర్త పింగిళి జయప్రకాష్ రావు గారు తేది:31-12-2022 నాడు మరణిం చినారు. కావున నా క్లయింట్స్‌ని అతని చట్టబద్ధమైన వారసులుగా ధృవీకరించమని సదరు పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు దావా వేయటమైనది. కోర్టు వారు అట్టి దావాను 11-07-2024 రోజున వాయిదా వేసినారు. కావున ఇట్టి విషయమై మూడవ ప్రతివాది అయిన "కమీషనర్,మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా (హైద్రాబాదు)" వారు తేది. 11-07-2024 రోజున ఉ॥ 10-30 గం॥లకు పైన తెల్పిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని తప్పకుండా హాజరు కాగలరు. లేని యెడల కేసు దావాను కోర్టు వారు విచారణ గావించి తగిన ఉత్తర్వులు జారీ చేయుదురు.

// కోర్టు వారి అనుమతితో //
తేది:7-7-2024
స్థలం : హన్మకొండ
J.SWAPNA
Advocate, Hanamkonda
Cell : 9581290350

IN THE COURT OF THE AGENT TO THE GOVERNEMNT (DISTRICT COLLECTOR) AT KOTHAGUDEM
HMOP NO. 69 OF 2023
BETWEEN:
Battula Vinay Kumar .... Petitioner
And
Battula Tapaswi @ Paladugu Tapaswi ....Respondent

NOTICE OF APPEARENCE

To
Battula Tapaswi @ Paladugu Tapaswi, W/o Battula Vinay Kumar, D/o Paladugu Suryanarayana, C/o. Seshirekha, 303-Dream Infra, Siri Nilayam, Kranthi Nagar, Bachupally, Hyderabad.
Take notice that the above named **PETITION** which is filed for **restitution of conjugal rights,** and it is posted for your appearance on **19-07-2024 at 3-30 PM.** if you fail to appear you will be set exparte and the Hon'ble court will proceed as per law on the material available on record.
(By order of the Hon'ble court)
PALIVELA GANESH BABU
N.V. SIVA KUMAR
SRIRAMULA RAVI
Advocates, Kothagudem
Kothagudem
Dt: 06-07-2024
Bhadradri Kothagudem Dist.

THE COURT OF THE HON'EBLE III DISTRICT JUDGE CUM PRL. FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT: KUKATPALLY
O.S.No.43 of 2024
Between:
1) Ghattu Sai Vijaykanth, S/o Late G.Satya Venkat Ramam And two others. ...Plaintiffs
AND
1)The Tahsildar, Kukatpally mandal, Medchal- Malkajgiri Dist.
2)All concerned ...Defendants
Take notice that the plaintiffs filed the above suit for declaration, to declaring the plaintiffs are the legal Heirs of Late Ghattu Satya Venkat Ramam who died on 13-04-2021 and Late Ghattu Venkata Surya Satyavathi who died on 8-2-2024 in respect of the suit schedule property. The suit is posted on 14-8-2024, If any person or persons having any objections or claims they may appear **14-8-2024 at 10.30AM** either in person or through Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
SUIT SCHEDULE OF PROPERTY
All that the House bearing No.3-5-60/C5 (PTIN No. 1140301258) consisting of Ground, First Floor &Second Floors, 60/CS (No.911, admeasuring 266.6 sq.yds an equivalent to 222.95 sq.mtrs in Sy. no. 138/1 &2 Part of the final layout plan approved by HUDA through their L.no.38/1878/81/MPU/HUDA dt.01.03.1983 situated at Vivekananda Nagar Colony, Baghameeri Village, under GHMC Kukatpally Circle, Kukatpally mandal, (Formerly Balanagar), Medchal-Malkajgiri District (formerly Ranga Reddy District), Telangana State and bounded by:
North: Plot No. 906
South: 33'-0"wide Road
East : Plot No.912
West : Plot No. 910 :
(BY ORDER OF COURT)
Sd/-
M.Ganga Kumari
Advocate, Hyderabad

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: RAJENDRA NAGAR
O.S.No.299 OF 2024
Between:
Rayarao Indira Devi and (4) others ...PLAINTIFFS
AND
(1) The Tahsildar
(2) All Concerned ...DEFENDANTS
Take notice that the Plaintiffs had instituted the above suit to declare them i.e. (1) Rayarao Indira Devi, (2) Rayarao Venkateshwar Rao, (3) Harkar Aruna Devi, (4) Nacharaju Sandhya Rani, (5) Rayarao Srinivas Rao, (6) Rayarao Venu gopal Rao as the Legal Heirs of Late Rayarao Venkata Rama Rao against the Defendants and the Hon'ble Court was pleased to order publication for the Defendant No.2 i.e. All Concerned.
Hence, if anyone has any objections are requested to appear before the Hon'ble Court **at 10:30 a.m. on 02.08.2024** either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated in your absence as per law.
Hence, this notice
(BY ORDER OF THE COURT)
M.Vigneswar Reddy
Advocate
#1-4-71/2e, 1st Floor, Opposite Bank of Maharashtra, Street No,8, Habsiguda, Hyderabad-500007, Cell: 9912942960

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ.నెం.43/2023
ఇన్
ఓ.ఎస్.నెం. 108/15
బిట్వీన్ :
బుర్రి రమాదేవి ... పిటీషనర్/వాది
మరియు
కల్లి సత్యవతమ్మ (డైడ్) & 5గురు ఇతరులు ...రెస్పాండెంట్/ ప్రతివాదులు
టు
మున్నం అశ్విని భర్త రాఘవరెడ్డి, నివాసము డోరు నెం. డి3, 8వ విటాలియన్, కొండాపూర్, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం పిన్: 500 084, సెల్: 8555867277.
పై నెంబరు పిటీషన్ పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచూ యిబ్బందులు కలుగజేయుచున్నందున మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తము ఈ దావాను తేది 7-8-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం. 10.30 గం॥లకు పై కోర్టువారి ఎదట స్వయముగాగానీ, వకీలు ద్వారాగాని హాజరై పై దావాలో మీ అక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియ జేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వాయిదా: 7-8-2024
అద్దంకి.
ఇట్లు పిటీషనర్ వాది తరపున న్యాయవాదులు
నాదెండ్ల హరిబాబు, బి.కాం.ఎల్.ఎల్.బి. సెల్: 9441521613
వి.పాపారావు, ఎం.ఏ. బి.ఎల్. సెల్: 9963035830
పిటీషనర్ వాది తరపు న్యాయవాదులు
అద్దంకి టౌన్, మండలం, బాపట్ల జిల్లా.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE AT BHONGIR
E.P.NO.18 OF 2017
IN
O.S.NO.194 OF 2005
BETWEEN:
M/s Narne Estates Pvt Ltd ...DECREE HOLDER
AND
Som Sathaiah & another ...JUDGMENT DEBTORS
...JDR No.2
2.N.Gopal Naidu, s/o.late N V Naidu, Aged about 80yrs, occ: Business, r/o 12-114, Balaji Nagar, J J Nagar, Yapral, Secunderabad, Telangana State
The above named Decree Holder has filed the above Execution Petition against you for execution of Judgment and Decree in OS No 194/2005. You are the Judgment Debtor Nos 2 in the EP and you are hereby directed to appear before the Hon'ble Addl Senior Civil Judge at Bhongir **on 10-07-2024 at 10:30 am** either in person or through an Advocate, failing which the matter will be decided in accordance with Law.
//BY ORDER OF THE COURT//
V.V.L.Sujatha
-Advocate
Ph: 9440412044

IN THE COURT OF THE HON'BLE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : MAKAJIGIRI
O.S.NO.131 OF 2017
Between:-
1) Kandukuri Bhrahmaiah ...Plaintiffs
AND
1)Nukalagudem Veera Reddy and others ...Defendents
To.
1)Samboju Shailesh S/o Late Samboju Veeraswamy R/o Hno: 1-236,Srinivas Nagar,Khapra Village, Ranga Reddy District. (D-8)
Please Take notice that the above named plaintiff has filed suit against the Defendants whereas you have been added as one of the defendants as legal heir of your father in the above suit .please take notice and appear before the honble court **on 02-08-2024 at 10:30 a.m.** for your appearance ,and you are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above ,otherwise the matter will be decided ,at material available on record , on your absence .
//BY ORDER OF THE COURT//
RAVULAPATI SREENIVASA RAO.
ADVOCATE, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-X ADDL. METROPOLITAN MAGISTRATE, RANGAREDDY DIST. AT: KUKATPALLY
O.S.NO.898 OF 2023
Between:
Smt. Kishori Chowdhary and others ...Plaintiffs
AND
The Mandal Revenue Officer, Serilingampally & Ors. ...Defendants
To
All Concerned,
Please take notice that the Plaintiffs herein have filed a suit bearing O.S.No.898 of 2023 before the Hon'ble II Addl. Junior Civil Judge-Cum-X Addl.Metropolitan Magistrate, Rangareddy Dist. At: Kukatpally, seeking for declaration of Plaintiffs as the only legal heirs of Late Sri. Pravin Chowdhary. It is stated that the Hon'ble Court, had directed the Plaintiff to issue a paper publication in respect of any objections that may arise. It is therefore requested that any person who has an objection regarding the same, may appear in person or through counsel on **18.07.2024 at 10:30 A.M** before the Hon'ble II Addl. Junior Civil Judge-Cum-X Addl. Metropolitan Magistrate, Rangareddy Dist. At: Kukatpally, failing which the case will be decided in your absence.
A.BHARATH KRISHNA
Advocate
Office at: 3rd Floor, Iktara, Plot Nos. 10 & 11, Kavuri Hills, Guttalabegumpet, Hyd-500 033.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDL. METROPOLITAN MAGISTRATE: AT: RAJENDRA NAGAR
O.S.No.284 of 2024
Between:
1.Chintapenta Srinivasa Surya Satya Sreedhar S/o.C.V.Ramana Rao, aged about 52yrs, Occ: Pvt. service, (Aadhar No.784689 6214 34)
2.Chintapenta Sai Rahul Bharadwaj, S/o.C.S.S.S.Sreedhar, aged about 23yrs, Occ:Student, (Aadhar No.256385256671)
3.Chintapenta Sreeya Vaishnavi S/o.C.S.S.S.Sreedhar, aged about 23yrs, Occ:Student, (Aadhar No.59 2438673737) All are R/o.H.No.1-3-5/1, MysammaTempleLane, Out SideFort Budvel, Rajendranagar, Ranga Reddy, 500030, ...Plaintiffs
AND
1.The Tahasildar Rajendranagar Mandal, Rangareddy District
2. TO ALL CONCERNED ...Defendants
The above named plaintiffs have filed suit O.S.No.284 of 2024 before the Principal Junior Civil Judge-Cum-XI Addl.Metropolitan Magistrate, at Rajendranagar to declare the plaintiffs as the legal heirs of (late) Smt. Rajeswari.C.V who expired on 22-03-2017.
Therefore, If any person or persons having any objection, claim or interest, may appear in the court in person or by a pleader duly instructed **on 24-07-2024 at 10.30 a.m.** otherwise the matter will be heard and determined exparte.
(By order of the court)
M.PHANI KUMAR
M.Prashanth Kumar Yadav
-Advocates,
H.No.6-3-609/31, Anandnagar colony, Khairatabad, Hyderabad-04. Ph:9848450989

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL.METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUKATPALLY.
OS.No.595 of 2019.
Between:
Mr.C.Pratheep Kumar ...Plaintiff.
AND
Mr.Mirza MD.Jamal & others ...Defendants
To,
1.Mr.Mirza MD.Jamal, S/o.Mr. Harun Rasheed, Aged about 41yrs Occ: Business, R/o.H.No.9-6-73/B, Old Bowenpally, Secunderabad.
2.Smt.Mallula Uma Maheshwari, W/o.Mr.Ram Mohan Das, Aged about 63yrs, Occ: House Wife, R/o.H.No.1-9-699/A, Flat No. 203, Ashritha Arcade Building, Adikimet, Hyd-40.
3.Mr.D.Narsimha Murthy, S/o.Mr. D.Suryananrayana, Aged about 48yrs, Occ; Business, R/o.H.No.7-4-385/2/1, Navjeevan Nagar, Ferozeguda, Hyderabad. ...Defendants No.1 to 3.
NOTICE
Whereas the plaintiff has instituted the above suit against you for Declaration of title & Cancellation of Agreement of Sale Cum General Power of Attorney No.6213/2007 of Sub-Registrar of Kukatpally and Perpetual Injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader **on 1 st day of August, 2024 at 10.30 A.M.**, to answer the same, failing which the suit will be decided exparte.
//BY THE ORDER OF THE COURT//
Sd/-
M/s.M.Srinivas, T.Jayanthi, T.V.M.Srinivas, K.Ranga Rao, Advocates.
2-2-647/76, Legend Apartment, Central Excise Colony, Bagh Amberpet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.6209 OF 2023
BETWEEN:
Sri Sanjay Kumar Agarwal &others ...Plaintiffs
AND
Mandal Revenue Officer /Tahsildar Charminar Mandal, Office at Yakutpura, Hyderabad, & others ...Defendants
To,
Mandal Revenue Officer /Tahsildar Charminar Mandal, Office at Yakutpura, Hyderabad, T.S. (Def.No.1)
Please take notice that the above named plaintiffs have filed O.S.No. 6209 of 2023 for declaration of Legal heirs against you and others and the said suit is posted on 19.07.2024 for your appearance, hence you are hereby directed to appear before the above said Hon'ble Court on **19.07.2024 at 10.30 AM** in person or through your pleader and if you failed to appear before the above said Hon'ble Court, then the matter will be decided on merits.
//BY ORDER OF THE COURT//
M/s.SUKHRAJ
Advocate
H.No.12-1- 274, Asif Nagar, Kummarwadi, Hyderabad-500028, Telangana. Cell # 9177019888

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.NO.328 OF 2024
IN
ASSR.NO.129 OF 2024
Between:
G.Ram Reddy(died per Lrs) And others ...Petitioners/ Appellants
And
K.Shiva Shnakar Rao (died per Lrs) And others ...Respondents/Respondents
To,
1.K.Dhana Laxmi, W/o late Shiva Shankar Rao, Aged major, R/o Plot No.108, C-Block P.B.R. Estate, Nallakunta, Hyderabad
2.K.Tulasi, D/o.late Shiva Shankar Rao, Aged major, R/o Plot No 108, C-Block P.B.R. Estate, Nallakunta, Hyderabad
3.K.Srirama. D/o late Shiva Shankar Rao, Aged major. R/o Flat No.204, Hilate Haveli, Street No 6, Habsiguda, Hyderabad
4.K.Padma D/o late Shiva Shankar Rao, Aged major, R/o.plot No 108, C-Block P.B.R. Estate, Nallakunta, Hyderabad
Madam/s,
Please take notice that my clients G. Ram Reddy (died per Lrs) and others have filed the above IA No. IA No.328 of 2024 in ASSR No 129 of 2024seeking to condone the delay in filing the appeal, in which you have made as respondents No. 6 to 9. As per the orders passed by the Hon'ble Chief Judge, City Civil Court, Hyderabad, you are hereby directed to appear before the said court **on 24-7-2024 at 10.30 AM** in respect of the above said matter as otherwise, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
VIVEK JAIN
ADVOCATE
3-6-305/8 Avanthinagar Colony Basheerbagh, Hyderabad. 500029

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT: HAYATHNAGAR
O.S.NO.487 OF 2024
Between:
Smt.Thatavarthy Hemalatha & another ...Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal & Others ...Defendants
To:
ALL CONCERNED
SUMMONS
Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Thatavarthy Shiva who died on 08-04- 2021 and also his estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted to **01-08-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.
SCHEDULE OF PROPERTY
All that Piece and Parcel of the Land bearing Plot No.52, admeasuring 222 Sq. Yards or equivalent to 185.61 Sq.Mtrs., in Survey Nos. 144 Part, 145 Parts 1 and 2 in Sahebnagar Kalan Village, Hayath nagar Revenue Mandal and MPP, LB Nagar Municipality, Ranga Reddy District and ZPP and bounded by:
North: Plot No. 51;
South: Plot No. 53;
East: Plot No. 61;
West: 25 Wide Road;
//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s.S.SHEKHAR REDDY, Advocates
D.No. 3-9-419/1, Saraswathinagar Colony, Mansoorabad, Hyd-74. Cell:7989026886 & 9848092440. Counsel for the Plaintiffs.

పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ వ్యవసాయ శాఖలో పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, 317 జీఓలో బదిలీ అయిన ఉద్యోగులకు పాత సర్వీస్ లెక్కించాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మెన్ బి. కృపాకర్‌రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ డి. వైద్యనాథ్, నాయకులు శశిధర్‌రెడ్డిలు తెలిపారు. బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన జేపసీ నాయకులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పెండింగ్‌లో ఉన్న అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరామని జేఏసీ కన్వీనర్ పరుశరాం రవీంద్రాచార్యులు, అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు తెలిపారు. శనివారం రిటైర్డ్ కమిషనర్ అనిల్ కుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పద్మశ్రీ అవార్డు అందుకున్న దేవాదాయ రిటైర్డ్ స్థపతి ఆనందాచారి వేలుకు సన్మాన కార్యక్రమం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆమెకు వినతి పత్రం అందించామన్నారు. తెలంగాణ దేవాదాయ అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ ఆదేశాల మేరకు వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే తేదీని ప్రకటించి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండారి జగపతి, కోశాధికారి సురేష్ కార్యవర్గ సభ్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'అప్పుల ఊబిలో కూరుకుపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి'



- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి
- అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ)

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి అప్పులు చేసి కొన్నా ఆటోలకు వడ్డీలు కట్టలేక, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ) కోరింది. శనివారం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేకేసీ చైర్మెన్ కౌశల్ సమీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ తదితరులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో ఆటోలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్లు వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలకు గిరాకీ లేక ఫైనాన్సుల్లో తీసుకువచ్చిన ఆటోలకు డబ్బులు చెల్లించకపోవడంతో ఫైనాన్సర్లు ఆటోలను పట్టుకుపోతున్నారని, ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. నగరంలోని కొన్ని ఆటో షోరూంల యాజమాన్యాలు రెండు లక్షల 30 వేలు ఉన్న ఆటోలను బ్లాక్ మార్కెట్ లో రెండు లక్షల 80 వేల వరకు విక్రయిస్తు న్నారని వారు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న ఆటో షోరూంలపై చర్యలు తీసుకోవాలని, ఆటోలు నడుపుకుని జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు మాత్రమే ఆటో షోరూం ధరల ప్రకారం ఆటోలను విక్రయించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం

నేటి నుంచి గోల్కొండ బోనాలు

ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య







నవతెలంగాణ-ధూల్ పేట్

తెలంగాణ రాష్ట్రంలోనే చారిత్రాత్మకమైన లాల్ దర్వాజ సింహవాహిని బోనాల ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఉత్సవాలు ఈ ఏడాది ముందస్తుగానే ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ కళాకారులను, నృత్య కారులను, విభిన్న ప్రతిరూపాలతో ఘటాల ఊరేగింపు ప్రతిబింబించేలా జరిపేందుకు ఏర్పాటు చేశారు. నేటి నుండి గోల్కొండ బోనాలు ప్రారంభంతో నగరంలో బోనాల ఉత్సవాల సందడి మొదలైంది. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను నిర్వహిస్తామని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరి ఈ ఏడాది బోనాల ఉత్సవాలను అత్యంత వైభవముతో కన్నులపండువగా నిర్వహించనున్నామన్నారు. ఈ ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు జులై 7వ తేదీన గోల్కొండ అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలతో ప్రారంభమవుతాయన్నారు. ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ బోనాలకు పట్టు వస్త్రాలు, వడి బియ్యం సమర్పించనున్నామని తెలిపారు. జులై 10వ తేదీన బల్కంపేట ఎల్లమ్మకు, 12న జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి, జులై 14వ తేదీన విజయవాడలోని కనకదుర్గమ్మకు, జులై 18న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళికి, 23న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి ఆలయంలో, 25న శ్రీ లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి బంగారు పాత్రలో బంగారు బోనం, వడి బియ్యం సమర్పించను న్నామని వివరించారు. పాతబస్తీలో ఉత్సవాలు అన్ని దేవాలయాల్లో జులై 19న కలశస్థాపన, ధ్వజరోహనతో ప్రారంభమవుతున్నాయనారు. జులై 21వ తేదీన శాలిబండలోని కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి వివిధ దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారి ఘటస్థాన సామూహిక ఊరేగింపు జరుగుతుందన్నారు. లాల్ దర్వాజ మోడ్ వద్ద ఏర్పాటు చేసే స్వాగత వేదిక నుంచి పలువురు అధికార, అనధికార ప్రముఖులు అమ్మవారి ఘటాలకు స్వాగతం పలుకనున్నారని పేర్కొన్నారు. జులై 28న పాతబస్తీలోని అన్ని దేవాలయాలలోని అమ్మవార్లకు భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పిస్తారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధాన దేవాలయాల అమ్మవార్లకు సంబంధిత మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారన్నారు. అనంతరం 29వ తేదీన పాతబస్తీ ప్రధాన వీధుల్లో సామూహిక ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొన సాగించనున్నామని తెలిపారు. బోనాల జాతర ఉత్సవాలకు ఇప్పటి నుంచే కార్యాచరణను రూపొందించుకొని తగిన ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఈ బోనాల జాతర ఉత్సవాల లో భాగంగా "సప్తమాతృకలకు - సప్త బంగారు బోనాలు" కార్యక్రమం నిర్వహించి నగరంలోని వివిధ ప్రసిద్ధ అమ్మ వారి దేవాలయాలతో పాటు విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి బంగారు బోనం సమర్పించనున్నామను తెలిపారు. ఈ 'సప్తమాతృకలకు - సప్త బోనాలు" 7వ తేదీన గోల్కొండ శ్రీ జగదాంబ దేవాయలం, 10న బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ దేవాలయం, 12న జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ దేవా లయం, 14న విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాల యం, 18న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాల యం, 23న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయం, 25న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయం, ఆషాడ మాసం బోనాల జాతర - 2024 ఉత్సవాలను పురస్కరించుకుని జులై 26వ తేదీన విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం పాలక మండలి తరపున పాతబస్తీలోని 8 ప్రధాన దేవాలయాల అమ్మవార్లకు సారె, పట్టు చీరలు, సమర్పించనున్నామని వివరించారు.

నిరుద్యోగులను నిర్బంధించడం అప్రజాస్వామ్యం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను నిర్బంధించడం అప్రజాస్వామ్యం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా విద్యానగర్ బీసీ భవన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడికి వెళ్తుతుంటే వారిని ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం నిరుద్యోగులను నిర్బంధించడం అప్రజాస్వామ్యం చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కృషి చేస్తారా లేక దానిని ఇంకా జటిలం చేయడానికి నిర్బంధాలు చేస్తారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని న్యాయపరంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలుపుతున్నారన్నారు. నిరుద్యోగుల సమస్యలపై న్యాయపరమైన అవరోధాలు ఉంటే నిరుద్యోగులతో మేధావులతో చర్చలు జరిపి పరిష్కరించాలి తప్ప వారిని అణిచివేయడం తగదన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు ప్రజా సంఘాలు నిరంతరం ప్రజల కోసం వారి సమస్యలపై పోరాడుతాయని నిరుద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని దీనికి రాజకీయ రంగు కులవడం సరైనది కాదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఐఏఎస్ ఎస్ఆర్ శంకర్ ఎంతో కృషి చేశారని అధికారులు ఆయన స్ఫూర్తితో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, రాజేందర్, పగిళ్ల సతీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్‌పై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలి



- ఫాస్ట్ ట్రాక్ ఎల్ఐసీ ఏజెంట్ల అవగాహన సదస్సులో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజల్లో ఇన్సూరెన్స్ ద్వారా ఏ విధమైనటువంటి రక్షణ కలుగుతుందో ప్రత్యేక అవగాహన కల్పించాలని ఎల్ఐసి ఏజెంట్లకు వివరించారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫాస్ట్ ట్రాక్ ఎల్ఐసీ ఏజెంట్లు అవగాహన సదస్సు శిక్షణ శిబిరం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ జోన్ మార్కెటింగ్ మేనేజర్ ఉతుప్ జోసెఫ్, వక్తలు విజయ్ కుమార్ గౌజి, శివకుమార్ చిల్లర, మామిడి బాలకృష్ణ, వెంకట గాంధీ, సిరిసిల్ల పోకల సుధాకర్, ముదిరెడ్డి అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికాలో జరుగు మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఎల్ఐసీ ఏజెంట్లు అర్హత సాధించాలని లక్ష్యంతో ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు దాదాపు 500 మంది ఎల్ఐసీ ఏజెంట్లు స్వచ్ఛందంగా పాల్గొన్నారని వివరించారు. ఎల్ఐసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎల్ఐసి అత్యున్నతమైన సంస్థలో పనిచేస్తున్నటువంటి ఏజెంట్లు ఇన్సూరెన్స్ పై వాటి ద్వారా వచ్చే రక్షణ పై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

తెలంగాణకు ఉత్తరాంధ్ర ఇచ్చిన తర్వాతనే చర్చలకు రావాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

పోలవరం ప్రాజెక్టు పేరున ఏడు జిల్లాలు 7 మండలాలు పోగొట్టుకుంటున్న తెలంగాణకు ఉత్తరాంధ్ర ఇచ్చిన తర్వాత మాత్రమే చర్చలకు రావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ పేరుతో 7 మండలాలు మిగిలిన వారు 7 జిల్లాలను పోగొట్టుకుంటున్న తెలంగాణకు ఉత్తరాంధ్ర ఇచ్చిన తర్వాత మాత్రమే చర్చలకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. శాస్త్రీయత, ప్రాతిపదికలతో సంబంధం లేకుండా తాత్కాలిక ఉపశమన చర్యగా 10సంవత్సరాల కాల పరిమితితో కూడిన విభజన చట్టం కాల దోషం పట్టిన నెల రోజుల తర్వాత హడావిడిగా ఉభయ రాష్ట్రాలు జరుగుతున్న సమావేశంపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమలోని తెలంగాణ వాదులను దూరం చేసి, తెలంగాణ వాదానికి ఏనాడు ప్రాతినిత్యం వహించని రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులతో చర్చలు ఎలా చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ కోసం యుద్ధం చేసిన పొన్నం ప్రభాకర్, జానారెడ్డి, మధుయాష్కీ, వీహెచ్ హనుమంత రావు, అంజన్ కుమార్, రాజగోపాల్ రెడ్డి, వివేకా వెంకట స్వామి, సర్వే తదితరులందరిని దూరం చేసి తెలంగాణ ఆత్మమాయ లేమీ ప్రాతినిధ్యంతో చర్చలా.. ఇది మరో మోసానికి కారణం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలా వెంకటేష్, రాజేందర్, రామకృష్ణ, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు యశ్వంత్, కృష్ణ, సూర్య ప్రకాష్, గాజుల గోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



'ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి'

- ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్, ఆర్టీఏ అధికారుల వేధింపులు ఆపాలి
- ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ స్కూల్ లకు నడిపే ఆటోలలో ఆరుగురు విద్యార్థులు కూర్చొనే అనుమతి ఉన్న, ఆటోలను ట్రాఫిక్, ఆర్టీఏ అధికారులు ఆపి ముగ్గురు విద్యార్థులే కూర్చోవాలని చెప్పి భారీ జరిమానాలు విధించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పూర్తిగా విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారని, ఇదే విషయాన్నీ సదరు మంత్రి అసెంబ్లీ సమావేశాల్లో మాటిచ్చారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు.దీంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మితో ఆటో డ్రైవర్ల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిందని, వారిని ఆదుకుంటామని రవాణా శాఖ మంత్రి హామీ ఇచ్చి మూడు నెలలు గడిచిన ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న హైదరాబాద్, హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ సాక్స్ ఉద్యోగులను ప్రభుత్వంలో చేర్చుకోవాలని వినతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేంద్ర ప్రభుత్వం 2014లో సాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసుకున్న లేదా రెగ్యులర్ చేసుకున్న మాకు ఎలాంటి అభ్యంతరము లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేసి తెలిపామని తెలంగాణ సాక్షి యూనియన్ నాయకులు ఏ.రంజిత్ కుమార్ తెలిపారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2014లో సాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసుకోమని చెప్పిందన్నారు. వారికిచ్చే డబ్బులు ప్రతి సంవత్సరం డబ్బులు పంపించడం జరుగుతుందని సూచించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లెటర్‌ను మంత్రికి అందజేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఈఆస్పత్రిలో గత 20 సంవత్సరాలుగా ఎంతో సర్వీసులు అందిస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లో ఈ ఉద్యోగులను విలీనం చేసుకోవాల్సిందిగా మంత్రి ని కోరుకోవడం జరిగిందని మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి విలీనం అంశంపై రిపోర్ట్ పంపించవలసిందిగా ఆదేశించా రని తెలిపారు. మంత్రి స్పందనపై ఉద్యోగులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు ఎ రంజిత్ కుమార్ టీ.శివప్రసాద్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్‌పై జీఓ విడుదల చేయాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఐసీడీఎస్ కేంద్ర ప్రభుత్వ పథకంలో గత 50 సంవత్సరాల నుండి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గౌరవ వేతనం పేరుతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మె ంట్ బెనిఫిట్ చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడచినా పాత జీఓను రద్దు చేయకపోవటంతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. జూలై 3న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ అసోసియేషన్ ప్రతినిధి వర్గం మంత్రి సీతక్కను కలవగా టీచర్ కు రూ.2 లక్షలు, హెల్పర్‌కు ఒక లక్ష ఇస్తామని మంత్రి హామీ ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్ జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్ల కు, ఆయాలకు రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చే వరకు విధులల్లో కొనసాగించి వారిని గౌరవంగా సన్మానించి బెనిఫిట్ డబ్బులు వెంటనే బ్యాంకులో జమ చేయడానికి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని ఆమె కోరారు. లేని పక్షంలో రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పోరాటాలు, ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని రాజ్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పీజేఆర్ ఫాండేషన్ ఆధ్వర్యంలో ఫాండేషన్ చైర్మెన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీతో పాటు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు.

నవతెలంగాణ-బంజారా హిల్స్



చిన్నారుల క్యాట్ వాక్ అదుర్స్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

చిన్నారుల క్యాట్ వాక్, డాన్స్‌లతో అదురకొట్టారు. జియాగూడ విగ్నేశ్వర హై స్కూల్ లో విద్యార్థులను అలరించేందుకు నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ విద్యార్థులకు క్యాట్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాలైన డ్రెస్సులు, గోల్డ్ నేమ్ ధరించి టాటా చెబుతూ నడకలు నడుస్తూ, విద్యార్థులను, ఉపాధ్యాయులను, వీక్షిస్తున్న తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ గాలయ్య మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యతో కల్చరల్స్ ఆక్టివిటీస్ అవసరమన్నారు. నేటి విద్యార్థులే రేపటి బావి తరాలకు మార్గదర్శకులన్నారు. క్యాట్ వాక్, డాన్స్‌లతో అలరించిన చిన్నారులను ఆయన అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రదర్శింపచేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

విద్యార్థులను ఉత్తీర్ణతలో రాణించేలా బోధించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులను ఉత్తీర్ణతలో రాణించేలా బోధించాలని బహదూర్‌పుర డీప్యూ టీ ఈవో సత్యవతి అన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె శనివారం తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు డ్రస్సు, పాఠ్య పుస్తకాలు, నోటుబుక్సు ఇతర సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలను సంబంధిత ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్లను రికార్డులను పరిశీలిస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్య సిబ్బంది పాఠశాల నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందరు విద్యార్థులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా, కాలిడాదోర్ ప్రాంతానికి చెందిన పాపితోటి అభిషేక్(24), బోర్స్ మహేష్(26), వెంపటి తనిష్క్(24) లు ఉప్పల్, శ్రీ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్నారు. వీరు చెడు అలవాట్లకు బానిసలయ్యారు. వారి వ్యక్తిగత విలాసాలకు తగినంత డబ్బు లేదు. వ్యక్తిగత, విలాసవంతమైన ఖర్చులను తీర్చడానికి వారు మొబైల్ చోరీలకు పాల్పడాలనే పథకం వేశారు. ఈ నెల 3న ఫిర్యాదుదారుడు సూరం అడెల్లు రంగమహల్ రోడ్డు, పుత్లిబౌలి, కోఠి వద్దకు వచ్చి మొబైల్ ఫోన్ మాట్లాడుతుండగా నిందితులు గమనించి హీరో గ్లామర్ ద్విచక్ర వాహనం(టీఎస్ 08 జీటీ 9694) పై ట్రిపుల్ రైడింగ్‌తో వచ్చి అభిషేక్ వాహనం నడుపుతుండగా వెనకాల కూర్చొన్న ఇద్దరు మాట్లాడుతున్న ఫోన్ లాక్కొని పారిపోయారు. దీంతో బాధితుడు సూరం అడెల్లు సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఎస్ఐలు ఎ. నరేష్, మధుసూదన్, పాల్గొన్నారు. కేసును ఛేదించిన ఎస్ఐ , పోలీసులకు రివార్డ్ డీసీపీ అందిస్తారని తెలిపారు.

ఎమ్మెల్సీ భాను ప్రకాష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట



40 ఏండ్లు దాటాక...

40 ఏళ్ల తర్వాత మహిళలు బోలు ఎముకల వ్యాధి, రొమ్ము క్యాన్సర్, రక్తహీనత, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. ఈ వ్యాధులన్నీ క్రమంగా శరీరాన్ని బలహీనంగా, నిర్జీవంగా మారుస్తాయి. వీటిని నివారించాలంటే మహిళలు తప్పనిసరిగా ఐరన్, క్యాల్షియం, విటమిన్ డి, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. వీటి కోసం ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో తెలుసుకుందాం.

గుడ్లు

40 ఏళ్ల తర్వాత ఉడకబెట్టిన గుడ్లు కచ్చితంగా తినాలి. ఈ సూపర్ ఫుడ్‌లో ప్రొటీన్, విటమిన్ డి, బయోటిన్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఉడకబెట్టిన కోడిగుడ్లను తినడం వల్ల కండరాలు బలంగా తయారవుతాయి.

ఆకుకూరలు

ఐరన్, విటమిన్లు, కాల్షియం, ప్రొటీన్లు పచ్చి ఆకుకూరల నుంచే లభిస్తాయి. ఇది మీ హిమోగ్లోబిన్, ఆర్బీసీ, డబ్ల్యూబీసీ కౌంట్ పెంచుతాయి.

పప్పు

మూంగ్ దాల్, ఉరద్ దాల్, చనా పప్పులో చాలా పోషకాలు దాగి ఉంటాయి. ప్రతిరోజు ఈ పప్పులతో వండిన వంటకాలను తీసుకోవాలి. ఇవి విటమిన్లు, మినరల్స్‌తో పాటు పెద్ద మొత్తంలో ఫైబర్‌ను శరీరానికి అందిస్తాయి. దీనివల్ల మలబద్ధక సమస్యను నివారించవచ్చు.

పెరుగు, మజ్జిగ

సరైన జీర్ణక్రియ కోసం ప్రతిరోజు పెరుగు, మజ్జిగ తీసుకోవాలి. వీటిలో కాల్షియంతో పాటు ప్రో-బయోటిక్స్ ఉంటాయి. ఇది జీర్ణక్రియకు అవసరమైన బ్యాక్టీరియా సంఖ్యను అందిస్తుంది. దీంతో జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది.

పర్యావరణ హితం క్లీన్ ఎనర్జీ



ఇంజనీరింగ్ చేరే సమయంలోనే తన ఆసక్తికి తగినట్టు పారిశ్రామిక ఇంజనీరింగ్ ఎంపిక చేసుకుంది. యూఎస్‌లో మాస్టర్స్ చేసేటపుడు క్లీన్ ఎనర్జీపై అవగాహన పెంచుకుంది. పర్యావణానికి మేలు చేసే ఈ రంగాన్నే తన కెరీర్‌గా మలుచుకుంది. తర్వాత మహిళా పారిశ్రామికవేత్తగా మారి సోలార్ సొల్యూషన్స్‌తో నగరాన్ని వెలిగిస్తోంది. ఆమే రాధిక చౌదరి. 2014లో ఫ్రెయర్ ఎనర్జీ ప్రారంభించి వేల ఇండ్లకు, వ్యాపార సంస్థలకు పర్యావరణ రహితమైన క్లీన్ ఎనర్జీతో వెలుగులు నింపుతున్న హైదరాబాద్ యువతి పరిచయం నేటి మానవిలో...

2011లో రాధిక ఒక పార్టీలో తన భర్త స్నేహితుడు సౌరభ్ మర్దాను కలిసినప్పుడు వారి మాటల సందర్భంలో క్లీన్ ఎనర్జీ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. ఎన్విరాల్‌మెంట్ ఇంజనీరైన మార్దా క్లీన్ ఎనర్జీ రంగంలో వ్యాపారం ప్రారంభించాలని కలలు కంటున్న సమయం అది. అప్పటికే రాధికకు ఈ రంగంలో విస్తృతమైన అనుభవం ఉంది. మూడేండ్ల తర్వాత ఇద్దరూ కలిసి ఫ్రెయర్ ఎనర్జీని ప్రారంభించారు. ప్రస్తుతం ఇది హైదరాబాద్‌లోని గృహాలు, వ్యాపార సంస్థలకు సోలార్ సొల్యూషన్‌లను అందిస్తుంది. 'మేము ఇళ్లు, కంపెనీలకు వారి విద్యుత్ అవసరాలను తీర్చడానికి రూఫ్‌టాప్ సోలార్ సొల్యూషన్‌లను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వాటిని శుభ్రమైన, సరసమైన, నమ్మదగిన సౌరశక్తికి యాక్సెస్‌తో శక్తివంతం చేయాలనుకుంటున్నాం' అని రాధిక అంటున్నారు.

సౌరశక్తితో ప్రయాణం

ఇంటర్ తర్వాత రాధికకు ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ చదివే అవకాశం వచ్చింది. అయితే ఆ ఫీల్డ్ తనకు సరిపోదని భావించారు. దానికి బదులుగా తన ఆసక్తికి తగినట్టు, సామర్థ్యాలను పెంచుకునేందుకు పారిశ్రామిక ఇంజనీరింగ్‌ను ఎంచుకున్నారు. యూఎస్‌లోని పర్డ్యూ యూనివర్శిటీలో మాస్టర్స్ చేసే సమయంలో ఆమె సౌరశక్తితో నడిచే ఇంధన కణాలపై పరిశోధన ప్రాజెక్ట్‌లో పనిచేశారు. ఇదే క్లీన్ ఎనర్జీ రంగంలో ఆమెలో ఆసక్తిని రేకెత్తించింది. అదే సమయంలో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంధన రంగంపై సమాజం ఎక్కువ శ్రద్ధ చూపిస్తోంది. ఆమె GE ఎనర్జీలో పవన శక్తిపై సోర్సింగ్, ఇంజనీరింగ్ ఇంటర్న్‌గా పనిచేసే రంగాన్ని ఎంచుకున్నారు.



లోతైన అవగాహన

ఆమె SKF USA Inc, Lanco Wind Power Pvt Ltdతో సహా పలు ప్రదేశాలలో పవన శక్తి పరిశ్రమలో ఎంతో పనిచేశారు. 2008లో లాంకో విండ్ పవర్ ఆమెకు యూఎస్ నుండి తిరిగి వచ్చి దక్షిణ భారతదేశం అంతటా పని చేసే అవకాశాన్ని కల్పించింది. హైదరాబాద్‌లో పని చేస్తునపుడు మాంద్యం కారణంగా కంపెనీ మూసివేశారు. దాంతో ఆమె సోలార్ విభాగానికి మారారు. కొన్నేండ్ల తర్వాత ఓ సోలార్ ఎనర్జీ కంపెనీలో బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగంలో చేరారు. 2014లో సొంత వ్యాపారం ప్రారంభించే వరకు అక్కడే పనిచేశారు. 'విదేశాలతో పాటు భారతదేశంలో పని చేసిన అనుభవం క్లీన్ ఎనర్జీ మార్కెట్ గురించి నాకు లోతైన అవగాహన ఇచ్చింది. ఈ అభ్యాసం నా స్టార్టప్‌లో నాకు చాలా సహాయపడింది' అని ఆమె జతచేస్తున్నారు.

జ్వలించే మార్పు

ఫ్రెయర్ ఎనర్జీ నివాస, వాణిజ్య భవనాల కోసం సౌర వ్యవస్థలను అందిస్తుంది. కంపెనీ అవసరమైన నిర్వహణ సౌకర్యాలను కూడా అందిస్తుంది. సాధారణంగా ఒక ఇంటికి 2-10 kW మధ్య అవసరమవుతుంది. అయితే స్విమ్మింగ్ పూల్స్ వంటి అదనపు సౌకర్యాలుంటే 20 kW నుండి 30 kW వరకు పెరుగుతుందని రాధిక వివరించారు. అవసరమైన ప్యానెల్‌ల సంఖ్య విద్యుత్ వినియోగం, సూర్యకాంతితో సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది.

> 'మీకు సరైన జ్ఞానం, నైపుణ్యం ఉన్నప్పుడు ఇతరులు మీ సామర్థ్యాలను గ్రహించే విషయంలో లింగం ప్రభావితం చేయదని నేను నమ్ముతున్నాను' అని ఆమె జతచేస్తున్నారు.



ఎదురయ్యే సవాళ్లు

రాధిక సోలార్ పరిశ్రమలోకి ప్రవేశించినప్పుడు దానిపై అవగాహన తక్కువ. సౌరశక్తి వినియోగం గురించి ప్రజలను ఒప్పించడం చాలా సవాలుగా ఉండేదని ఆమె గుర్తుచేసుకున్నారు. పైగా ఇది కొత్త రంగం కాబట్టి బ్యాంకులు కూడా సహకరించేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. అయినప్పటికీ పర్యావరణంపై ప్రజలకున్న అవగాహన ద్వారా సౌరశక్తి వ్యవస్థల గురించి అర్థమయ్యేలా చెప్పేవారు. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్, వాటర్ (CEEW) నివేదిక ప్రకారం భారతదేశంలోని 250 మిలియన్లకు పైగా గృహాలు 637 గిగావాట్ల (GW) సౌర సామర్థ్యాన్ని వ్యవస్థాపించగలవు. డిసెంబర్ 2023 నాటికి 11.08 (GW) వ్యవస్థాపించబడింది.

ఫైనాన్షియల్ కంపెనీలతో...

కంపెనీ వెబ్‌సైట్‌లోని కాలిక్యులేటర్ ప్రకారం నెలవారీ కరెంట్ బిల్లు రూ. 2,500 వస్తుంటే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీని వల్ల ఏదాదికి రూ. 30,000 ఆదా చేసుకోవచ్చు. 60కి పైగా మెగావాట్ల సౌర సామర్థ్యంతో ఫ్రెయర్ ఎనర్జీ గృహాలు, వ్యాపార సంస్థలు ఏదాదికి 9.12 లక్షల కంటే ఎక్కువ యూనిట్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతోంది. ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం కంపెనీ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి అని రాధిక అంటున్నారు. 'చాలా మంది ఇంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉండరు. దాంతో సోలార్ పట్ల ఆసక్తి ఉండేది కాదు. అలాంటి వారికి ఈఎంఐ అందించడానికి బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలతో మేము కలిసి పనిచేస్తున్నాం. ఈ సౌకర్యంతో రూఫ్‌టాప్ సోలార్‌ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుకుంటున్నాం' అని రాధిక చెప్పారు.

నైపుణ్యం ఉన్నపుడు

సాధారణంగా ఈ రంగంలో పురుషులే ఎక్కువగా నాయకత్వం వహిస్తారు. కానీ తన కంపెనీకి రాధికనే నాయకురాలు. 'మీకు సరైన జ్ఞానం, నైపుణ్యం ఉన్నప్పుడు ఇతరులు మీ సామర్థ్యాలను గ్రహించే విషయంలో లింగం ప్రభావితం చేయదని నేను నమ్ముతున్నాను' అని ఆమె జతచేస్తున్నారు. మహిళా వ్యాపారవేత్తలు తమ కంపెనీని సమర్థవంతంగా నడిపించాలంటే వ్యాపారానికి సంబంధించిన అన్ని అంశాల గురించి తెలుసుకోవాలని ఆమె సూచించారు. సవాళ్లు వచ్చినపుడు ధైర్యంగా ఎదుర్కోవాలని, వాటిని చూసి భయపడి పారిపోవద్దని ప్రోత్సహిస్తున్నారు. ■





రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా చింతకాని మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో ప్రభాకర్ కుటుంబాన్ని పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఐ(ఎం) చింతకాని మండల నాయకులతో కలిసి శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీపీఐ(ఎం) అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ప్రభాకర్ పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ.. మండల స్థాయిలోనే అధికారులు స్పందించి ఉంటే ఈ ఘటన జరిగేది కాదని, ప్రభాకర్ కుటుంబం నష్టపోయి ఉండేది కాదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి ప్రభాకర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజాస్వామ్యంలో రైతుల పట్ల కూడా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఇటీవల చింతకాని మండలంతోపాటు జిల్లా వ్యాప్తంగా భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణం పరిష్కార మార్గం చూపగలిగితే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉత్పన్నం కాదని అన్నారు. రైతుల ఆత్మహత్యలు సమాజానికే అవమానకరమన్నారు. రైతులను కొంతమంది బెదిరిస్తూ భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై పోలీస్ శాఖ వెంటనే స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కావన్నారు. ఈ పర్యటనలో నాయకులు వత్సవాయి జానకిరాములు, చలపతిరావు, పులియజ్ఞ నారాయణ, తూములూరి సత్యం, కొప్పుల వీరయ్య, వేల్పుల నరేష్, మురళి తదితరులు ఉన్నారు. కాగ ఈ ఘటనలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మొత్తం 13 మందిపై ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సీఐ భాను ప్రకాష్ కేసు నమోదు చేశారు. ఇందులో 8 మందిని అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

ఈ వృద్ధి ఉద్యోగాలకు సరిపోదు

(మొదటిపేజీ తరువాయి)

మంది వ్యక్తులు పని చేస్తున్నారు. ఈ రంగంలో ఉద్యోగాల కల్పన కనీసం 18 సంవత్సరాల కనిష్ఠ స్థాయికి తగ్గిందని సిటీ గ్రూపు తెలిపింది. 58.2 కోట్ల మంది స్వయం ఉపాధి కల్పనతో బ్రతుకుతున్నారు. దేశంలో దాదాపు 12.2 కోట్ల మంది మాత్రమే సంఘటిత రంగంలో పని చేస్తున్నారు.

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగం ముఖ్యంగా ఓటర్లలో ప్రధాన ప్రభావం కలిగించింది. ఈ ప్రభావం బీజేపీ సీట్లు భారీగా తగ్గడానికి కారణమయ్యింది. ఈ ఏడాది మేలో దేశంలో నిరుద్యోగ రేటు ఏకంగా 9.2 శాతానికి ఎగిసిందని సీఎంఐఈ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. ముఖ్యంగా 20-24 ఏండ్ల మధ్య వారిలో నిరుద్యోగ రేటు ఏకంగా 40 శాతం కంటే ఎక్కువగా ఉండటం ఆందోళనకరం.

10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ

దేశంలో ఉద్యోగ కల్పన పెంచడానికి సిటీ గ్రూపు పలు సూచనలు చేసింది. తయారీ రంగాల ఎగుమతి సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, విదేశీ కంపెనీలను ఆకర్షించడానికి ప్రోత్సాహకాలను పొడిగించాలని పేర్కొంది. కనీసం 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని సిటీ గ్రూపు ఆర్థికవేత్తలు సూచనలు చేశారు. బహుళ ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

హథ్రాస్ ఘటన వెనుక..రాజకీయ కోణం ?

(మొదటిపేజీ తరువాయి)

ముందు కొన్ని రాజకీయ పార్టీల నేతలతో టచ్‌లో ఉన్నట్టు తన కాల్ రికార్డ్ చెక్ చేస్తే తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఈ ఘటన వెనుక రాజకీయ పార్టీల హస్తం ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.కాగా, దేవ్‌ప్రకాష్ మధుకర్‌ని శుక్రవారం రాత్రి ఢిల్లీలోని నజాఫ్‌గఢ్ ప్రాంతంలో హథ్రాస్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ అరెస్టు చేశారు. హథ్రాస్ తొక్కిసలాట ఘటన జరగబోయేముందు కొన్ని రాజకీయ పార్టీలు దేవ్ ప్రకాష్‌ని సంప్రదించాయని హథ్రాస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిపున్ అగర్వాల్ తెలిపారు. సూరజ్‌పాల్ అలియాస్ భోలేబాబా సత్సంగ్ కార్యక్రమాల కోసం మధుకర్ నిధుల సమీకరణదారుగా పనిచేశారని, విరాళాలు సేకరించారని అగర్వాల్ చెప్పారు. అతని ఆర్థిక లావాదేవీలు, మనీట్రయల్స్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. కాల్ వివరాల రికార్డులను కూడా తనిఖీ చేస్తున్నారని అగర్వాల్ పేర్కొన్నారు.వైద్య చికిత్స కోసం వచ్చిన మధుకర్ శుక్రవారం రాత్రి ఢిల్లీలోని పోలీసులకు లొంగిపోయాడని అతని తరఫు న్యాయవాది ఎపి సింగ్ పేర్కొన్నాడు. శనివారం మధ్యాహ్నం వైద్య పరీక్షల నిమిత్తం మధుకర్‌ని హథ్రాస్‌లోని బాగ్లా జిల్లా ఆస్పత్రికి పోలీసులు భారీ బందోబస్తు మధ్య తీసుకొచ్చారు. ఆయనపై హథ్రాస్‌లోని సికంద్రరావు పోలీస్ స్టేషన్‌లో హథ్రాస్ ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసులో ఏకైక నిందితుడు కూడా ఇతనేనని పోలీసులు తెలిపారు.

హథ్రాస్ ఉదంతంపై 90 స్టేట్‌మెంట్లు నమోదు

హథ్రాస్ తొక్కిసలాట ఘటనపై విచారణ జరుపుతున్న సిట్ ఇప్పటి వరకూ 90 మంది ఇచ్చిన స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేశామని, తుది నివేదికను రూపొందిస్తున్నామని సిట్ అధినేత, ఆగ్రా డివిజన్ ఏడీజీ అనుపమ్ కులశ్రేష్ఠ తెలిపారు. ఆయన హథ్రాస్‌లో పీటీఐ వార్తాసంస్థతో మాట్లాడుతూ విచారణ పరిధిని విస్తరించామని, మరిన్ని ఆధారాలు లభ్యమవుతున్నాయని చెప్పారు. సత్సంగ్ నిర్వాహకుల తప్పిదాల కారణంగానే తొక్కిసలాట జరిగిందనడానికి ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఇదిలావుండగా సిట్ అందజేసిన ప్రాథమిక విచారణ నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరిశీలిస్తున్నారు. ఈ నివేదికలో హథ్రాస్ జిల్లా మెజిస్ట్రేట్ అశిష్ కుమార్, ఎస్పీ నిరుపమ్ అగర్వాల్, ఆరోగ్య శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్లు ఉన్నాయి.

వారికి శిక్ష తప్పదు : భోలే బాబా

హథ్రాస్‌లో తొక్కిసలాట ఉదంతంపై నారాయణ్ సకార్ హరి అలియాస్ భోలే బాబా విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి ఆయన పెదవి విప్పారు. 'ఈ నెల 2న జరిగిన ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను భరించే శక్తిని మాకు ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటున్నాను. దయచేసి ప్రభుత్వంపై, అధికారులపై నమ్మకం ఉంచండి. గందరగోళాన్ని సృష్టించిన వారెవ్వరినీ వదలబోరన్న నమ్మకం ఉంది' అని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాలకు సాయం అందించాల్సిందిగా తన న్యాయవాది సత్సంగ్ కమిటీ సభ్యులను కోరారని చెప్పారు.

భోలేబాబాపై తొలికేసు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో బాబా వేదిక నుంచి వెళ్లిపోయిన తర్వాతే ఘటన జరిగిందని ఆయన తరఫు న్యాయవాది చెప్పిన సంగతి తెలిసిందే.కానీ ప్రమాద సమయంలో బాబా వేదిక వద్దే ఉన్నారని, భక్తులను భద్రతా సిబ్బంది తోసివేయడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

ఎవరీ బాబా ?

బాబాను ఆయన అనుచరులు వ్యాధులను నయం చేసే వైద్యుడిగా, దుష్ట శక్తులను అంతం చేసే భూతవైద్యుడిగా, తమ కోరికలను తీర్చే మహిమాన్వితుడైన తాంత్రికుడిగా భావిస్తారు. తనకు అనేక శక్తులు ఉన్నాయని బాబా చెప్పుకుంటాడు. చనిపోయిన 16 సంవత్సరాల బాలికను తిరిగి బతికిస్తానని చెప్పి ఆమె కుటుంబం నుండి బలవంతంగా మృతదేహాన్ని తీసికెళ్లాడన్న ఆరోపణపై బాబాను 2000వ సంవత్సరంలో ఆగ్రాలో అరెస్ట్ చేశారు.

కేసు పురోగతి

హథ్రాస్‌లో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి పోలీసులు ఏడుగురు సత్సంగ్ నిర్వాహకులను అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరందరూ నిర్వాహక కమిటీ సభ్యులేనని, 'సేవాదారులు'గా పనిచేస్తున్నారని అలీఘర్ ఐజీ షలభ్ మాథుర్ చెప్పారు. ఇదిలావుండగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి బ్రిజేష్ కుమార్ శ్రీవాత్సవ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల బృందం ఈ ఘటనపై న్యాయ విచారణ జరుపుతోంది. మరోవైపు సిట్ విచారణ కూడా కొనసాగుతోంది.

నీట్ యూజీ 2024 కౌన్సెలింగ్ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం (జులై 6) నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్టు ఎన్టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది.

ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి.

నీట్-యూజీ పరీక్ష రద్దు హేతుబద్ధం కాదు

దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్టీఏ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్టీఏ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి.

నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయితీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడం గమనార్హం.

22 నుంచి పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

23న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆమె వరుసగా ఏడో సారి ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌లను సమర్పించిన మాజీ ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్‌ని అధిగమించనున్నారు. నిర్మలా సీతారామన్ చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించారు.ఇప్పటికే 18వ లోక్‌సభ మొదటి సెషన్ పూర్తైంది. జూన్ 24 నుంచి జులై 2 వరకు లోక్‌సభ సమావేశాలు జరిగాయి. జులై 3న రాజ్యసభ ముగిసింది. ఈ సమావేశాల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక, ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, నీట్ పరీక్ష పేపర్ లీక్ పై చర్చకు ప్రతిపక్షం డిమాండ్ చేసింది.

తాత్కాలిక బడ్జెట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాత్కాలిక మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సంప్రదాయం ప్రకారం లోక్‌సభ ఎన్నికలు జరిగే సంవత్సరం ముందుగా మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అందులో కీలకమైన పాలసీ ప్రతిపాదనలు, ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు ఉండవు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తరువాత, గెలిచిన ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది.

ఇరాన్ అధ్యక్షుడిగా పెజెష్కియాన్ విజయం

(మొదటిపేజీ తరువాయి)

తోడ్పాటునిస్తూ, మరింత శక్తి సామర్థ్యాలతో ఆయన ముందుకు సాగేలా చూడాల్సి వుందని ఆయన టెలివిజన్‌లో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే పెజెష్కియాన్ మద్దతుదారులు వీధుల్లో సంబరాలు చేసుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా పలువురు ప్రపంచ నేతలు పెజెష్కియాన్‌కు అభినందనలు తెలియచేశారు.

తొలుత జూన్ 28న జరిగిన ఎన్నికల్లో చాలా తక్కువగా ఓట్లు పోలయ్యాయి. 60శాతానికి పైగా ఇరానియన్లు ఓటింగ్‌కు దూరంగా వున్నారు. గెలిచేది కన్జర్వేటివ్ అయినా, సంస్కరణవాది అయినా పెద్ద మార్పేమీ వుండదనే అభిప్రాయంతో ప్రజలు వున్నారని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇలా ఓటింగ్‌కు దూరంగా వుండడం కూడా మౌనంగా తెలియచేసే నిరసన అని వ్యాఖ్యానించారు. దీంతో శుక్రవారం రెండో రౌండ్ పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికలో పెజెష్కియాన్ విజయం సాధించారు.

30రోజుల్లోగా ఆయన బాధ్యతలు తీసుకుంటారని భావిస్తున్నారు. ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అధ్యక్షుడి ఎన్నికను అధికారికంగా ధృవీకరించాల్సి వుంది. ఆ తర్వాత ఆయన పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారు.

హస్తం గూటికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయన చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు. ఇదిలా వుండగా కృష్ణమోహన్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ శుక్రవారం గాంధీభవన్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని గద్వాల కాంగ్రెస్ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆమెను బుజ్జగించినట్టు తెలిసింది. కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల ఎమ్మెల్యేగా ఉన్నా... నియోజకవర్గ ఇన్‌చార్జిగా సరితనే ఉంటుందని సీఎం హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా సరితను నియమించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. సీఎం హామీమేరకు సరిత శాంతించినట్టు తెలిసింది. అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా ఈ కార్యక్రమానికి సరిత హాజరు కాలేదు. ఇప్పటికే ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఏడుగురికి చేరింది. ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే.

కాంగ్రెస్‌లోకి మరికొందరు ?

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలే కావడం చర్చనీయాంశమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో హదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు. అధికంగా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుపొందారు. కాగా ఇటీవల బీఆర్ఎస్ నుంచి వలసలు ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటికే ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌గూటికి చేరారు. తాజాగా ఈ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలంతా గాంధీభవన్ మెట్లు తొక్కే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి శ్రీధర్‌బాబు లైన్‌క్లియర్ చేయాల్సి ఉందనే ప్రచారం గాంధీభవన్‌లో జరుగుతున్నది. ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే రాగిడి లక్ష్మారెడ్డి ఇద్దరే కాంగ్రెస్ మూలాలున్న ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. మిగతా వారంతా టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినవారే. అందులో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.వివేకానంద, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉన్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి ఒక్కరే కొత్తగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరంతా నియోజకవర్గాల అభివృద్ధి పేర అధికారపార్టీలో చేరేందుకు మంత్రాంగం నడుపుతున్నారనే ప్రచారం చోటుచేసుకుంటున్నది. అలాగే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితాఇంద్రారెడ్డి సైతం త్వరలో కాంగ్రెస్‌లోకి వెళ్లే పరిస్థితి ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే సదరు మాజీ మంత్రి ఢిల్లీలో సోనియా లేదా రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం ఊపందుకుంది.





115 కొట్టలేక..!

- ఛేదనలో కుర్రాళ్లు చతికిల
- 102కే కుప్పకూలిన భారత్

తొలి టీ20లో జింబాబ్వే గెలుపు



టీ20 ప్రపంచకప్ చాంపియన్ టీమ్ ఇండియాకు దిమ్మతిరిగే షాక్. ప్రతిభావంతులతో కూడిన శుభ్‌మన్ గిల్ సేనపై ఆతిథ్య జింబాబ్వే సంచలనం సృష్టించింది. టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించలేని పసికూన.. ఏకంగా వరల్డ్ చాంపియన్‌పై మెరుపు విజయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. 116 పరుగుల ఛేదనలో భారత్ చతికిల పడింది. 19.5 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. 13 పరుగుల తేడాతో జింబాబ్వే మెరుపు విజయం నమోదు చేసింది. రవి బిష్ణోయ్ (4/13) నాలుగు వికెట్ల మాయజాలంతో తొలుత జింబాబ్వే 115 పరుగులకే పరిమితమైంది. గెలుపు లాంఛనమే అనుకున్న తరుణంలో.. జింబాబ్వే బౌలర్లు అద్భుతం చేశారు. ప్రపంచకప్ విజయానందంలో మునిగిన భారత్‌కు ఝలక్ ఇచ్చారు. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో జింబాబ్వే 1-0తో ముందంజ వేసింది.

నవతెలంగాణ-హరారే

ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ చాంపియన్ ఒకవైపు. టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించలేని జట్టు మరోవైపు. సహజంగానే మ్యాచ్ ఏకపక్షమే అనుకుంటారు. కానీ హరారేలో అంచనాలకు అందని ఫలితం వచ్చింది. భారత్, జింబాబ్వే తొలి టీ20లో ఆతిథ్య జింబాబ్వే అనూహ్య విజయం అందుకుంది. యువ సారథి శుభ్‌మన్ గిల్ జట్టుపై 13 పరుగుల తేడాతో విజయం సాధించారు. 116 పరుగుల ఛేదనలో భారత్ 102 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31, 29 బంతుల్లో 5 ఫోర్లు), వాషింగ్టన్ సుందర్ (27, 34 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించినా.. ఇతర బ్యాటర్లు నిరాశపరిచారు. అభిషేక్ శర్మ (0), రుతురాజ్ గైక్వాడ్ (7), రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0) వైఫల్యంతో భారత్ ఓటమి భంగపాటు ఎదుర్కొంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 115 పరుగులు చేసింది. క్లైవ్ మందాడె (29 నాటౌట్, 25 బంతుల్లో 4 ఫోర్లు), బ్రియాన్ బెనెట్ (22, 15 బంతుల్లో 5 ఫోర్లు), డయాన్ మేయర్స్ (23, 22 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. భారత స్పిన్నర్ రవి బిష్ణోయ్ (4/13) నాలుగు వికెట్ల మాయజాలంతో మెరిశాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. తొలి టీ20లో విజయంతో టీ20 సిరీస్‌లో జింబాబ్వే 1-0తో ఆధిక్యం సాధించింది. భారత్, జింబాబ్వే రెండో టీ20 హరారేలోనే సోమవారం జరుగనుంది.

పసికూన స్ట్రోక్ : భారత్ లక్ష్యం 120 బంతుల్లో 116 పరుగులు. ఐపీఎల్‌లో విశేష అనుభవం కలిగిన కుర్రాళ్లకు ఇది పెద్ద టార్గెట్ ఏమీ కాదు. కానీ పవర్‌ప్లేలోనే జింబాబ్వే ఊహించని షాక్ ఇచ్చింది. ప్రమాదకర ఓపెనర్ అభిషేక్ శర్మ (0) నాలుగు బంతులు ఆడినా ఒక్క పరుగూ చేయలేదు. రుతురాజ్ గైక్వాడ్ (7), రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0)లు క్రీజులో నిలువలేకపోయారు. 4.6 ఓవర్లలో 22/4తో భారత్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31) ఓ ఎండ్‌లో నిలబడటంతో భారత్ రేసులోనే నిలిచింది. కానీ అతడికి లోయర్ ఆర్డర్ నుంచి సైతం సహకారం దక్కలేదు. ధ్రువ్ జురెల్ (6) నిరాశపరిచాడు. ఆల్‌రౌండ్ వాషింగ్టన్ సుందర్ (27), అవేశ్ ఖాన్ (16) ఆఖర్లో విలువైన పరుగులు జోడించినా.. ఫలితం దక్కలేదు. రవి బిష్ణోయ్ (9), ముకేశ్ కుమార్ (0) తేలిపోయారు. 19.5 ఓవర్లలో 102 పరుగులకే భారత్ ఆలౌటైంది. జింబాబ్వే బౌలర్లలో తెండాయ్ చతార (3/16), సికందర్ రజా (3/25) మూడేసి వికెట్లతో మ్యాజిక్ చేశారు. జింబాబ్వేకు మెరుపు విజయం కట్టబెట్టారు.

బిష్ణోయ్ మాయ : తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 115 పరుగులు చేసింది. స్పిన్నర్ రవి బిష్ణోయ్ నాలుగు వికెట్ల మాయజాలం చేయగా.. వాషింగ్టన్ సుందర్ సైతం మ్యాజిక్‌లో జతకలిశాడు. దీంతో జింబాబ్వే 90 పరుగులకే 9 వికెట్లు కోల్పోయింది. ఆఖరు వికెట్‌కు జోడించిన 25 పరుగులే జింబాబ్వే విజయంలో కీలక పాత్ర పోషించాయి. టాప్ ఆర్డర్‌లో ఓపెనర్ వెస్లీ (21, 22 బంతుల్లో 3 ఫోర్లు), బ్రియాన్ (22) సహా మిడిల్ ఆర్డర్‌లో డయాన్ మేయర్స్ (23) కీలక ఇన్నింగ్స్‌లతో మెరిశారు. కెప్టెన్ సికిందర్ రజా (17) ఓ ఫోర్, సిక్సర్‌తో అలరించాడు. లోయర్ ఆర్డర్‌లో క్లైవ్ (29) రాణించటం జింబాబ్వేకు కలిసొచ్చింది.

స్కోరు వివరాలు :

జింబాబ్వే ఇన్నింగ్స్ : వెస్లీ (బి) బిష్ణోయ్ 21, ఇన్నోసెంట్ (బి) ముకేశ్ 0, బ్రియాన్ (బి) బిష్ణోయ్ 22, సికందర్ రజా (సి) బిష్ణోయ్ (బి) అవేశ్ 17, మేయర్స్ (సి,బి) వాషింగ్టన్ 23, కాంప్‌బెల్ (రనౌట్) 0, క్లైవ్ నాటౌట్ 29, వెల్లింగ్టన్ (స్టంప్డ్) జురెల్ (బి) వాషింగ్టన్ 0, ల్యూక్ (ఎల్బీ) బిష్ణోయ్ 1, బ్లెస్సింగ్ (బి) బిష్ణోయ్ 0, చతార నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 2, **మొత్తం :** (20 ఓవర్లలో 9 వికెట్లకు) 115.

వికెట్ల పతనం : 1-6, 2-40, 3-51, 4-74, 5-74, 6-89, 7-89, 8-90, 9-90.

బౌలింగ్ : ఖలీల్ అహ్మద్ 3-0-28-0, ముకేశ్ కుమార్ 3-0-16-1, రవి బిష్ణోయ్ 4-2-13-4, అభిషేక్ శర్మ 2-0-17-0, అవేశ్ ఖాన్ 4-0-29-1, వాషింగ్టన్ సుందర్ 4-0-11-2.

భారత్ ఇన్నింగ్స్ : అభిషేక్ శర్మ (సి) మసకద్జ (బి) బెనెట్ 0, శుభ్‌మన్ గిల్ (బి) సికిందర్ రజా 31, రుతురాజ్ గైక్వాడ్ (సి) క్లైయ (బి) ముజరబాని 7, రియాన్ పరాగ్ (సి) బవుటా (బి) చతార 2, రింకూ సింగ్ (సి) బెనెట్ (బి) చతార 0, ధ్రువ్ జురెల్ (సి) మెదెవెరె (బి) జాంగ్వే 6, వాషింగ్టన్ సుందర్ (సి) ముజరబాని (బి) చతార 27, రవి బిష్ణోయ్ (ఎల్బీ) సికిందర్ రజా 9, అవేశ్ ఖాన్ (సి) సికిందర్ రజా (బి) మసకద్జ 16, ముకేశ్ కుమార్ (బి) సికిందర్ రజా 0, ఖలీల్ అహ్మద్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 4, మొత్తం : (19.5 ఓవర్లలో ఆలౌట్) 102.

వికెట్ల పతనం : 1-0, 2-15, 3-22, 4-22, 5-43, 6-47, 7-61, 8-84, 9-86, 10-102.

బౌలింగ్ : బ్రియాన్ బెనెట్ 1-1-0-1, వెల్లింగ్టన్ మసకద్జ 3-0-15-1, చతార 3.5-1-16-3, బ్లెస్సింగ్ 4-0-17-1, ల్యూక్ 4-0-28-1, సికిందర్ రజా 4-0-25-3.

సెమీస్‌లో రజావత్

టాప్ సీడ్ ఆంటోన్సెన్‌పై గెలుపు
కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ 2024



న్యూఢిల్లీ : కెనడా ఓపెన్‌లో భారత యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ అదరగొట్టాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్, డెన్మార్క్ షట్లర్ అండర్స్ ఆంటోన్సెన్‌పై మెరుపు విజయం సాధించాడు. అన్‌సీడెడ్ ప్రియాన్షు రజావత్ 21-17, 17-21, 21-19తో ఆంటోన్సెన్‌ను చిత్తు చేశాడు. మూడు గేముల ఉత్కంఠ మ్యాచ్‌లో తొలి గేమ్ నెగ్గిన ప్రియాన్షు ముందంజ వేశాడు. రెండో గేమ్‌లో ఆంటోన్సెన్ పైచేయి సాధించినా.. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో క్లాస్ చూపించాడు. గంటన్నర పాటు సాగిన మ్యాచ్‌లో టాప్ సీడ్‌కు చుక్కలు చూపించాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో విరామ సమయానికి ప్రియాన్షు 10-11తో వెనుకంజ వేశాడు. బ్రేక్ తర్వాత పుంజుకుని 11-11తో స్కోరు సమం చేసినా.. 16-16 వరకు ఆధిపత్యం చేతులు మారుతూ ఉత్కంఠ రేపింది. కీలక సమయంలో 17-16తో ముందంజ వేసిన రజావత్ అదే జోరు కొనసాగించాడు. 21-19తో మూడో గేమ్‌తో పాటు సెమీఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. మహిళల డబుల్స్‌లో మూడో సీడ్ ట్రెసా జాలి, పుల్లెల గోపీచంద్ జోడీ నిరాశపరిచింది. క్వార్టర్‌ఫైనల్లో 18-21, 21-19, 16-21తో మూడు గేముల మ్యాచ్‌లో చైనీస్ తైపీకి సెమీస్ బెర్త్‌ను కోల్పోయింది.

ఆసియా వేటకు సిద్ధం!

భారత మహిళల జట్టు ప్రకటన

ముంబయి : మహిళల ఆసియా కప్ టీ20 వేటకు టీమ్ ఇండియా సిద్ధమైంది. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఐదు మ్యాచుల టీ20 సిరీస్ అనంతరం నేరుగా శ్రీలంకకు బయల్దేరనుంది. శ్రీలంకలో జరుగనున్న 2024 ఆసియా కప్‌లో భారత్ మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. శనివారం సమావేశమైన ఆల్ ఇండియా సీనియర్ మహిళల సెలక్షన్ కమిటీ భారత జట్టును ఎంపిక చేసింది. హైదరాబాదీ అమ్మాయి, పేసర్ అరుంధతి రెడ్డికి జట్టులో చోటు లభించింది. ఆసియా కప్‌లో భారత్ జులై 19న తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. జులై 21న యుఏఈ, జులై 23న నేపాల్‌తో ఆడనుంది. గ్రూప్ దశ మ్యాచుల అనంతరం నాకౌట్ రౌండ్ ఆరంభం కానుంది.

భారత మహిళల జట్టు : హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతీ మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రొడ్రిగస్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమ, పూజ వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుక సింగ్, హేమలత, ఆశ శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సంజన సంజీవన్. (రిజర్వ్ ప్లేయర్స్ : శ్వేత షెరావత్, సాయిక, తనుజ, మేఘన సింగ్).





జ్వెరెవ్ దూకుడు

- ప్రీ క్వార్టర్స్‌లో జర్మనీ స్టార్
- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్

లండన్ (ఇంగ్లాండ్) : జర్మనీ స్టార్, నాల్గో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ దూకుడు కొనసాగించాడు. పురుషుల సింగిల్స్‌లో ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు కామెరూన్‌పై వరుస సెట్లలో విజయం సాధించాడు. 6-4, 6-4, 7-6(17-15)తో వరుస సెట్లలో కామెరూన్‌ను జ్వెరెవ్ చిత్తు చేశాడు. 15 ఏస్‌లు సంధించిన అలెగ్జాండర్ జ్వెరెవ్.. రెండు బ్రేక్ పాయింట్లతోనే కామెరూన్‌పై పైచేయి సాధించాడు. 9 ఏస్‌లు కొట్టిన కామెరూన్ ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేకపోయాడు. పాయింట్ల పరంగా 118-95తో జ్వెరెవ్ పైచేయి సాధించాడు. టాప్ సీడ్, ఇటలీ ఆటగాడు జానిక్ సినర్ సైతం ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. 6-1, 6-4, 6-2తో సెర్బియా ఆటగాడు మియోమిర్‌పై వరుస సెట్లలో అలవోక విజయం సాధజంచాడు. 11 ఏస్‌లు కొట్టిన సినర్.. ఐదు బ్రేక్ పాయింట్లతో మెరిశాడు.

మహిళల సింగిల్స్‌లో 13వ సీడ్, జెలెనా ఒస్టాపెంకో ప్రీ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. బ్రిటన్ అమ్మాయి బెర్నార్డ పెరాపై 6-1, 6-3తో సులువుగా విజయం సాధించింది. ఆరు బ్రేక్ పాయింట్లు సాధించిన ఒస్టాపెంకో పెద్దగా కష్టపడకుండానే మూడో రౌండ్‌లో గెలుపొందింది. పాయింట్ల పరంగా 60-38తో తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. మరో మ్యాచ్‌లో అనా 7-6(7-4), 6-2తో సమ్సోనోవాపై వరుస సెట్లలో విజయం సాధించింది.

నవచిత్రం

నిన్నే ప్రేమించానే పిల్లా..



రవితేజ మహాద్యం, అనన్య నాగళ్ల

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రధారులుగా రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్ పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ సాంగ్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ 'ప్రేమించానే పిల్లా..' సాంగ్‌ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్‌ని క్యాచీ బీట్స్‌తో లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఎట్రాక్షన్‌ని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది అని చిత్ర బృందం తెలిపింది.

సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహాద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, ఎంవీఎస్ కశ్యప్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: లాస్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రాజేష్ రామ్ బాల, సంగీతం: సునీల్ కశ్యప్, డీవోపీ: మల్లికార్జున్ ఎన్, ఎడిటర్ : అవినాష్ గుర్లింక, ఆర్ట్ డైరెక్టర్ : బేబీ సురేష్, స్టంట్స్: డ్రాగన్ ప్రకాష్.

అందరికీ కనెక్ట్ అయ్యే డార్లింగ్



చైతన్య రెడ్డి

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకుడు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఈనెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత చైతన్య రెడ్డి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'హను-మాన్‌తో పెద్దసక్సెస్‌ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సక్సెస్ మాదే కాదు ప్రేక్షకుల సక్సెస్ కూడా. మేం ఫలితం ఆశించకుండా మా ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు గొప్ప విజయాన్ని ఇచ్చారు. 'హను-మాన్' తర్వాత డార్లింగ్ లాంటి స్క్రిప్ట్ చేయడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ సబ్జెక్ట్‌కి డైరెక్టర్, ప్రొడ్యూసర్ బాగా కనెక్ట్ అయ్యారు. వాళ్ళది లవ్ మ్యారేజ్, మాది లవ్ మ్యారేజ్. మ్యారేజ్ అయి పద్నాలుగేళ్ళ తర్వాత లైఫ్ చాలా రొటీన్ అయిపోతుంది. సినిమాకి వెళ్ళడం కూడా ఒక పనిగా చూస్తాం. మొదట్లో ఎలా ఉన్నాం.. పిల్లలు వచ్చాక జీవితంలో బిజీ అయిపోయిన తర్వాత ఎలా ఉంటున్నాం.. ఈ పాయింట్ డైరెక్టర్ అశ్విన్ చెప్పినప్పుడు చాలా కనెక్ట్ అయ్యాం. కంటెంట్ విన్న వెంటనే ఓకే అన్నాం. ఈ జనరేషకి అర్థమయ్యేలా హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్‌తో ఫ్యామిలీ, యూత్ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా తీర్చిదిద్దాం. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే ఎంటర్‌టైనర్. ఈ కథకు ప్రియదర్శి, నభా నటేష్ తీసుకోవడానికి కారణం ఏంటంటే, హీరోకి చాలా ఇన్నోసెంట్, సింపుల్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి. హీరోయిన్ హైఫై, సోషల్ లైఫ్ యాక్టీవ్‌గా ఉండాలి. హీరో, హీరోయిన్‌కి ఈక్వెల్ ఇంపార్టెన్స్ ఉండే క్యారెక్టర్స్. ఈ పాత్రలకు ప్రియదర్శి, నభా పెర్ఫెక్ట్ యాప్ట్ అని భావించాం. ఈ సినిమాకి సభా పెద్ద ఎసెట్. తనది చాలా పాజిటివ్ రోల్. ఉమెన్ రెస్పెక్ట్ పెంచేలా ఆ పాత్ర ఉంటుంది. తెలుగులో ప్రేక్షకులకు నచ్చి ఆదరిస్తే.. ఇంకా పెద్ద కాస్ట్‌తో ఇతర భాషల్లో రీమేక్ చేస్తాం. వివేక్ సూపర్ సాంగ్స్ ఇచ్చారు. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా అద్భుతంగా చేశారు. జై హనుమాన్ ప్రీ ప్రొడక్షన్ స్టార్ట్ అయ్యింది. అలాగే సాయి ధరమ తేజ్ సినిమా అనౌన్స్ చేశాం. మరో పది సినిమాలు ప్రీప్రొడక్షన్‌లో ఉన్నాయి. దాదాపు మూడేళ్ళలో ఈ పది సినిమాలు రిలీజ్‌కి వచ్చేస్తాయి'.

టైమ్స్ స్క్వేర్ పై బంగారు బొమ్మ సందడి



ప్రస్తుతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కు ఎక్కువగా క్రేజ్ ఉంటోంది. స్టార్ హీరో, హీరోయిన్లు సైతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌పై దృష్టి పెడుతున్నారు. తెలుగులో ఇండిపెండెంట్ ఆల్బమ్స్ చాలా అరుదుగా వస్తుంటాయి. ఎం.సి.హరి, ప్రొజాక్‌లు నటించిన 'బంగారు బొమ్మ' అనే ఇండిపెండెంట్ ఆల్బమ్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ పాటను గీత రచయిత చంద్రబోస్ విడుదల చేశారు. ఈ క్రేజీ ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ బ్యానర్ పై ప్రణీత్ నెకురి నిర్మించారు.

ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం చంద్రబోస్ మాట్లాడుతూ, 'బంగారు బొమ్మ అనే ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను ఎం.సి.హరి, ప్రొజాక్‌లు రాయడమే కాకుండా స్వయంగా ఆలపించడం విశేషం. వేదం వంశీ అద్భుతమైన బాణీ కట్టారు. ఈ ఆల్బమ్‌లోని విజువల్స్, కాన్సెప్ట్ అన్నీ కూడా బాగున్నాయి. ప్రస్తుతం ఇలాంటి ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కి ఎక్కువగా క్రేజ్ ఏర్పడింది. నిర్మాత ప్రణీత్ అమెరికాలో డాక్టర్. కళ మీద ఉన్న ప్యాషన్‌తో ఇక్కడకు వచ్చి ఇలా ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను నిర్మించారు. ఈ పాటలో రెండు లేయర్స్ ఉన్నాయి. ఇదొక కొత్త ఆలోచనకు నాంది. ఇలాంటి ఆల్బమ్స్ మరెన్నో రావాలని, ఈ పాట పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ భవనంపై బంగారు బొమ్మ సందడి చేస్తోంది. అక్కడి వారందరు బంగారు బొమ్మ పోస్టర్‌ను చూసి ఫిదా అవుతున్నారు.

గ్రామీణ నిరుద్యోగులపై దృష్టి పెట్టండి

- వారంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం : మంత్రులు భట్టి, సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. శనివారం ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామీణ యువకులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బందులపాలవుతుందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాదిమంది బీటెక్ పూర్తి చేసి, నైపుణ్యం లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారనీ, ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారని వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కి పరిమితం చేయకుండా, పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు? వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు? వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకుని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నట్టు వివరించారు. పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పించనున్నట్టు పేర్కొన్నారు. నాలుగు నెలల్లోనే ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారనీ, రైతులు ఉచితంగా ఆ పూడిక మట్టిని పొలాలకు తరలించుకున్నారనీ, అయినా గత పదేండ్లలో మిషన్ భగీరథ పేరిట రూ.25 వేల కోట్లు ఖర్చు చేయడంపై అధికారులను ఆరా తీశారు. ఉపాధి హామీలోని పూడికతీత పనులను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను సంతృప్త స్థాయిలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారని తెలిపారు. వాటిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. కేంద్ర బడ్జెట్ చూసి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు నిధులు మలుచుకునే ప్రయత్నం చేయాలని భట్టి సూచించారు. ఐదేండ్లలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఈసారి ఆ పొరపాటు జరగొద్దని పేర్కొన్నారు. స్వీపర్ల వేతనాలు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన వివరాలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15 వరకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆ నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పు చెల్లిస్తామని రూ.30 వేల కోట్లు రుణం తీసుకొచ్చారనీ, కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కార్పొరేషన్ విఫలం కావడం మూలంగా ప్రభుత్వమే ఆ అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు. 60 శాతం మంది మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారని అధికారులు తెలిపారు. రూ. 30 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోకపోతే అర్థం లేదని డిప్యూటీ సీఎం అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

వానాకాలం.. జబ్బులతో జాగ్రత్త..!



మేకిరి దామోదర్
9573666650

మొన్నటి దాకా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరుజల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే! ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈ కాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలావరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడే వారికి, వఅద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమలు విజృంభన, బెడద నుంచి బయట పడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. వ్యాధుల బారిన పడ్డాక భాదపడే కంటే సత్వరం స్పందిస్తే తీవ్రం కాకుండా చూసుకోవచ్చు. మిగతా కాలాలతో పోలిస్తే వర్షాకాలంలో రెండు రెట్లు ఎక్కువగా జబ్బుల బారిన పడుతుంటారు జనం. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎంతోమంది ఆస్పత్రుల్లో చేరటం చూస్తుంటాం. ఈ కాలంలో వాతావరణం మారటమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలా ఎక్కువ. అంతేనా! అప్పటికే ఉన్న కొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు.

ఎందుకంటే వర్షాకాలంలో వాతావరణం మారటం శ్వాసకోశ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. శ్వాసమార్గాలు సంకోచించడం వల్ల అలర్జీలు, ఆస్తమా, సైనసైటిస్, సీవోపీడీ వంటి సమస్యలు ఉధృతం అవుతాయి. అలాంటి సమస్యలతో బాధపడేవారు ముందే డాక్టర్ ను సంప్రదించి మందులు మోతాదులను సరిచేసుకోవాలి. మరో ముఖ్య విషయం ఆస్తమా, సైనసైటిస్ వంటి సమస్యలు ఉధఅతమై చాలా మందికి జలుబు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు రావటం జరుగుతుంది. ఈ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే, సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. కాబట్టి ఈ వానాకాలంలో అకాల వర్షాలతో బయటికి వెళ్లి తడిసి రావడం మూలంగా, రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమౌతాయి. డ్రయినేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే?. అయినా ప్రభుత్వాలు, స్థానిక, పురపాలక, నగర(మహా)నగరపాలక సంస్థలు డ్రెయినేజీ వ్యవస్థల్లో పూడికతీత(బ్లాకు)లు లేకుండా చేస్తూ, వర్షపు నీటి వరద సాఫీగా వెళ్లేలా (మురుగునీరు నిల్వకుండా) చూడవలసిన అవసరం ఉంది. తాగునీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్త పర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల



భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కు పెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టు పెట్టడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతున్నారు. ఎక్కడికక్కడ నిలిచి ఉండే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తిచేస్తాయో, ఆ ప్రదేశాలను కాలువలు, చెరువులు, ట్యాంక్‌లు మురుగు నీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు.

విజఅంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి గూడాలకు గూడాలే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలా ఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్య సేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. గత అనుభవాల దృష్ట్యా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించండి.

ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు 85 దేశాలను పీడిస్తూ ఉన్నాయి. ఏటా 70 కోట్ల మంది వీటి బారిన పడుతున్నారు. అందులో 7.25 లక్షల మంది చనిపోతున్నారు. భారత దేశంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ ,గున్యా, జికా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మన దేశంలో ఏటా నాలుగు కోట్ల మంది దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడుతున్నారు. నాలుగు లక్షల మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అంచనా. ఇది వానాకాలం కావడంతో వర్షాలు మొదలు కాగానే దోమల తాకిడి పెరుగుతుంది. వీటి బెడదను వదిలించేందుకు రకరకాల ప్రయత్నాలు ప్రభుత్వాలు చేస్తుంటాయి. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కు పెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టు పెట్టడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతున్నారు. ఎక్కడికక్కడ నిలిచి ఉండే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తిచేస్తాయో, ఆ ప్రదేశాలను కాలువలు, చెరువులు, ట్యాంక్‌లు మురుగు నీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు. ఇలా కోల్‌కతాకి చెందిన శశిధర్ రాడార్ అనే అంకుర సంస్థ అధునాతన హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీ ఉపయోగ పడుతుందని చెబుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ మాజీ డైరెక్టర్ తపన్ మిశ్రా దీనిని స్థాపించారు. ఆయనకు భారత నిఘా ఉపగ్రహ పితామహుడుగా పేరుంది. దోమల లార్వాలు నిర్దిష్టంగా ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి విస్తరణకు విరుగుడు చేయవచ్చు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి.


మరోవైపు ప్రస్తుతం దోమల నివారణకు మందులను విచక్షణా రహితంగా ఎక్కడపడితే అక్కడ పిచికారి చేస్తున్నారు. ఫలితంగా సంబంధిత నీటి వనరులు విషతుల్యమవుతున్నాయి. అందులోని జల చరాలు, పర్యావరణ వ్యవస్థలకు ఈ విధానం హానికరంగా మారింది. ఈ పోకడలకు చెక్ పెట్టడానికి తాజా పరిశోధన తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు ఇలా అధునాతనంగా కనిపెట్టిన అంకుర సంస్థల పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టు పెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ ,తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పని కాకపోయినప్పటికీ వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ తగు జాగ్రత్తలతో అటు వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలను ఇటు ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పట్టణ, నగర, మహానగర, పంచాయతీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పరచుటకు చిత్త శుద్ధితో కృషి చేయాలి. వ్యక్తి, కుటుంబం, సమాజం చైతన్యవంతులై అవగాహనతో వ్యవహరిస్తేనే సీజనల్(దీర్ఘకాలిక)వ్యాధులకు దూరం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ వైపుగా సమాజం, పాలకులు ఉమ్మడిగా ప్రయత్నించాల్సి ఉంది.. ✦

భాష ఉద్యమాలకు ఊపిరి పోస్తుంది. జనవాహినిలో చైతన్య గీతం ఆలాపించే విధంగా దోహదపడుతుంది. అనేక ప్రాంతీయా భాషలకు మాతృక జీవన విధానం, సంస్కృతి, భౌగోళిక అంశాలు, స్థానిక పరిస్థితులు ఇత్యాధి అంశాలు గొప్ప ప్రేరణగా నిలుస్తాయి. మొత్తంగా తెలుగు వెలుగులు, హిందీ కాంతులు, తమిళ, మళయాళి, కన్నడి, కొంకణి, పంజాబీ, అస్సామీ, గోచిపూడి, ఓరియా, మాతృభాషల వెలుగులు చరిత్రలో చెరగని ముద్ర వేసుకుంటాయి. అందుకే మాతృభాషలోనే మాట్లాడుదాం. భాషలను రక్షించుకుందాం.

భాషలను బతికించుకుందాం

ఏ జీవన వ్యవస్థకు అయిన భాష కీలకం ... తెలుగు వెలుగులైన .. తమిళ భాషకు ప్రాచీన కళ వచ్చిన.. మరాఠీకి మకుటం లేకుండా వెలిగినా.. బంగ్లా భాష వర్ధిల్లినా.. హింది వికసించినా ఆయా రాష్ట్రాల భాష ప్రేమికుల.. ప్రజల ఆకాంక్ష గీటురాయి. తెలుగు వెలుగు నుంచి కొంకణి వరకు.. భాషకు బాటలు వేసే కన్నడీలు.. మళయాళీలు ఇలా ఏ భాష గురించి చెప్పిన భావాలు గుండెలోతుల్లో నుంచి జాలువారుతాయి.. జన చైతన్యానికి నడకలు నేర్పి బాటలు వేస్తాయి. అందుకే భాషలను బతికించుకోవాలి. హింది రాజా భాష. చాలా రాష్ట్రాల్లో హిందికి ప్రామాణికంగా తీసుకొని ప్రజలు మాట్లాడుతున్నారు. ఇక్కడ ఇంకో మాట ఉటంకించాలి. అన్ని భాషలకు మూలం సంస్కృతమని చెప్పాలి. ఆంగ్ల భాషల్లో జనం పరితపిస్తున్నారు. ఆంగ్ల భాష రాకుంటే మనుషులం కానట్టు, ఆంగ్లభాష వస్తే మానవాళి మన చుట్టూ ప్రదక్షణం చేస్తున్నట్టు జనం భావిస్తున్నారు. విశ్వ భాష ఆంగ్లంను నేర్చుకోవాలి. విస్మరించకూడదు. కాని ఆ భాష మోజులో పడి మాతృభాషను విస్మరించకూడదు. “దేశ భాషలందు తెలుగు లెస్స” అని 16వ శతాబ్దంలో శ్రీకృష్ణ దేవరాయలు చెప్పిన మాట. భాష రాకుంటే భావం తెలువదు... ఆలోచన రాదు. అవగాహన పెరగదు. తమిళ భాషను టచ్ చేసినా.. కన్నడను కించ పర్చినా రాష్ట్ర ప్రజలు అగ్ని కణాలై ఎగసి పడుతారు. వారి కున్న భాష ప్రేమ అంత గొప్పది. అత్యధికంగా దేశంలో హింది మాట్లాడే రాష్ట్రాలే ఎక్కువ అయినప్పటికి హింది భాష ప్రేమికులు ఇతర భాషలను కించ పరచిన దాఖలాలు లేవు. భాష వ్యక్తీకరణ ఆచరణ అనుసరణ, ప్రజల జీవన విధానం, వైవిద్యత, నాగరికత, భౌగోళిక పరిస్థితులు, జీవన సరళి, గమ్యం, గమనం, నిర్దేశిత బాష పరిజ్ఞానం తప్పనిసరిగా ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది.

భారత నేలలో సెలయేరుల భాషల గమనం సాగుతుంది. దేశంలోని ఒక్కో భాషకు ఒక్కొక్క ప్రాచుర్యం, ప్రాధన్యత ఉంది. ప్రజల మదిలో మేదిలే భావాలు ఆవిష్కరణకు రూపమే భాషలు. దేశంలో దక్షణాది రాష్ట్రాల్లో తెలుగు తమిళం, మళయాళి, కన్నడ, భాష ప్రేమికులు భాష రక్షణ కోసం నిరంతరం పెద్ద పీట వేయడంతోపాటు, భాషను కించ పరిచిన, ఆయా రాష్ట్ర ప్రజలు, నిరసన ప్రతిధ్వని వినిపిస్తారు. అక్షరాలు అగ్ని పర్వతాలు అవుతాయని శ్రీశ్రీ ఉపదేశించారు. విశ్వభాష ఆంగ్లం నేర్చుకోవడం ఎవరు తప్పు పట్టడం లేదు. కాని మాతృభాష ప్రాంతీయ భాషను మరిస్తే ఆ సమాజం సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక చరిత్ర అంశాలను విస్మరించినట్టు అవుతుంది. ఆయా రాష్ట్రాల ప్రగతిలో మాతృ భాషలు ప్రధాన భూమిక పోషిస్తాయి. పండితుల చెప్పినట్టుగా ప్రతి రాష్ట్రానికి భాష కొలమానంగా" నిలుస్తోందని చెప్పాలి. దాదాపు పదకొండు రాష్ట్రాలో హిందీని మాట్లాతున్నారు. ఆయా మాతృభాషల్లో పరిశోధనలు, అధ్యయన పత్రాలు సాహిత్యం, పాటలు, కళరూపాలు, భరతనాట్యం, కూచిపూడి కథక్, కథక్‌కలి ఇలా అనేక అంశాలతో భాష ముడిపడి ఉంది.



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు (రిసెర్చ్) పత్రాలు ఆంగ్ల మాధ్యమంలో సమర్పించి దేశం నుంచి ఆయా రాష్ట్రాల శాస్త్రవేత్తలు, కవులు ఖ్యాతి గడించారు. కానీ మాతృభాషను విస్మరించకుండా అంతర్జాతీయ, జాతీయ వేదికల మీద భాష పరిమళాలు వెదజల్లుతున్నారు. చాలామంది కవులు, రచయితలు, కళాకారులు, మాతృభాషలో రచనలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కృషి చేశారు. విశ్వనాథ సత్యనారాయణ వేయి పడగలకు, సినారే, విశ్వంభరకు జ్ఞానపీఠ్ అవార్డులు, మళాయంలో దినాకరన్‌కి, కన్నడంలో గిరీశ్ కర్నాండ్, హిందీలో గుల్జార్‌నంద్ అఖ్తర్, తమిళంలో ముత్తువేలు, ఇలా అనేక మంది రచయితలు కవులు, మాతృభాషలో రచనలు భాష ఖ్యాతిని నలుదిక్కులా చాటారు. ఒడిషాకు చెందిన రచయిత బంధు, ఉపోద్ఘాతాలన్ని తెలుగునాట, గురజాడ, శ్రీశ్రీ శ్రీనాథుడు, బమ్మెర పోతన, పాలకుర్తి సోమనాథుడు, దాశరథి, ఇలా ఒకరా ఇద్దరా ఆయా ప్రాంతీయ మాతృభాషలో భావోద్వేగాన్ని, చైతన్య స్ఫూర్తిని ఉత్తేజాన్ని రగిలించి చరిత్రలో తమకో పేజీని రాసుకున్నారు. ప్రపంచ భాష చిత్రపటంలో భారతదేశంలోని ప్రాంతీయ భాషలకు ప్రాచీనహోదా కూడా దక్కింది. తమిళ, తెలుగు భాషకు కేంద్ర ప్రభుత్వం ప్రాచీన హోదా కల్పించింది. విశ్వవిఖ్యాత బెంగాల్ రచయిత విశ్వనాథ్ ఠాగూర్‌కు తగ్గ రచనలకు గాను నోబుల్ బహుమతి దక్కింది.

భాష ఉద్యమాలకు ఊపిరి పోస్తుంది. జనవాహినిలో చైతన్య గీతం ఆలాపించే విధంగా దోహదపడుతుంది. అనేక ప్రాంతీయా భాషలకు మాతృక జీవన విధానం, సంస్కృతి, భౌగోళిక అంశాలు, స్థానిక పరిస్థితులు ఇత్యాధి అంశాలు గొప్ప ప్రేరణగా నిలుస్తాయి. మొత్తంగా తెలుగు వెలుగులు, హిందీ కాంతులు, తమిళ, మళయాళి, కన్నడి, కొంకణి, పంజాబీ, అస్సామీ, గోచిపూడి, ఓరియా, మాతృభాషల వెలుగులు చరిత్రలో చెరగని ముద్ర వేసుకుంటాయి. అందుకే మాతృభాషలోనే మాట్లాడుదాం. భాషలను రక్షించుకుందాం. ✦

కరెంట్ అఫైర్స్

డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918



సంపూర్ణతా అభియాన్‌ని ప్రారంభించిన నీతి ఆయోగ్

భారతదేశంలోని అత్యంత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి నీతి ఆయోగ్ ఇటీవల సంపూర్ణతా అభియాన్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 3 నెలల పాటు జరిగే ప్రచారం ద్వారా 112 ఆకాంక్షాత్మక జిల్లాలు, 500 ఆకాంక్షాత్మక బ్లాక్‌లలో ముఖ్యమైన సూచికలలో గణనీయమైన పురోగతి సాధించాలని నీతి ఆయోగ్ లక్ష్యంగా పెట్టుకుంది. చారిత్రకంగా వెనుకబడిన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించటం ద్వారా సంపూర్ణతా ఉద్యమంగా మార్చడానికి ప్రత్యేక దృష్టి పెడుతుంది. ఈ లక్ష్యం సాధించడానికి ఆరోగ్యం, పోషణ, విద్య, నీటి వసతి, పారిశుధ్యం వంటి ఆరు ప్రధాన అంశాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ప్రస్తుతం నీతి ఆయోగ్‌కి ఛైర్మన్‌గా ప్రధాని నరేంద్రమోడీ, వైస్ ఛైర్మన్‌గా సుమన్ బేరీలు ఉన్నారు.

భారతీయ న్యాయ వ్యవస్థలో నూతన చట్టాలు



భారతీయ న్యాయవ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అమల్లోకి వచ్చాయి. దీంతో ఇప్పటి వరకూ భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సిఆర్‌పిసి) వంటి భారత సాక్ష్యాధార చట్టాల చరిత్ర ముగిసినట్లయ్యింది. కొత్త చట్టాలతో పాటు వివిధ నేరాలకు శిక్షలలో కూడా మార్పులు చేయటం జరిగింది. భారతీయ శిక్షాస్మృతిలోని రాజద్రోహాన్ని ఇప్పుడు దేశద్రోహంగా మార్చారు. కులం, మతం వంటి కారణాలతో సామూహిక దాడులు, హత్యలకు పాల్పడితే ఐపిసి ప్రకారం 7 సంవత్సరాలు శిక్ష ఉండేది, దానిని ఇప్పుడు యావజ్జీవంగా మార్చారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల మాదిరిగా శిక్షకు కాకుండా, న్యాయం అందించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందనీ, పూర్తి భారతీయ ఆత్మతో రూపొందించిన ఈ కొత్త చట్టాలు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని అందించటంలో ముందుంటాయని కేంద్రం పేర్కొంది.

రెమిటెన్స్‌లో భారత్ టాప్



మాతృదేశాలకు నిధులు పంపించటంలో (రెమిటెన్స్) ప్రపంచ దేశాల్లోనే భారత్ ప్రథమ స్థానంలో నిలిచింది. 2023 వార్షిక సంవత్సరానికి గాను దాదాపు 120 బిలియన్ డాలర్ల (సుమారు 10 లక్షల కోట్లు) రెమిటెన్స్‌లను భారత్ అందుకున్నట్టు ప్రపంచ బ్యాంక్ తాజాగా ప్రకటించింది. అదే ఏడాది మెక్సికోకి వెళ్లిన 66 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌తో పోల్చి చూస్తే భారత్‌కు రెట్టింపు వచ్చినట్టు తెలిపింది. చైనాకు 50 బిలియన్ డాలర్లు, ఫిలిఫీన్స్‌కు 39 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్‌కు 7 బిలియన్ డాలర్లు రెమిటెన్స్ అందాయి. 2023లో భారత్‌కు అమెరికా, యుఎఇ నుండి ఎక్కువ రెమిటెన్స్ వచ్చాయి.

హిజాబ్‌పై నిషేధం

తజికిస్థాన్‌లో ముస్లిం స్త్రీలు ధరించే హిజాబ్‌పై నిషేదం విధించింది. హిజాబ్‌తో పాటు ఇతర ముస్లిం సాంప్రదాయ దుస్తుల ధారణపైన కూడా ఆ దేశం నిషేదం విధించింది. వివాదాస్పదమైన ఈ బిల్లును తజికిస్థాన్ పార్లమెంట్ సైతం ఆమోదం తెలిపింది. మాజీ సోవియట్ రిపబ్లిక్ దేశమైన తజికిస్థాన్‌లో, అందులోను ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న దేశంలో ఇలాంటి బిల్లు ఆమోదం పొందటం సంచలనం కలిగించింది.

కేరళ పేరు మార్పుకై ప్రతిపాదన



కేరళ రాష్ట్రం పేరు 'కేరళం'గా మార్చాలని ప్రతిపాదిస్తూ కేరళ రాష్ట్ర శాసనసభ ఇటీవల ఒక తీర్మానం చేసింది. ఈ మేరకు పినరాయి విజయన్ నేతృత్వంలోని కేరళ రాష్ట్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్‌లోని భాషలతో సహా అన్ని భాషల్లోనూ కేరళ రాష్ట్రం యొక్క పేరును కేరళంగా మార్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని ఎల్డీఎఫ్ సర్కార్ 2023లో తీర్మానం చేయగా, కేంద్రం సాంకేతిక కారణాలతో అభ్యంతరం తెలిపింది. దీంతో మరొక్క సారి తమ ప్రతిపాదనను పరిశీలించి, కేరళ రాష్ట్రం పేరును మార్చాలని కోరింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాల పేరు మార్చే అధికారం ఒక్క కేంద్రానికి మాత్రమే ఉంటుంది.

కోటా రద్దు



బీహార్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాలు, విద్యాసంస్థలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారికి రిజర్వేషన్లు 50 శాతం నుండి 65 శాతానికి పెంచుతూ ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు ఇటీవల రద్దు చేసింది. రిజర్వేషన్లు 65శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని బీహార్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్లనున్నట్లు బీహార్ ప్రభుత్వం ప్రకటించింది.

మళ్లీ జార్ఖండ్ సిఎంగా హేమంత్



జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) నేత హేమంత్ సోరేన్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ హేమంత్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. భూకుంభకోణంలో అరెస్టు అయి, ఇటీవల బెయిల్‌పై విడుదలైన సోరెన్ 5 నెలల తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. 2013లో తొలిసారి ముఖ్యమంత్రి భాద్యతలు చేపట్టిన సోరెన్, ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు నమోదు చేశారు.

వ్యవసాయ రుణాలకు ఎస్‌బీఐ ప్రత్యేక కేంద్రాలు



వ్యవసాయ రుణాల కోసం అగ్రికల్చరల్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెల్స్ పేరుతో 35 ప్రత్యేక కేంద్రాలను భారత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రారంభించింది. ఇప్పటికే గృహరుణాలు మంజూరు చేయడానికి రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ, ఇప్పుడు వ్యవసాయ రుణాల మంజూరుకి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇటీవల నిర్వహించిన 69వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వీటితో పాటు మరొక 11 నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇళ్ల పైకప్పులపై సౌరఫలకాలు ఏర్పాటు చేసుకోడానికి ప్రారంభించిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద రుణాలు ఇవ్వటానికి ఎస్‌బిఐ సూర్యఘర్ లోన్ పథకాన్ని ప్రారంభించింది. 10 కిలో వాట్ సామర్థ్యం వరకూ ఈ పథకం క్రింద రుణాలు మంజూరు చేయనున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది.

హత్రాస్‌లో 116 మంది దుర్మరణం



ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోల్‌బాబా పాదధూళి కోసం వచ్చిన భక్తుల్లో 116 మంది దుర్మరణం పాలయ్యారు. భోల్‌బాబా దర్శనం కోసం వచ్చిన భక్తులు అతని పాదధూళిని సేకరించడానికి పెద్దయెత్తున్న ఎగబడటంతో జరిగిన తోపులాటలో వీరంతా చనిపోయారు. వందలాది మంది గాయపడ్డారు. మరణించిన వారిలో 108 మంది మహిళలు, 7గురు చిన్నారులు ఉన్నారు.

భారతీయ చిత్రానికి కేన్స్ గ్రాండ్ ప్రిక్స్ అవార్డు



కేన్స్ చలన చిత్రోత్సవంలో పాయల్ కపాడియా రూపొందించిన భారతీయ చిత్రం 'అల్ ది ఇమాజిన్ యాడ్ లైట్' చరిత్ర సృష్టించింది. ఈ చిత్రోత్సవంలో రెండవ అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ ప్రిక్స్ అవార్డును సొంతం చేసుకుంది. 'పాల్ డి ఓర్' పురస్కారం అత్యున్నత పురస్కారంగా పరిగణిస్తారు. గతంలో ఏ భారతీయ చిత్రం ఈ గ్రాండ్ ప్రిక్స్ పురస్కారాన్ని అందుకోలేదు.

ఉత్తమనటిగా అనసూయ గుప్తా



77వ కేన్స్ చలన చిత్రోత్సవాలలో 'అన్ సర్టెయిన్ రిగార్డ్' విభాగంలో భారతీయ నటి అనసూయ గుప్తాను ఉత్తమ నటిగా ప్రకటించారు. 'ది షేమ్‌లెస్' అనే సినిమాలో ఆమె ప్రదర్శించిన అత్యుత్తమ నటనకుగాను ఆమెకు ఈ అవార్డు లభించింది. ఈ విభాగంలో పురస్కారం అందుకున్న తొలి భారతీయ నటిగా అనసూయ చరిత్ర సృష్టించారు. 'విధిలేని పరిస్థితులలో వేశ్యా వృత్తిని కొనసాగిస్తున్న వారికి, తమ హక్కుల కోసం గళమెత్తుతున్న అణగారిన వర్గాలకు ఈ అవార్డుని అంకితమిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.

రిషి సునాక్ ఓటమి



ఇటీవల జరిగిన బ్రిటీషు సార్వత్రిక ఎన్నికలలో భారత్ సంతతికి చెందిన రిషి సునాక్ ఓటమి పాలయ్యారు. ఆయన సారథ్యంలో ఎన్నికలలో పాల్గొన్న టోరీల (కన్జర్వేటివ్‌ల) పార్టీ ఓటమి పాలు కావటంతో సునాక్ తన పదవినీ కోల్పో యారు. దీంతో 14 ఏళ్ల కన్జర్వేటివ్‌ల పాలనకు తెరపడి నట్లయ్యింది. రిషి సునాక్ తర్వాత లేబర్ పార్టీకి చెందిన కీర్ స్టార్మర్ నూతన ప్రధానిగా భాద్యతలు చేపట్టనున్నారు. జూలై 5న జరిగిన ఎన్నికలలో లేబర్ పార్టీ 400కి పైగా ఓట్లు సాధించగా, కన్జర్వేటివ్‌ల పార్టీ 120 సీట్లను మాత్రమే సాధించి ఓటమి పాలయ్యింది. ఈ ఓటమికి తానే సంపూర్ణ భాద్యత వహిస్తున్నాని రిషి సునాక్ ప్రకటించారు.

తెలంగాణలో కృష్ణానది యొక్క పరివాహక ప్రాంతాలు ఏవి?

తెలంగాణ జాగ్రఫీ

1. జతపర్చుము.

1. గోదావరి నది	ఎ. పశ్చిమ కనుమలలోని నాసిక్ త్రయంబకం
2. కృష్ణానది	బి. సాత్పూరా పర్వతాలు
3. మంజీర నది	సి. పశ్చిమ కనుమలలోని మహబలేశ్వరం
4. ప్రాణహితనది	డి. బాలాఘాట్ పర్వతాలు

1. 1-ఎ,2-సి,3-డి,4-బి
2. 1-ఎ,2-సి,3-బి,4-డి
3. 1-సి,2-ఎ,3-డి,4-బి
4. 1-ఎ,2-బి,3-సి,4-డి

2. ఈ క్రింది వాటిలో గోదావరి నదికి ఉపనది కానిది ఏది?

1. కోయనా 2. శబరి
3. పూర్ణ 4. ప్రవరా

3. ఏ నదిని పురాణాలలో తెలివాహనదిగా పేర్కొన్నారు.

1. మంజీర 2. కృష్ణ
3. గోదావరి 4. తుంగభద్ర

4. జతపర్చుము.

1. తుంగభద్రనది	ఎ. అజీవనది (నాన్ పెరినియాల్)
2. డిండినది	బి. ముచుకుందనది
3. మూసీనది	సి. మీనాంబరం
4. మంజీరనది	డి. రామాయణంలో పంపానది

1. 1-డి,2-సి,3-ఎ,4-బి
2. 1-సి,2-డి,3-బి,4-ఎ
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-సి,2-డి,3-ఎ,4-బి

5. తెలంగాణలో కృష్ణానది యొక్క పరివాహక ప్రాంతాలు ఏవి?

1. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్, నల్గొండ, సూర్యాపేట
2. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నిర్మల్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట
3. మహబూబ్‌నగర్, కొమురం-భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, నల్గొండ, నాగర్‌కర్నూల్
4. నల్గొండ, సూర్యాపేట, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబ్‌నగర్

6. ఈ క్రింది వాటిలో సరికానిది ?

1. మహబూబ్‌నగర్ - భీమ, డిండి, తుంగభద్ర
2. వరంగల్ - పాలేరు, మున్నేరు
3. నిజామాబాద్ - మంజీర, పూరాంగి
4. రంగారెడ్డి - వైరా, కిన్నెరసాని, శబరి, సీలేరు

7. ఈ క్రింది వాటిలో సరికానిది ?

1. కృష్ణానది-ప్రియదర్శిని జూరాల, నాగార్జున సాగర్
2. మంజీరనది- నిజాం సాగర్ ప్రాజెక్టు, సింగూర్ ప్రాజెక్టు
3. గోదావరి నది-శ్రీరాంసాగర్ ప్రాజెక్టు
4. తుంగభద్ర నది-ఉస్మాన్‌సాగర్ ప్రాజెక్టు

8. ఈ క్రింది వాటిలో కృష్ణనది ఉపనది ఏది?

1. కోయనా 2. కాగ్నా
3. హాలియా 4. పైవన్నీ

9. జతపర్చుము.

1. మానేరు నది	ఎ. సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల కొండలు
2. మున్నేరు నది	బి. వరంగల్ రూరల్, మహబూబ్ నగర్, సరిహద్దులో పాకాల చెరువు
3. కాగ్నానది	సి. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండలు
4. కడెం నది	డి. ఆదిలాబాద్ జిల్లాలోని బోతాయి గ్రామం

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-ఎ,2-బి,3-డి,4-సి
3. 1-బి,2-ఎ,3-సి,4-డి
4. 1-ఎ,2-సి,3-డి,4-బి

10. తెలంగాణ రాష్ట్రంలో నదులు ప్రవహించే దిశ?

1. భారతదేశంలో వాయువ్యాన ఎత్తుగా ఉండి ఆగ్నేయ దిశగా వాలి ఉంటుంది. కాబట్టి రాష్ట్రంలో ప్రవహించే నదుల దిశ వాయువ్యం నుండి ఆగ్నేయం వైపు ఉంటుంది.
2. రాష్ట్రంలో ప్రవహించే నదుల దిశ ఆగ్నేయ నుండి పడమరకు
3. రాష్ట్రంలో ప్రవహించే నదుల దిశ నైరుతి నుండి ఆగ్నేయం
4. రాష్ట్రంలో ప్రవహించే నదుల దిశ నైరుతి నుండి ఈశాన్యం

11. గోదావరి నదికి సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?

1. దక్షిణ భారతదేశంలోని నదులన్నిటిలోకి పెద్దది
2. గోదావరి నదికి గల ఇతర పేర్లు దక్షిణ గంగా, వృద్ధ గంగా, ఇండియన్ రైన్
3. గోదావరి నది యొక్క మొత్తం పొడవు 1465 కి.మీ. దీని పరివాహక ప్రాంతం తెలంగాణాలో 7 జిల్లాలలో ఉంది.
4. పైవన్నీ

12. ఈ క్రింది వాటిలో సరైనది ఏది?

1. కృష్ణనది యొక్క అదిపెద్ద ఉపనది-తుంగభద్ర, గోదావరినదికి అతిపెద్ద ఉపనది ప్రాణహితనది
2. కృష్ణనది యొక్క ఉపనదులలో పొడవైన నది-భీమానది
3. గోదావరి నది యొక్క ఉపనదులలో పొడవైనది మంజీరానది
4. పైవన్నీ.

13. కృష్ణనదికి సంబంధించి ఈ క్రిందివాటిలో సరైనది ఏది?

1. కృష్ణానది యొక్క మొత్తం పొడవు 1440 కి.మీ.
2. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కృష్ణానది యొక్క పొడవు 720 కి.మీ.
3. కృష్ణానది యొక్క పరివాహక ప్రాంతం తెలంగాణలో 6 జిల్లాలో కలదు.
4. పైవన్నీ.

14. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంవద్ద ఏర్పడే త్రివేణిసంఘమం నదులలో లేనిది ఏది?

1. గోదావరి 2. ప్రాణహిత
3. సరస్వతి 4. పెన్‌గంగా

15. నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద ఏర్పడే త్రివేణి సంఘమంలో లేని నది ఏది?

1. మంజీర 2. హరిద్ర
3. గోదావరి 4. పూర్ణ

సమాధానాలు

1.1	2.1	3.3	4.3	5.1
6.4	7.4	8.4	9.1	10.1
11.4	12.4	13.4	14.4	15.4